RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

27 డిసెంబర్ 2024 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:178

# బెనిఫిట్ షోలు బంద్

# సీఎం రేవంత్ రెడ్డి



## బౌన్సర్లు హద్దు మీరితే చర్యలు తప్పవు

## సినిమా పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుంది





**హైదరాబాద్,ప్రజాబలం ప్రతినిధి:** డిసెంబర్ 26 ఇకపై బెనిఫిట్? షోలు ఉండవని సీఎం రేవంత్? రెడ్డి సినీ ప్రముఖులకు తేల్చి చెప్పారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంటుందన్నారు. అభిమానుల్ని కంట్రోల్? చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలన్నారు.

ఆలయ పర్యటకం, ఎకో టూరిజంను ప్రచారం చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్?మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలని కోరారు. ఇకపై బౌన్సర్లపై సీరియస్?గా ఉంటామని హెచ్చరించారు. హైదరాబాద్?లోని బంజారాహిల్స్?లోని కమాండ్? కంట్రోల్? కేంద్రంగా ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి పాల్గొన్నారు. ఎఫ్?డీసీ ఛైర్మన్? దిల్? రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సినీ ప్రముఖులు సీఎంతో సమావేశమయ్యారు.

సినీ పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం : సినీ పరిశ్రమలో సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టికెట్? ధరలు, బెనిఫిట్? షోలపై చర్చించి నిర్ణయించాలని సీఎం రేవంత్? రెడ్డి సూచించారు. అలాగే సినీ పరిశ్రమ సమస్యలపై చర్చించి నిర్ణయించాలన్నారు. సినీ పరిశ్రమ తరఫున సీఎంకు తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి వినతి పత్రం అందించింది.

మీడియాతో మాట్లాడిన ఎఫ్?డీసీ ఛైర్మన్? దిల్? రాజు హైదరాబాద్?ను సినీ పరిశ్రమకు అంతర్జాతీయ హబ్?గా చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎఫ్?డీసీ ఛైర్మన్? దిల్? రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సినీ పరిశ్రమకు మధ్య గ్యాప్? ఉందనే అపోహలున్నాయన్నారు. సినీ పరిశ్రమ అంశాలను తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తెచ్చామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమను ప్రపంచవ్యాప్తంగా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమ అంశాలను మరోసారి భేటీలో చర్చిస్తామన్నారు. టికెట్? ధరలు, బెనిఫిట్? షోలు అనేవి చిన్న విషయాలని దిల్? రాజు పేర్కొన్నారు. ఎఫ్?డీసీ ఆధ్వర్యంలో సీఎంతో భేటీ జరిగిందన్నారు.

తెలుగు సినిమాలకు జాతీయ స్థాయిలో స్పందన వస్తోందని ఎఫ్?డీసీ ఛైర్మన్? దిల్? రాజు తెలిపారు. తెలుగు సినిమాను ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలని రేవంత్? రెడ్డి చెప్పారని వివరించారు. సినీ పరిశ్రమ, ప్రభుత్వం కలిసి పని చేయాలని చెప్పారన్నారు. హైదరాబాద్?లో హాలీవుడ్? చిత్రీకరణలు జరిగేందుకు సలహాలు కోరారన్నారు. చిత్రీకరణలకు ప్రభుత్వం తరఫున చేయాల్సిన ఏర్పాట్ల గురించి అడిగారని దిల్? రాజు చెప్పారు. ఎఫ్?డీసీలో చర్చించి తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు ఇస్తామని దిల్? రాజు వెల్లడించారు.

సీఎంతో మాట్లాడిన సినీ ప్రముఖులు హైదరాబాద్? ప్రపంచ సినిమా రాజధాని కావాలి : ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదిగిందని సీఎంతో సినీ హీరో నాగార్జున తెలిపారు. హైదరాబాద్? ప్రపంచ సినిమా రాజధాని కావాలనేది మా కోరిక అని చెప్పారు. యూనివర్సల్? లెవల్?లో స్టూడియో సెటప్?లు ఉండాలన్నారు. సీఎంతో దర్శకుడు త్రివిక్రమ్? మాట్లాడుతూ.. మర్రి చిన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్?కు వచ్చిందని గుర్తు చేశారు. అంతర్జాతీయ ఫిల్మ్? ఫెస్టివల్? జరగాలి : అందరూ సీఎంలు సినీ పరిశ్రమను బాగానే చూసుకున్నారని దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సినీ పరిశ్రమను బాగా చూసుకుంటోందన్నారు. హైదరాబాద్?లో అంతర్జాతీయ ఫిల్మ్? ఫెస్టివల్? నిర్వహించాలని కోరుతున్నామని రాఘవేంద్రరావు సీఎం రేవంత్? రెడ్డికి సూచించారు. ఎఫ్?డీసీ ఛైర్మన్?గా దిల్? రాజును నిర్మించడంపై సినీ పరిశ్రమ హర్షం వ్యక్తం చేస్తోందని సీఎంతో తెలిపారు. సంధ్య థియేటర్? ఘటన మమ్మల్ని బాధించింది : ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్? ఫస్ట్? డే ఉంటుందని సీనియర్? నటుడు మురళీమోహన్? అన్నారు. సంధ్య థియేటర్? ఘటన మమ్మల్ని బాధించిందన్నారు. సినిమా రిలీజ్?లో పోటీ వల్లే ప్రమోషన్? కీలకంగా మారిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రిలీజ్? ఉండటం వల్ల ప్రమోషన్? విస్తృతంగా చేస్తున్నామని సీఎంతో మురళీమోహన్? వివరించారు.

చిన్న విషయాలను పట్టించుకోవద్దు : నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నానని, హైదరాబాద్?ను మరో స్థాయికి తీసుకెళ్లాలని నిర్మాత శ్యాంప్రసాద్? రెడ్డి కోరారు. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని సీఎంతో నిర్మాత శ్యాంప్రసాద్? రెడ్డి తెలిపారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది : ప్రభుత్వంపై మాకు పూర్తిస్థాయిలో నమ్మకం ఉందని నిర్మాత దగ్గుబాటి సురేశ్? బాబు తెలిపారు. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్?కు వచ్చిందని గుర్తు చేశారు. నెట్?ఫ్లిక్స్?, అమెజాన్? సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్?నే కేరాఫ్? అడ్రస్?గా ఉండాలని సూచించారు. హైదరాబాద్?ను ఇంటర్నేషనల్? ఫిల్మ్? డెస్టినేషన్? చేయాలనేది మా కల అని సీఎంతో నిర్మాత దగ్గుబాటి సురేశ్? బాబు తెలిపారు.

భేటీలో పాల్గొన్న సినీ ప్రముఖులు : అల్లు అరవింద్?, సురేశ్?బాబు, మైత్రి రవి, నవీన్?, నాగవంశీ, సి. కల్యాణ్?, గోపీ ఆచంట, శ్యామ్? ప్రసాద్? రెడ్డి, సుధాకర్? రెడ్డి, నాగార్జున, వెంకటేశ్?, నితిన్?, కిరణ్? అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, త్రివిక్రమ్?, కొరటాల శివ, వంశీ పైడితల్లి, అనిల్? రావిపూడి, బోయపాటి శ్రీను, వీర శంకర్?, హరీశ్? శంకర్?, ప్రశాంత్? వర్మ, సాయి రాజేశ్?, వశిష్ఠ, బీవీఎస్? ప్రసాద్?, కె.ఎల్?. నారాయణ, రాఘవేంద్రరావు, మురళీమోహన్, స్రవంతి రవి కిశోర్?, యూవీ వంశీ?, రామ్? పోతినేని, కల్యాణ్? రామ్?, శివ బాలాజీ, అడవి శేషు, వరుణ్? తేజ్?, సాయి ధరణ్? తేజ్, బలగం వేణు, వి. విజయేంద్ర ప్రసాద్?, పవర్? బాబీ, వేణు శ్రీరామ్?, డీవీవీ దానయ్య, చినబాబు, తదితరులు సీఎంతో చర్చిస్తున్నట్లు సమాచారం.

## అమిత్ షా డిసెంబర్ 28 నుంచి ఒడిశాలో

## రెండు రోజుల పర్యటన



భువనేశ్వర్, డిసెంబర్ 26కేంద్ర హెూం మంత్రి అమిత్ షా డిసెంబరు 28 నుండి ఒడిశాలో రెండు రోజుల పర్యటనకు వస్తున్నారు , ఈ సందర్భంగా ఆయన బిజెపి నాయకులు మరియు కార్యకర్తలతో ఇంటరాక్టివ్ సమావేశం నిర్వహిస్తారు మరియు అనేక ఇతర కార్యక్రమాలకు హాజరవుతారని పార్టీ సీనియర్ నాయకుడు గురువారం తెలిపారు.

డిసెంబర్ 28 రాత్రి భువనేశ్వర్ చేరుకుంటారని, డిసెంబర్ 29 సాయంత్రం వరకు ఉంటారని బీజేపీ ఒడిశా ఇన్‌ఛార్జ్ విజయ్‌పాల్ సింగ్ తోమర్ తెలిపారు.డిసెంబర్ 29న, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (%ఐటీబీపీ%) కార్యక్రమానికి హాజరవుతారు మరియు కళింగ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు కార్యకర్తలతో సంభాషించనున్నారు.

దేశవ్యాప్తంగా బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు, సంస్థాగత కార్యదర్శులు, ఇన్‌ఛార్జ్‌లు, డిప్యూటీ ఇన్‌ఛార్జ్‌లు మరియు జాతీయ ఆఫీస్ బేరర్ల ముఖ్యమైన సమావేశానికి కూడా భువనేశ్వర్ నుండి హాజరవుతారు. ఒక ప్రశ్నకు సమాధానంగా, సంబల్‌పూర్‌ను ముందుగా షెడ్యూల్ చేసినప్పటికీ సందర్శించే ప్రణాళిక లేదని తోమర్ చెప్పారు. డీజీపీ-ఐజీపీ సదస్సులో పాల్గొనేందుకు షా చివరిసారిగా నవంబర్ 30 నుంచి డిసెంబర్ 1 వరకు ఒడిశాలో పర్యటించారు. ఇక్కడ జరిగే ప్రవాసీ భారతీయ దివస్‌లో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా జనవరి 9న ఒడిశాలో పర్యటించనున్నారు. 'ఉత్కర్ష్ ఒడిశా: మేక్ ఇన్ ఒడిషా' పెట్టుబడిదారుల సమావేశాన్ని ప్రారంభించేందుకు జనవరి 28న ఆయన మళ్లీ రాష్ట్రానికి రానున్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల

## చల్లని గాలులు వీస్తూ, వర్షాలు



హైదరాబాద్ డిసెంబర్ 26 తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమైంది. రాష్ట్రంలోని పలు చోట్ల చల్లని గాలులు వీస్తూ, వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాబోయే ఐదు రోజుల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇక ఈ ఐదు రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల సెల్సియస్ నుంచి 4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఇక నిన్న మొన్న కురిసిన వర్షాలకు పలు చోట్ల వరి ధాన్యంతో పాటు ఇతర పంటలు తడిసిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో కూడా నిన్న ఇవాళ అక్కడక్కడ వర్షాలు కురిశాయి. చల్లని గాలులు వీస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పశ్చిమ మధ్య ? నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం కారణంగా రానున్న 24 గంటల్లో ఇది క్రమంగా బలహీన పడుతోందని ఏపీ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ ప్రభావం కారణంగా రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తాలోని పలు చోట్లు వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. అలాగే దక్షిణ కోస్తాలో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.రాగల 24 గంటల్లో ఒకటి రెండు చోట్లు భారీ వర్షాలు కురిస్తాయని తెలిపింది. ఈ సమయంలో సముద్రం తీరం వెంబడి గాలుల తీవ్రత అధికంగా ఉంటుందని సూచించింది. చేపల వేటకు సముద్రంలోకి వెళ్ల వద్దని మత్స్యకారులను ఈ సందర్భంగా వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

ప్రజాబలం

27 డిసెంబర్ 2024 శుక్రవారం

# చట్టం అందరికీ సమానమేనా?

భారత రాజ్యాంగం 3వ భాగంలోని ఆర్టికల్ 14 'చట్టం ముందు అందరూ సమానులే', 14 బి 'చట్టం అందరినీ సమానంగా రక్షిస్తుంది' అని స్పష్టంగా చెబుతుంది. ఆర్టికల్ 12 నుండి 35 వరకు పౌర హక్కుల గురించి చెబుతాయి. రాజ్యాంగంలో ఎన్ని మంచి అంశాలున్నా అవి యథాతథంగా అమలవుతాయన్న గ్యారంటీ లేదు. కారణం దాన్ని అమలు చేయాల్సింది అధికారంలో వున్న పార్టీల నేతలు. వారి ప్రయోజనాలను బట్టి అవి అమలవుతాయి. అందుకే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ "మన రాజ్యాంగం ఎంత మంచిదైనా దాన్ని అమలు చేసే పాలకులు మంచివారు కాకపోతే అది చెడ్డదవుతుంది. పాలకులు మంచి వారైతే రాజ్యాంగంలోని ఇబ్బందికర అంశాలు కూడా మంచిగా అమలయ్యే అవకాశం ఉంది. అందువల్ల ప్రజలు ఎలాంటి పాలకులను ఎన్నుకుంటారనే విజ్ఞతను బట్టి మన రాజ్యాంగం మంచి చెడ్డలు ఆధారపడి వుంటాయ"ని చెప్పారు. ఆయన చెప్పింది ఎంత అక్షర సత్యమో మనకు అనుభవం రుజువు చేస్తున్నది. హక్కుల కోసం, హామీల అమలు కోసం కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు చేసే ఆందోళనలను అణచివేసే పాలకులు మరోవైపు మాత్రం%ొా%కోట్ల విలువైన సహజ సంపదను, ప్రభుత్వ ఆస్తులను కాజేస్తున్న, బ్యాంకులను లూటీ చేస్తున్న వారిని రక్షిస్తున్నారు. జైల్లో నిర్బంధించబడిన సంఘ సేవకుడు స్టాన్‌స్వామి చేతులు వణుకు తున్నాయి, నీటిని తాగలేకపోతున్నాను. స్ట్రా ఇవ్వమని కోరుకుంటే కనికరించని కోర్టు%ొా%ఒక రాజకీయ నాయకుడికి జైల్లో దోమలు కుట్టకుండా చర్యలు తీసుకోవాలని చెప్పింది. అక్రమాలకు, అనైతిక చర్యలకు పాల్పడిన డేరా బాబాకు అర్జెంట్‌గా బెయిల్ ఇచ్చిన న్యాయస్థానం, తొంభై శాతం అంగవైకల్యంతో వున్న ప్రొఫెసర్ సాయిబాబాను పది సంవత్సరాలు నిర్బంధించింది. సుప్రీంకోర్టులో 82,640 కేసులు పెండింగ్‌లో ఉండగా అధికార పార్టీకి నిత్యం వంత పాడే జాతీయ టీవీ జర్నలిస్టు అర్ణబ్ గోస్వామికి బెయిల్ ఇవ్వడానికి, ప్రొఫెసర్ సాయిబాబా బెయిల్‌ను రద్దు చేయడానికి సెలవు రోజు పని చేసిందంటే చట్టం అందరికీ సమానమేనా అనే సందేహం కలుగక మానదు! కేంద్ర, రాష్ట్ర పాలకులు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, అదే రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామని చెబుతూనే ఈ రకంగా వ్యవహరిస్తున్నందున చట్టం అందరికీ సమానమేనా! అనే సందేహం ఆలోచించే ప్రతిఒక్కరికీ పదేపదే వచ్చితీరుతుంది. "పిచ్చిలో కూడా ఒక పద్ధతి ఉంటుంది. అణచివేత చట్టాలన్నీ న్యాయ వ్యవస్థపై అపనమ్మకాన్ని సూచిస్తున్నాయి. అనుమానం ఉన్న వారందరినీ శిక్షించాలనే ఆత్రుత పాలకుల్లో ఉంటుంది. ఇన్నేళ్ళ మీ పాలన తర్వాత కూడా ఈ చట్టాలు అవసరమని మీరు భావిస్తే మీ పాలన ఎంత దౌర్భాగ్యంగా ఉందో తెలిసిపోతుంది" 1936లో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు సత్యమూర్తి అన్న మాటలు ఇవి. విదేశీ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా ఆనాడు మాట్లాడిన మాటలు ఈ నాటికీ వర్తిస్తున్నాయంటే పాలకులు మారారుకానీ వారి అణచివేత విధానాలు మారలేదన్నది స్పష్టం. పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించిన రాజ్యాంగం, పరాయి పాలన నాటి రాజద్రోహ చట్టాన్ని కూడా అమలు చేసే అవకాశం కల్పించింది. 1860లో థామస్ బాబింగ్టన్ మెకాలే రూపొందించిన ఈ ఐపిసి కి 1871లో చేసిన సవరణ ప్రకారం "చట్టం ద్వారా స్థాపించబడిన ప్రభుత్వం పట్ల అసంతృప్తి కూడా రాజద్రోహమే". ఈ సెక్షన్ కింద 1891లో బెంగాల్‌కు చెందిన పత్రికా సంపాదకుడు జోగేంద్ర చందర్ బోస్‌పై మొదటి రాజద్రోహ కేసు నమోదైంది. ఆ తర్వాత 1897, 1908లో బాలగంగాధర తిలక్, 1922లో మహాత్మా గాంధీ లాంటి జాతీయోద్యమ నాయకులను ఈ చట్టం పేరుతో సంవత్సరాలుగా నిర్బంధించారు. "కోట్ల మంది భారతీయుల హక్కుల కోసం రాజును ధిక్కరించడమే నేరమైతే, ఆ నేరాన్ని పదేపదే చేస్తాను" అని తిలక్ ప్రకటించాడు. ఈ చట్టానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యోద్యమంలో అనేక ఉద్యమాలు జరిగాయి. అయితే స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళయినా ఈ రాజద్రోహ చట్టం ఇంకా అమలు అవుతూనే వుండడం పాలకుల స్వభావానికి నిదర్శనం.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెలంగాణ, కేరళ, మహారాష్ట్ర, కాశ్మీర్‌లలో జరుగుతున్న రైతాంగ పోరాటాలను కాంగ్రెసు నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం క్రూరంగా అణచివేసింది. కేరళలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చివేయడం, రైల్వే కార్మికుల, ఉద్యోగుల హక్కులను కాలరాయడం, చివరకు ఎమర్జెన్సీ విధించి దేశ పౌరుల హక్కులన్నింటినీ రాజ్యాంగం పేరుతోనే అణచివేయడం చూశాం. మన దేశ పాలకులు గ్రామీణ భూస్వాములు, పట్టణ పారిశ్రామికాధిపతుల పక్షాన నిలవాలని నిర్ణయించుకున్నందునే%ొా% తమ హక్కులను అణచివేసిన ప్రతి సందర్భంలోనూ దేశ ప్రజలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు వాటిని కాపాడుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించు కునేందుకు పాలకులను ప్రతిఘటించారు. తగిన గుణపాఠం నేర్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూస్వామ్య, పారిశ్రామిక సంపన్నుల కోసం ప్రజల హక్కులను కాలరాస్తే, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఆ సంపన్నులతో పాటు, మత రాజ్య నిర్మాణం కోసం ఉద్యమకారులను, మేధావులను, విలేకరులను రాజద్రోహ చట్టం, ఉపా చట్టం, జాతీయ భద్రత చట్టం పేరుతో తీవ్ర అణచివేతకు పాల్పడుతుంది. బ్రిటీష్ పాలన నాటి రాజద్రోహ చట్టం 124 ఎ కింద ఈ పది సంవత్సరాల్లో వందల మందిపై కేసులు పెట్టగా, కేవలం ఆరుగురి మీద మాత్రమే నేరాలు రుజువయ్యాయి. 2016-19 మధ్య ఈ చట్టం కింద నమోదైన కేసుల సంఖ్య 160 శాతం పెరగగా, నేరాల నిరూపణ 3 శాతానికి పడిపోయింది. చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద 2015-2022 మధ్య 10,552 మందిని అరెస్టు చేశారు. ఇందులో నేరం రుజువైంది కేవలం 253 మంది మీద మాత్రమేనని కేంద్ర నేర పరిశోధన బ్యూరో ప్రకటించింది. అంటే ఈ చట్టం కింద అరెస్టయిన వారిలో కేవలం 2.2 శాతం మంది దోషులు కాగా, 97.8 మంది నిర్దోషులన్నమాట. దేశ పాలకులు స్వదేశీ పేరుతో విదేశీ పాలనా కాలం నాటి చట్టాలతో ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన మొదటి సంవత్సరంలో 160 మంది ముస్లిం యువకులను జాతీయ భద్రత చట్టం (ఎన్‌ఎస్‌ఎ) కింద అరెస్టు చేశారు. కాశ్మీర్‌కు చెందిన ఐజాజ్ బాబాపై గుజరాత్ పోలీసులు కేసు నమోదు చేసి 11 ఏళ్ళు జైల్లో పెట్టి చివరకు నిర్దోషి అని విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్‌లో దళిత యువతిపై అత్యాచారం, హత్యకు పాల్పడి, చివరకు మృతదేహాన్ని తల్లితండ్రులకు అప్పగించకుండానే కాల్చివేసిన దుర్మార్గంపై వార్తాకథనం రాసిన జర్నలిస్టు సిద్ధక్ కప్పన్‌ను 711 రోజులు జైల్లో నిర్బంధించారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమ వార్తలు కవరేజీ చేసినందుకు 'న్యూస్ క్లిక్' నిర్వాహకుడు, ప్రముఖ ఇంజనీర్ ప్రబీర్ పుర్కాయస్తను రెండు సంవత్సరాల పాటు జైల్లో వుంచారు. ఇలా ఒకరిద్దరు కాదు, వందల మంది మేధావులు, రచయితలు, హక్కుల కార్యకర్తలు తప్పుడు కేసులను ఎదుర్కొంటున్నారు. మోడీ పది సంవత్సరాల పాలనా కాలంలో ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారు. రైతుల ఆదాయం రెట్టింపు, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, అవినీతి నిర్మూలన ఇలా ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేకపోగా, అందుకు విరుద్ధంగా ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు అప్పగించారు. ఓడరేవులు, రైల్వే లైన్లు, విమానాశ్రయాలు, బ్యాంకులు, టెలికం, ఎల్ఐసి ఇలా అన్నీ ప్రైవేట్‌పరం అయిపోతున్నాయి. వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి మూడు నల్లచట్టాలను తెచ్చింది. ఉపాధి హామీ పథకానికి 2.72 లక్షల కోట్లు అవసరం కాగా, కేవలం 73 వేల కోట్లు మాత్రమే కేటాయించింది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 25 సంవత్సరాల వారిలో 83 శాతం మందికి ఉద్యోగాలు దొరకడంలేదు. మరోవైపు సంపన్నుల సంపద భారీగా పెరుగుతున్నది.

# బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలకు వ్యతిరేకంగా నాయకులు ఏకం కావాలి:ఖర్గే



బెళగావి, డిసెంబర్ 26 కర్నాటకలోని బెలగావిలో గురువారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ, నెహ్రూ-గాంధీ వారసత్వం పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటించారు మరియు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలకు వ్యతిరేకంగా నాయకులు ఏకం కావాలని కోరారు. 2025లోకి వెళుతున్నప్పుడు, పార్టీని బలోపేతం చేయడానికి దృష్టి మరియు సమయానుకూల వ్యూహం అవసరమని ఖర్గే నొక్కిచెప్పారు. "మేము కొత్త సంకల్పంతో బెలగావి నుండి తిరిగి వస్తాము. ఇది నిరాశకు సమయం కాదు, మన ప్రత్యర్థుల అబద్ధాలను ఏకం చేయడానికి మరియు పగులగొట్టడానికి ఇది సమయం అని సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గే అన్నారు. సంస్థాగత పునరుద్ధరణకు 2025 సంవత్సరం అని, పార్టీ ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేస్తుందని మరియు ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను పూర్తిగా అమలు చేస్తుందని ఆయన ప్రకటించారు. "ఎన్నికలలో గెలవడానికి అవసరమైన నైపుణ్యాలతో మేము పార్టీని సన్నద్ధం చేస్తాము, రాజ్యాంగం మరియు భారతదేశం యొక్క ఆలోచనను రక్షించే సైద్ధాంతికంగా కట్టుబడి ఉన్న వ్యక్తులను కనుగొంటాము" అని కాంగ్రెస్ చీఫ్ నొక్కిచెప్పారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ సంస్థలను స్వాధీనం చేసుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ, "కోర్టు ఆదేశించిన ఎన్నికల నియమాలను మార్చడం ద్వారా ఈ ప్రభుత్వం ఏమి దాచడానికి ప్రయత్నిస్తోంది? ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం క్రమంగా తగ్గుతోంది మరియు నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల సంఘం ఈ సి వంటి అన్ని రాజ్యాంగ సంస్థలను స్వాధీనం చేసుకోవాలనుకుంటోంది, అయితే మేము ఈ పోరాటం కొనసాగిస్తాము.

సిడబ్ల్యుసి సమావేశంలో బలమైన ప్రకటన చేస్తూ, నెహ్రూ-గాంధీ సిద్ధాంతాల కోసం, బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవం కోసం చివరి శ్వాస వరకు పోరాడుతామని కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకటించారు.

బెలగావిలో సిడబ్ల్యుసి సమావేశం

పార్టీ వ్యూహం మరియు నాయకత్వ నిర్మాణంపై చర్చించడానికి 'నవ్ సత్యాగ్రహ' బ్యానర్‌పై రెండు రోజుల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశం గురువారం కర్ణాటకలోని బెలగావిలో ప్రారంభమైంది.

పార్టీ జాతీయ ఆఫీస్ బేరర్లు, రాష్ట్ర అధ్యక్షులు మరియు ఇన్‌చార్జ్‌ల స్థానాల్లో మార్పులే కాకుండా 2025కి సంబంధించి ప్రధాన కార్యక్రమాలకు సంబంధించి కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. 1924లో మహాత్మాగాంధీ అధ్యక్షతన జరిగిన బెల్గాం సెషన్ 100వ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న 'నవ సత్యాగ్రహ బైఠక్'లో రాబోయే సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంటుంది.

సీడబ్ల్యూసీ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, రాష్ట్ర సీఎల్‌పీ నేతలు, పార్లమెంటరీ పార్టీ ఆఫీస్ బేరర్లు, పార్టీ మాజీ ముఖ్యమంత్రులు సహా దాదాపు 200 మంది నేతలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. బీఆర్ అంబేద్కర్‌కు హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానాన్ని బెలగావిలో చర్చకు తీసుకుంటామని, ఈ అంశంపై బలమైన ఫాలోఅప్ ఉంటుందని కాంగ్రెస్ నొక్కి చెప్పింది.

కాంగ్రెస్ ప్లానింగ్ లీడర్‌షిప్ ఓవర్‌హాల్?పొలిటికల్ కారిడార్‌లలో జరుగుతున్న సందడి ప్రకారం, కాంగ్రెస్ కొత్త జాతీయ ప్రధాన కార్యదర్శి పాత్రకు రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ప్రధాన పోటీదారుగా నిలిచారు. హిందీ బెల్ట్‌లో తన పట్టును పటిష్టం చేసుకునేందుకు కాంగ్రెస్ చేస్తున్న వ్యూహాత్మక ఎత్తుగడగా దీన్ని పరిగణిస్తున్నారు. ప్రస్తుత జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్ రాష్ట్ర అధ్యక్షుడిగా కేరళకు తిరిగి వచ్చే అవకాశం ఉంది, ఇది రాష్ట్ర మరియు కేంద్ర రాజకీయాలలో అనుభవజ్ఞుడైన ప్రచారకర్తగా ఉన్న అశోక్ గెహ్లాట్‌కు మార్గం సుగమం చేస్తుంది. ఛత్తీస్‌గఢ్ మాజీ సిఎం భూపేష్ బాఘెల్, కేంద్ర మాజీ మంత్రి అజయ్ మాకెన్ మరియు మహారాష్ట్రకు చెందిన ముకుల్ వాస్నిక్ కీలకమైన సంస్థాగత పదవిని చేపట్టేందుకు పోటీలో ఉన్న ఇతర పేర్లు. పార్టీ జాతీయ ఆఫీస్ బేరర్లు మరియు దాదాపు డజను మంది రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌ల పాత్రలలో కూడా మార్పులను ప్రకటించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి.

చివరిసారిగా 1924 డిసెంబర్ 26న కర్ణాటకలో కాంగ్రెస్ తన జాతీయ సమావేశాన్ని నిర్వహించింది, ఇందులో మహాత్మా గాంధీని పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 'జై బాపు, జై భీమ్, జై రాజ్యాంగం' నినాదంతో శుక్రవారం ర్యాలీతో ముగియనున్న బెళగావిలో రెండు రోజుల వేడుకతో కాంగ్రెస్ ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని స్మరించుకుంటుంది.

రాజస్థాన్ రాజకీయ పెద్దలు సిడబ్ల్యుసి మీట్‌లో చేరారు

సిడబ్ల్యుసి సమావేశానికి అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్, గోవింద్ సింగ్ దోతస్రా సహా రాజస్థాన్‌కు చెందిన ఆరుగురు ప్రముఖ కాంగ్రెస్ నేతలు హాజరవుతున్నారు. ఢిల్లీలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను కూడా రాజస్థాన్ కాంగ్రెస్ నేతలకు అప్పగించారు. ఢిల్లీలోని వివిధ నియోజకవర్గాలను పర్యవేక్షించేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ ఆఫీస్ బేరర్లు సహా రాష్ట్రానికి చెందిన మొత్తం 35 మంది నేతలకు బాధ్యతలు అప్పగించారు. శ్రీ గంగానగర్ ఎంపీ కుల్దీప్ ఇండోరా (బిజ్వాసన్), భరత్‌పూర్ ఎంపీ సంజనా జాతవ్ (కస్తూర్బా నగర్), ఎమ్మెల్యే అశోక్ చందనా (కస్తూర్బా నగర్) ఢిల్లీ ఎన్నికల వ్యూహంలో నిమగ్నమయ్యారు. రాజేంద్ర మూడ్, అర్చన శర్మ మరియు ప్రమోద్ జైన్ భయ వంటి ఇతర ప్రముఖ నాయకులు కూడా కీలక నియోజకవర్గాలను కేటాయించారు.

# ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి......

న్యూఢిల్లీ/అమరావతి,:- దేశవ్యాప్తంగా 2026-27 వరకు అమలు చేస్తున్నప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను దేశ ప్రజలు పెద్దఎత్తున వినియోగించుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. గురువారం ఢిల్లీ నుంచి ప్రధాని దేశవ్యాప్తంగా వివిధ ప్రధాన నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు,జాతీయ రహదారుల నిర్మాణం,మినరల్ బ్లాకుల వేలం,ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన అమలుకు సంబంధించి ప్రగతి అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల తో వీడియో సమావేశం నిర్వహించారు.ప్రధానమంత్రి సోలార్ రూఫ్‌టాప్ సామర్థ్యంలో వాటాను పెంచడానికి మరియు నివాస గృహాలు వారి స్వంత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి సాధికారత కల్పించడానికి 29 ఫిబ్రవరి,2024న ప్రధాన మంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను భారత ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని రూ.75,021 కోట్ల వ్యయంతో 2026-27 ఆర్థిక సంవత్సరం వరకు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ పథకాన్నిజాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ (ఔఖఎం) మరియు రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (ూఎంలు)అమలు చేస్తాయని తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీ (డిస్కమ్‌లు లేదా పవర్,ఎనర్జీ డిపార్ట్‌మెంట్లు సందర్భానుసారంగా) రాష్ట్రం,యుటి స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (ూఎం)గా ఉంటాయని ప్రధానమంత్రి తెలిపారు.ఈ పథకం కింద డిస్కమ్‌లు తమ సంబంధిత ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్‌ను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ముఖ్యంగా నెట్ మీటర్ల లభ్యత సకాలంలో ఇన్‌స్టాలేషన్‌లను తనిఖీ చేయడం మరియు ప్రారంభించడం,వెండర్ రిజిస్ట్రేషన్ మరియు మేనేజ్‌మెంట్,సోలారైజింగ్ కోసం ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కన్వర్జెన్స్ వంటి అనేక సులభతరమైన అంశాలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈపథకంపై ప్రజల్లో అవగాహన కల్పించి పెద్దఎత్తున ఈపథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు.ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ఎలా పనిచేస్తుందంటే? 2ఎచి సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60% మరియు 2 నుండి 3ఎచి సామర్థ్యం మధ్య సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40% సబ్సిడీని అందిస్తుంది.సబ్సిడీని 3 కిలోవాట్ల సామర్థ్యానికి పరిమితం చేశారు.ప్రస్తుత బెంచ్‌మార్క్ ధరల ప్రకారం, దీని అర్థం 1ఎచి సిస్టమ్‌కు రూ.30,000,2ఎచి సిస్టమ్‌లకు రూ. 60,000 మరియు 3ఎచి లేదా అంతకంటే ఎక్కువ సిస్టమ్‌లకు రూ.78,000 సబ్సిడీ లభిస్తుంది.సూర్యఘర్ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎవరు అర్హులు?? దరఖాస్తుదారు తప్పనిసరిగా భారతీయ పౌరుడై ఉండాలి.? సోలార్ ప్యానెళ్లను అమర్చుకోవడానికి అనువైన పైకప్పు ఉన్న ఇంటిని కలిగి ఉండాలి.? ఇంటికి చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ ఉండాలి.? సౌర ఫలకాల కోసం గృహస్థులు మరే ఇతర సబ్సిడీని పొంది ఉండకూడదు.పియం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కోసం ఎలా దరఖాస్తు చేయాలి?ముందుగా,ఆసక్తిగల వినియోగదారు జాతీయ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి .రాష్ట్రాన్ని మరియు విద్యుత్ పంపిణీ సంస్థను ఎంచుకోవడం ద్వారా ఇది జరగాలి.నేషనల్ పోర్టల్ తగిన సిస్టమ్ సైజులు,బెనిఫిట్స్ కాలిక్యులేటర్,వెండర్ రేటింగ్ మొదలైన సంబంధిత సమాచారాన్ని అందించడం ద్వారా గృహాలకు సహాయం చేస్తుంది.వినియోగదారులు తాము ఇన్‌స్టాల్ చేసుకోవాలనుకుంటున్న రూఫ్ టాప్ సోలార్ యూనిట్‌ను వెండర్‌ను ఎంచుకోవచ్చు.ఈవీడియో సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ హైదరాబాదు నుండి వర్చువల్ గా పాల్గొన్నారు.అమరావతి రాష్ట్ర సచివాలయం నుండి ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతి లాల్ దండే,ఆర్థికశాఖ కార్యదర్శి జానకి,గనుల శాఖ కమిషనర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీ కొని నక్క మృతి

అత్మకూరు నెల్లూరు ముంబై జాతీయ రహదారి పై ఆత్మకూరు సమీపంలోని వెంకటరావుపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో నక్క మృతి చెందింది. తలపై ఢీకొనడంతో నోటిలో రక్తం వస్తూ ఉన్న ఆనవాళ్ళతో రోడ్డు పక్కన పడి మృతి చెంది. ఈ మధ్య వన్యప్రాణులు తాగునీటి కోసం తరచూ.. అడవుల్లోంచి ఆత్మకూరు పట్టణంలోని పొలాల్లోకి వస్తున్నాయి.

## వేములవాడ రాజన్న సన్నిధిలో అన్యమత ప్రచారం జరగలేదు:

**పట్టణ ఇన్చార్జి సీఐ శ్రీనివాస్ ,ఫౌండేషన్ పేరుతో భోజన ప్యాకెట్స్ పంచే వ్యక్తులకు వార్నింగ్ ,బిజెపి, విశ్వహిందూ పరిషత్తు నాయకుల ఫిర్యాదు పై ప్రాథమిక విచారణ..**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్న సన్నిధిలో ఎలాంటి అన్యమత ప్రచారం జరగలేదని పట్టణ ఇంచార్జ్ సిఐ శ్రీనివాస్ స్పష్టం చేశారు. రాజన్న సన్నిధిలో క్రిస్మస్ సందర్భంగా కొంతమంది క్రిస్టియన్లు కావల్సుకుని మాంసాహార ప్యాకెట్లను పంచి పెట్టారన్న విశ్వహిందూ, బిజెపి నేతల ఫిర్యాదు పై సీఐ శ్రీనివాస్ ప్రాథమిక విచారణ చేపట్టారు. ఈ విచారణలో క్రిస్మస్ సందర్భంగా దాతలు టెంపుల్ బయట ఉన్న కొంతమంది అనాథలకు భిక్షాటన చేసేవారికి భోజనం ప్యాకెట్లను ఇచ్చారని. కాని యాచకులు దేవాలయం లోపలికి తీసుకువెళ్లి తిన్నట్లుగా విచారణలో తేలినట్లు తెలిపారు. అంతే తప్ప ఇందులో ఎలాంటి అన్యమత ప్రచారం కానీ వారికి ఎలాంటి దురుద్దేశం లేదని తేల్చి చెప్పారు. ఫౌండేషన్ పేరుతో భోజన ప్యాకెట్స్ పంచే వ్యక్తులను పిలిచి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు సీఐ శ్రీనివాస్ ప్రకటన విడుదల చేశారు తెలిపారు.

# మారిపోతున్న రహదారులు

విజయవాడ, డిసెంబర్ 26, ఆంధ్రప్రదేశ్ లో రహదారులు అన్నీ అద్వాన్నంగా ఉన్నాయి. గత ప్రభుత్వం రహదారులను పట్టించుకోలేదు. దీంతో రహదారులన్నీ గుంతలమయంగా మారాయి. ఎక్కడ చూసినా గుంతలే. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక సంక్రాంతి పండగ నాడు అక్కడకు వెళ్లిన వారంతా ముక్కున వేలేసుకున్నారు. ఏపీ రహదారులపై ప్రయాణించడం కష్టమేనని మ్యూజిక్ డైరెక్టర్ తమన్ నుంచి అనేక మంది ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. అప్పటి మంత్రి కేటీఆర్ కూడా ఏపీ రహదారులపై సెటైర్లు వేశారు. తనకు ఆంధ్రకు వెళ్లివచ్చిన మిత్రుడొకరు చెప్పారని, ఏపీ రహదారులపై ప్రయాణించడం నరకమేనని అన్నారన్నారు. తెలంగాణలో రహదారులను చూసి గర్వంగా ఉందని కూడా కేటీఆర్ అన్నారు.. అప్పట్లో ఏపీలో రహదారుల పరిస్థితిపై సోషల్ మీడియాలో పెద్దయెత్తున చర్చ జరిగింది. జనసేన అయితే ఏకంగా రహదారులపై గుంతలను పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అయినా అప్పటి వైసీపీ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. ఎవరేమనుకున్నా, రహదారులు బాగాలేకపోయినా సరే వాటికి నిధులు కేటాయించలేదు. అయితే గత ప్రభుత్వం అంటే 2014 లో ఏర్పాటయిన నాటి చంద్రబాబు సర్కార్ రహదారులను నిర్మించినా, అవి మూణ్ణాళ్లకే మరమ్మతులకు గురయ్యాయని కూడా వైసీపీ సోషల్ మీడియాలో పెద్దయెత్తున ప్రచారం జరిగింది. గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలు కావడానికి అద్వాన్నమైన రహదారులు కూడా ఒక కారణంగా చెప్పాల్సి ఉంటుంది. గుంతలతో కూడిన రహదారులపై ప్రయాణం భయానకంగా మారడంతో వాహనాలు కూడా మరమ్మతులకు తరచూ గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో రహదారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఇందుకోసం మరమ్మతులకు దాదాపు 850 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం విడుదలచేసింది. ప్రాధాన్యతా క్రమంలో రహదారుల మరమ్మతులను చేయాలని నిర్ణయించింది. దీంతో పాటు సంక్రాంతి నాటికి రోడ్లు అద్దాల్లా మెరవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అలాగే ఎమ్మెల్యేలకు కూడా తమ నియోజకవర్గం పరిధిలో అద్వాన్నంగా రహదారులను బాగుచేయించుకునే బాధ్యతలను అప్పగించారు. సంక్రాంతికి ఏపీకి వచ్చేవారు ఎవరూ ఏపీ రహదారుల గురించి విమర్శించ కూడదని చంద్రబాబు ఎమ్మెల్యేలకు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. దీంతో పనులు వేగంగా జరుగుతున్నాయి... ఇప్పటికే అనేక రహదారులు మెరుగు పడ్డాయి. ముఖ్యమైన రహదారులు అద్దంలా మెరుస్తున్నాయి. అదే సమయంలో గిరిజన ప్రాంతాల్లో పల్లె పండగ కార్యక్రమం కింద రహదారుల నిర్మాణం చేపట్టడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతుంది. ఇందుకోసం ప్రత్యేకంగా నిధులను కేటాయించారు. తర్వాత క్రమంగా కొన్ని ముఖ్యమైన రహదారులను పబ్లిక్, ప్రయివేట్, పార్ట్ నర్ షిప్ కింద ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. అయితే ఈ రహదారులపై ప్రయాణించే తప్పనిసరిగా టోల్ ఫీజు చెల్లించాల్సి రావడంతో ఇంకా ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. అయితే నిధుల లేమి కారణంగా ఏపీలో రహదారులను పీపీపీ పద్ధతిలోనే అభివృద్ధి చేయాలన్న నిశ్చయంతో చంద్రబాబు ఉన్నారు. మొత్తం మీద సంక్రాంతికి వెళ్లేవారికి రహదారులు హ్యాపీ వెల్ కమ్ చెప్పడం గ్యారంటీ.

**అయ్యా, రోడ్లు వేయండి.. గతుకుల రోడ్డుపై 'డ్రోన్' సందేశం**

గ్రామాలలో రోడ్లు అధ్వాన్నంగా ఉంటే, నిరసనలు తెలియజేయడం పరిపాటి. సాధారణంగా రహదారిలో నిల్వ నీటిలో నాట్లు నాటడం, నీటిలో నిలబడడం ఒంటి కార్యక్రమాలతో నిరసనలు తెలియజేస్తుంటారు. కానీ ఇక్కడ వినూత్న రీతిలో రహదారి గుంతల మయంగా ఉందంటూ నిరసన తెలిపారు. అది కూడా ఎలాగో కాదు.. ఏకంగా డ్రోన్ కెమెరాతోనే నిరసన తెలిపారు. ఈ ఘటన విజయనగరం జిల్లాలో చోటుచేసుకుంది. విజయనగరం జిల్లా వంగర మండలం కొండవలస గ్రామం నుండి భాగెమ్మపేట వరకు సుమారు 10 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలకు వెళ్లే రహదారి నిరంతరం గుంతలమయం కావడం విశేషం. 2010 నుండి ఇప్పటివరకు కూడా రహదారి గుంతల మాయం కావడంతో వాహనాదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. రాత్రివేళ ఈ రహదారిలో ప్రయాణించాలంటే ఎన్నో ఇబ్బందులు తప్పవు. ఈ రహదారిలో రాకపోకలు సాగించే వాహనదారులు పలుమార్లు ప్రమాదాల బారిన పడిన ఘటనలు కూడా ఉన్నాయట. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధ్వాన్నంగా ఉన్న రహదారులను మరమ్మత్తులు చేస్తున్న నేపథ్యంలో, తమ గ్రామ రహదారి గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అక్కడ యువకులు భావించారు. అయితే వినూత్నంగా నిరసన తెలిపితే ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరిస్తుందన్న ధోరణితో యువకులు వినూత్నంగా తమ నిరసన తెలిపి, రహదారిని అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. డ్రోన్ కెమెరాను ఉపయోగించి, నూతన రహదారి నిర్మించాలని కోరుతూ ఆ రహదారిలో ప్లకార్డును వారు ప్రదర్శించారు. గుంతల రోడ్డుతో తాము ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే ప్రభుత్వం స్పందించి తమ గ్రామాలకు రహదారి నిర్మించాలంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం మీద డ్రోన్ కెమెరాతో నిరసన తెలిపిన యువకుల వినూత్న నిరసనకు ప్రభుత్వం నుండి ఏ మేరకు స్పందన వస్తుందో వేచి చూడాలి










# టీకాల అవిష్కరణకు ఆద్యుడు

ఆంత్రాక్స్, రబీస్ తదితర వ్యాధులకు మందులను కనిపెట్టడంలో మూలపురుషుడై అవిరళ కృషి సల్పిన సూక్ష్మజీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్. 19 వ శతాబ్దంలో గాలి సోకడం వల్ల అంటువ్యాధులు వస్తాయని నమ్మేవారు. గాలిలో రోగకారక క్రిములని మోసుకొచ్చే వస్తువుల వల్ల అంటు వ్యాధులు కలుగు తాయని అప్పుడు ఎవరికీ తెలీదు. సొంత కుంటుంబంలో జరిగిన విషాద సంఘటనలు, పాశ్చర్ తన పరిశోధనలను కలరా, మశూచి వ్యాధులకు మూలమైన వ్యాధి కారకాలను కనుగొనే దిశలో కొనసాగేట్లు చేశాయి. నేడు మనం చిన్న పిల్లలకు కలరా, మశూచి, పోలియో రాకుండా ముందుగానే వేయిస్తున్న 'టీకాలు' ఆ మహానుభావుని ఆలోచనే. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకోనే జాగ్రత్తలే మేలని ముందుగా "వ్యాక్సి నేషన్" ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయవచ్చని సూచించాడు.

అంతేకాదు వ్యాధి సోకినా దానిని నియంత్రించి, రూపుమాపే మందులను కూడా కనుగొనేందుకు మార్గం చూపించాడు. పాశ్చర్ తన ప్రయోగాలను ఉపయోగించి సూక్ష్మజీవులు వాస్తవానికి ఇతర సూక్ష్మజీవుల నుండి ఉత్పత్తి అవుతాయని, ఊరికే గాలిలోంచి ఊడిపడవని నిరూపించారు. నేడు లక్షలాది అంటు రోగాలను తగ్గించేందుకు మన ఆధునిక వైద్యశాస్త్ర రంగంలో మందులున్నాయి. దానికి ఎంతో కృషి సల్పిన, నేటికీ నిత్యం శ్రమిస్తున్న ఎంతో మంది సూక్ష్మ జీవశాస్త్రవేత్తలకు లూయీ పాశ్చర్ వంటి వారు ఏర్పరిచిన శాస్త్రీయ విధానమే మూలాధారం. లూయీ పాశ్చర్ (డిసెంబరు 27, 1822 %-% సెప్టెంబరు 28, 1895) ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల ఆవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారుచేశాడు. రాబర్ట్ కోచ్, ఫెర్డినాండ్ కాన్తో పాటు జీవశాస్త్ర వ్యవస్థాపక త్రయంలో ఒకరు. పాలు ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశ పెట్టిన వ్యక్తిగా సుపరిచితుడు. ఈ పద్ధతిని నేడు "పాశ్చరైజేషన్" అంటారు. కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. పాశ్చర్ కొన్ని అద్భుత ప్రయోగాలు చేసి సూక్ష్మ జీవులు ఒకదాన్నుండి ఒకటి పుడతాయని, గాల్లోంచి ఊడి పడవని నిరూపించాడు. ఆయన ప్రతిపాదించిన రోగకారక క్రిమి సిద్ధాంతం (%+వతీఎ ¯ష్టవశీతీఎ శీట ఎఱఅంముంవ%) వైద్య శాస్త్రంలో ఒక విప్లవాత్మకమైన భావనగా చెప్పుకోవచ్చు. అంతేకాక ఆయన వ్యాధి యొక్క వ్యాప్తిని అరికట్టేందుకు ఆస్పత్రులలో చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్రతా పరమైన పద్ధతులు ప్రవేశ పెట్టాడు.

పాశ్చర్ అత్యంత సునిశితమైన, క్రమబద్ధమైన ప్రయోగాలు చేసి ఎన్నో ప్రమాద కరమైన సూక్ష్మజీవులను కనుగొన్నారు. ఆ సూక్ష్మజీవులని అరికట్టే వాక్సీన్ లు రూపొందించి మనుషులనే కాక, జంతువులను కూడా ఎన్నో భయంకరమైన వ్యాధుల నుంచి కాపాడారు. పాశ్చర్ 1822 సంవత్సరం డిసెంబరు 27న ఫ్రాన్స్ లోని డోల్ గ్రామంలో జన్మించాడు. పాశ్చర్ పాఠశాలకు వెళ్ళకుండా కొంతవరకు విద్యావంతుడయ్యాడు. చిత్రలేఖనంలో మంచి ప్రతిభ కనపరిచేవాడు. తల్లిదండ్రులతో పాటు ఇరుగుపొరుగు వారివి, స్నేహితులవి బొమ్మలు పెయింట్ చేశాడు. గణితం, భౌతిక, రసాయనిక శాస్త్రాలంటే ఇష్టమున్న పాశ్చర్ ఉపాధ్యాయ జీవితాన్ని గడపాలను కొనేవాడు. పదహారేళ్ల వయసులో కాలేజీ చదువు కోసం పారిస్ లో అడుగుపెట్టాడు. డాక్టరేట్ పూర్తిచేసి 1848లో స్ట్రాస్ బర్గ్ విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు.

యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూతురు మేరీ లారెంట్ ను పెళ్ళిచేసుకోగా, అయిదుగురు పిల్లలు పుట్టినా, టైఫాయిడ్ వల్ల ఇద్దరు, మశూచి వల్ల ఒకరు, ముగ్గురు మరణించారు. పాశ్చర్ అంగారక పదార్థాలు ధ్రువిత కాంతిని ఏ విధంగా విచలనం చెందిస్తాయో అధ్యయనం చేసి "స్టీరియో కెమిస్ట్రీ" అనే కొత్త రసాయన శాస్త్రాన్ని రూపొందించారు. తరువాత తన పరిశోధనలను పులియడం (ఫెర్మెంటేషన్ ) వంటి అంశాలపై కొనసాగించి సూక్ష్మక్రిములపై అనాదిగా ఉన్న భావాలను ఖండించి కొత్త సిద్ధాంతాలను రూపొందించాడు. ద్రక్షసారా (వైన్) వల్ల వచ్చే వ్యాధులు, నిల్వచేసే పద్ధతులు, వెనిగర్ తయారీ మొదలైన అనేక అంశాలపై కొత్త విషయాలు కనుగొన్నాడు. రేబీస్ అనేది వైరస్ ల వల్ల కలిగే ఓ భయంకరమైన వ్యాధి. అది కుక్కల నుండి మనుషులకి సోకుతుంది. ఈ వైరస్ బాక్టీరియాల కన్నా అతి చిన్నదైన వస్తువు. కనుక పాశ్చర్ వాడిన సూక్ష్మదర్శినిలో ఇది కనిపించ లేదు. ఆ వైరస్ వ్యాధితో కేంద్ర నాడీ వ్యవస్థ పై ప్రభావితం చేస్తుంది. పాశ్చర్ ఆ వ్యాధి సోకిన జంతువుల వెన్నుపాము నుంచి ద్రవం సంగ్రహించి, వివిధ పద్ధతుల చేత ఆ ద్రవం యొక్క రోగ తీవ్రతని క్షీణపరిచి, ఆ ద్రవాన్ని తిరిగి కుక్కల మీదకి ఎక్కించి రేబీస్ కి వాక్సీన్ ని రూపొందించారు. కోళ్లకు వచ్చే కలరా వంటి పారుడు వ్యాధిపై పరిశోధన జరిపి వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను బలహీనపరచి ఇతర కోళ్ళకు ఎక్కించి వాటిలో రోగనిరోధక శక్తి పెరిగి తర్వాత కాలంలో రోగం రాకుండా రక్షిస్తుందని నిర్ణయానికి వచ్చారు. 1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు. ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు.

అందువలన మనిషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాడు. పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్ప బలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం.

పాశ్చర్ సూక్ష్మ జీవశాస్త్రంలో అత్యుత్తమ గౌరవమని పిలిచే లీవెన్ హాక్ బహుమతిని 1895లో పొందాడు. రెండు సార్లు గుండె పోటు, తరువాత పక్షవాతం వచ్చినా జీవితాంతం పరిశోధన చేసి మానవాళికి వెలకట్టలేని సేవ చేసిన పాశ్చర్ 1895 సెప్టెంబరు 28న పరమపదించారు. లూయిస్ పాశ్చర్ జ్ఞాపకర్థంగా ఆయన మరణించిన రోజైన సెప్టెంబరు 28న ప్రపంచ రేబీస్ దినోత్సవం జరుపు కుంటారు.

# దేశసమైక్యతా ప్రతీక జాతీయగీతం

భారత జాతీయ గీతమైన జనగణమన 1911లోరవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన, మొదటిసారి పాడిన గీతాన్ని 1911 డిసెంబర్ 27 న కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా పాదారు. జనగణమన భారత జాతీయగీతం. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతంలోని మొదటి భాగం ఇది. భారత జాతీయ గీతం సంస్కృత పద భూయిష్టమైన బెంగాలీ భాషలో ఉంది. 1912 జనవరిలో ఈ గీతాన్ని "తత్వభోదిని" అనే పత్రిక "భారత విధాత" అనే పేరుతో ప్రచురించింది. 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ముందుగా ఠాగూర్ సృష్టించారు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడ ప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. భారతదేశ జాతీయగీతం 'జనగణమన' గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నిజానికి 1911లోనే రాశారు. అదే ఏడాది డిసెంబర్ 27న కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావే శాలలో దానిని ఆలపించారు. ఆ తర్వాత కూడా జాతీయోద్యమం నేపథ్యంలో ఆ గీతాన్ని అనేక సార్లు, అనేక వేదికల మీద ఆలపించారు. అయితే ఇప్పుడు మనం వినే ట్యూన్‌లో కాకుండా, నిర్దిష్టమైన స్వర కల్పన లేకుండా, ఎవరికి నచ్చిన రాగంలో వాళ్లు పాడుకునే వారు. జనగణ మనకు ఆ స్వరాన్ని కట్టింది ఒక ఐరిష్ జాతీయు రాలైతే... దానికి వేదికైంది చిత్తూరు జిల్లా మదనపల్లె అనే విషయం చాలా మందికి తెలియని తెలియదు. భారత స్వాతంత్రో ద్యమాన్ని బలపరిచిన డాక్టర్ అనీబిసెంట్ మదన పల్లెలో థియోసాఫికల్ కాలేజీని స్థాపిం చారు. ఐరిష్ జాతీయుడైన ప్రముఖ విద్యావేత్త జేమ్స్ హెన్రీ కజిన్స్ దాని ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. లండన్ మ్యూజిక్ కాలేజిలో చదువుకున్న ఆయన భార్య మార్గరెట్ కజిన్స్ అక్కడ సంగీతాన్ని నేర్పించేవారు. 1919లో దక్షిణ భారతదేశ పర్యటనలో ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరోజు బెంగళూరు చేరుకున్నారు. అక్కడ ఉన్నపుడే ఆయనకు మదనపల్లె వాతా వరణం, జేమ్స్ కజిన్స్ కవిత్వం అంటే చాలా ఇష్టమైన ఠాగూర్, కజిన్స్ అక్కడే ఉన్న విషయం తెలుసుకుని,ఆయన విశ్రాంతి కోసం మదనపల్లెలోని థియోసా ఫికల్ కాలేజీ చేరు కున్నారు. ఠాగూర్‌కు ప్రశాంత వాతావరణం కలిగిన థియో సాఫికల్ కాలేజీలో ప్రతి బుధవారం భోజనాల తర్వాత విద్యార్థులంతా కలిసి పాటలు పాడేవాళ్లు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఠాగూర్, ఒక కార్యక్రమంలో పాల్గొని, ఆ సందర్భంగా ఆయన స్వయంగా తన గొంతుకతో జనగణ మన ఆలపించారు. ఠాగూర్ కంఠస్వరం నుంచి వెలువడిన ఆ పాటకు విద్యార్థులంతా గొంతు కలిపారు. మార్గరేట్ కజిన్స్ కూడా ఆ సమయంలో అక్కడే ఉండి, పాటలోని దేశభక్తిని, జాతీయ భావాన్ని గమనించారు. కానీ అప్పటికి జనగణమనను ఎవరికి వారే తోచిన రీతిలో పాడుకునే వారు. ఎవరూ రాగయుక్తంగా పాడ లేదు. కనుక దానిని తానే స్వరబద్ధం చేయాలని నిర్ణయించుకున్నారు. తెల్లవారి ఆమె ఠాగూర్ ను కలిసి జనగణమనను స్వరబద్ధం చేయాలన్న తన కోరికను వెలిబుచ్చారు. దీనికి అంగీకరించిన ఠాగూర్, ఆమెకు ఆ పాట అర్థాన్ని వివరించారు. దానికి స్వరం ఎలా ఉంటే బాగుంటుందో సూచించారు. తర్వాత మార్గరేట్ కజిన్స్ తన విద్యార్థినుల సహాయంతో ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటూ దానికి బాణీ సమకూర్చారు.తర్వాత ఠాగూర్‌కు తాను కట్టిన స్వరాన్ని వినిపించారు. కొన్ని చిన్న చిన్న సంగీత పరికరాలతో విద్యార్థులు రాగయుక్తంగా పాడిన జనగణమన గీతాన్ని విన్న ఠాగూర్ ఆమెను ఎంతగానో అభినందించారు. బెంగాల్‌లో పుట్టిన జనగణ మన గీతం మదనపల్లెలో స్వరాన్ని సమకూర్చు కున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లెలో ఉన్న సమయంలోనే ఒక ఉదయాన థియోసాఫికల్ కాలేజీ ప్రాంగణం లోని చెట్టుకింద కూర్చుని జనగణమనను ఆంగ్లం లోనికి అనువదించారు కూడా. ఆ తర్వాత దానిని తన అందమైన చేతిరాతతో రాయడమే కాకుండా, కింది భాగంలో దాని పేరు 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' అని రాశారు. దాని కింద ఫిబ్రవరి 28, 1919 అని రాసి, సంతకం చేసి, మార్గరేట్ కజిన్స్‌కు బహుమానంగా ఇచ్చారు. మదనపల్లె కాలేజీ వదలివెళ్లే ముందు ఠాగూర్ దానిని 'దక్షిణ భారతదేశపు శాంతినికేతన్' అని కీర్తించారు. నిజానికి జనగణమన దేశభక్తి గేయం. 'జన గణ మన' ఇక నుంచీ మన కొత్త గణతంత్ర రాజ్యానికి జాతీయ గీతమనీ, దీన్ని అంతా గౌరవించి ఆదరించాలనీ 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఓ ప్రకటన చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహోన్నత పాత్ర పోషించిన 'వందేమాతరం' గీతాన్ని కూడా జనగణమనతో సమానంగా గౌరవించి ఆదరించాలి" అని ఆ రోజున రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగం ఆర్టికల్ 51ఏలో ఈ గీతాన్ని గౌరవించా లంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రస్తావన కనిపిస్తుంది. "ప్రతి పౌరుడూ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి. జాతీయ పతాకం, జాతీయ గీతం వంటి రాజ్యాంగ ఆదర్శాలు, లక్ష్యాలు, సంస్థలను గౌరవించాలి" అని ఈ చట్టం పేర్కొంటున్నది. ప్రార్థనగా, కృతజ్ఞతగా పఠించే 52 సెకన్ల ఈ చిన్న గీతానికి ఉన్నంత గుర్తింపు, భారత దేశంలో, ప్రపంచంలో కూడా మరే గీతానికీ లేదు. మన జాతీయ గీతం దేశసమైక్యతకు సరైన ప్రతీకగా నిలిచింది. జాతీయ గీతం, జాతీయ పతాకం పట్ల గౌరవం, ప్రేమాభిమానాలు ప్రదర్శించడ మంటే మాతృభూమిని గౌరవించుకోవడమే అవుతుంది. ఇది ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, జాతీయ భావాన్ని నింపడానికి ఉపకరిస్తుంది. జనగణమన పాడినప్పుడు దాని అర్థాన్ని కూడా ఒక్కసారి మననం చేసుకోవాలి. దాని నేపథ్యాన్ని, అర్థాన్ని, ప్రాధాన్యతను గుర్తించి, తర్వాత తరం వారికి చేర్చాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# అంటువ్యాధుల కట్టడికి సిద్ధమా!

కోవిడ్-19 మహా విపత్తు ప్రపంచ మానవాళికి కఠినమైన గుణపాఠం నేర్పింది. చైనాలో బయట పడిన కరోనా వైరస్ గంటల్లో ప్రపంచాన్ని కమ్మేసింది. అంటువ్యాధులకు దేశ సరిహద్దులు తెలియవు, వయోపరిమితులను సహితం లెక్క చేయవు. పిల్లలను, మహిళలను సహితం వదిలి పెట్టడం లేదు. ఎనిమిది బిలియన్లకు పైగా ప్రపంచ జనాభా ఇంట్లో కూర్చొని జగజగ వణికి పోయింది. కరోనా వైరస్ అంటువ్యాధి లక్షల ప్రాణాలను బలి తీసుకుంది. కరోనా విపత్తు నేర్పిన పాఠాన్ని విశ్లేషించిన ఐరాస 27 డిసెంబర్ 2000 రోజున నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అంటువ్యాధుల కట్టడి, ఆరోగ్య సంరక్షణ పద్దతులు, వ్యాధి నిర్ధారణ, చికిత్స విధానాలు లాంటి అంశాలను చర్చించడానికి ప్రతి ఏట 27 డిసెంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ అంటువ్యాధుల సంసిద్ధత దినం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఎపిడెమిక్ ప్రిపేర్డ్‌నెస్"ను పాటించారని నిర్ణయించింది. గతంలో కలరా, ఎబోలా, మీసిల్స్, మలేరియా, హెచ్ఐవి-ఎయిడ్స్, పోలియో, క్షయ లాంటి వ్యాధులు ప్రపంచ జనాభాను తీవ్రంగా వణికించాయి. అంటువ్యాధులు, మహమ్మారి మహా విపత్తులు నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్నాయి, రానున్న రోజుల్లో తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయని వింటున్నాం. అంటువ్యాధులు ఎగిసి పడినపుడు వాటి కట్టడి మార్గాలు, నిర్థారణ పద్దతులు, సమర్థవంతమైన పర్యవేక్షణ, సత్వర వైద్య చికిత్సలు లాంటి అంశాలను అవగాహన పరచడానికి అంతర్జాతీయ అంటువ్యాధుల సణసిద్ధత దినం నిర్వహించడం 2000 తర్వాత ఆనవాయితీగా మారింది.

ముసురుకుంటున్న అంటువ్యాధులను కట్టడి చేయడానికి అంతర్జాతీయ సంస్థలు, ప్రజారోగ్య వ్యవస్థలు, పౌర సమాజం, ప్రతి వ్యక్తి సంసిద్ధంగా, సంఘీభావంతో ఉంటూ సమైక్యంగా పోరాడవలసి ఉందని తెలుసుకోవాలి. అంటువ్యాధులు ప్రబలడంతో దేశాల సామాజిక, ఆర్థిక అభివృద్ధులు దీర్ఘకాలికంగా చితికి పోవడం జరుగుతున్నది. అంతర్జాతీయ స్థాయి నుంచి కుటుంబం వరకు అందరూ అంటువ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలి. అంటువ్యాధుల జననం, విస్తరించడం, తీవ్ర ప్రభావాలను చూపడం బహు ముఖీన కోణంలో అర్థం చేసుకోవాలి. పర్యావరణ విధ్వంసం, జీవవైవిధ్యతకు విఘాతం కలిగించడం, వన్య సాదు జంతువుల సంరక్షణ, వ్యక్తిగత ఆరోగ్యం లాంటివి ఒకదాని మీద మరొకటి ఆధారపడి ఉంటున్నాయి.

మానవులకు సంబంధించిన అంటువ్యాధుల్లో 60 - 75 శాతం వరకు జునోటిక్ (జంతువుల నుంచి సంక్రమించే వ్యాధులు) వ్యాధులుగా గుర్తించారు. అంటువ్యాధుల వ్యాప్తి మనిషి, పర్యావరణం, జంతువుల మధ్య సంబంధాన్ని రుజువు చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్త సహకారం కేంద్రంగా "వన్ హెల్త్ అప్రోచ్" ద్వారా దేశ సరిహద్దులను దాటి సమైక్యంగా వ్యాధికారక సుక్ష్మజీవులపై యుద్ధం ప్రకటించాల్సి ఉన్నది. మానవాళి శ్రేయస్సే లక్ష్యంగా సురక్షిత నీరు, శక్తి వనరులు, ఆహారం, వాతావరణ మార్పులు లాంటి అంశాల్లో బహుముఖీన స్థాయిలో సానుకూల చర్యలు తీసుకోవాలి. పర్యావరణ వ్యవస్థలను విధ్వంసం చేయడం, అక్రమ వన్యప్రాణుల వ్యాపారాలు, సాదు జంతువుల పెంపకాల్లో అవలక్షణాలు, మానవాళి అనాలోచిత జీవన విధానాలు లాంటివి అంటువ్యాధులు రెచ్చిపోవడానికి కారణం అవుతున్నాయి. వాతావరణ ప్రతికూల మార్పులు, జీవవైవిధ్య నష్టాలను కట్టడి చేయడానికి సుస్థిర వ్యవసాయ పద్దతులు, వన్యప్రాణులతో సంబంధాలు, సాదు జంతువుల సంరక్షణలు, నేల ఎడారీకరణ సమస్యలు, వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాల్లో ప్రతిబంధకాలు, ఆహార ఉత్పత్తుల వినియోగ అవలక్షణాలు, వ్యాధికారక పరాన్నజీవులు లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన ముందడుగు వేస్తేనే అంటువ్యాధులపై యుద్ధంలో మనిషి విజేత కాగలడని తెలుసుకొని బుద్ధితో బతుకులు కొనసాగిద్దాం.

# కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి మౌనం వెనుక....

నల్గొండ, డిసెంబర్ 26, తెలంగాణ కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి బ్రదర్స్ అంటే ఓ బ్రాండ్. స్వపక్షంలో విపక్షంలా సొంత పార్టీ పైనే పోరాటాలు.. అనుకున్నది సాధించే మొండిపట్టు బ్రదర్స్ సొంతం. గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వెళ్లిన రాజగోపాల్‌రెడ్డి.. సార్వత్రిక ఎన్నికల సమయంలో మళ్లీ సొంతగూటికి వచ్చారు. ఆ టైమ్‌లో క్యాబినెట్‌లో చోటు ఇస్తామని అధిష్టానం నుంచి హామీ వచ్చిందని కోమటిరెడ్డి అనుచరులు ఎప్పటి నుంచో చెబుతున్న మాట. ఇక అప్పటి నుంచి పార్టీలో రాజగోపాల్ రెడ్డి ఎంతో చురుగ్గా పని చేశారు.మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ చేతికి తెలంగాణ అధికార పగ్గాలు వచ్చేశాయి. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రిగా కొలువుదీరారు. ఇటు రాజగోపాల్ రెడ్డికి కూడా బెర్త్ కన్ఫామ్ అవుతుందంటూ రాజగోపాల్ రెడ్డి అనుచరులు, అభిమానులు భావించారు. కానీ రాజగోపాల్ రెడ్డికి క్యాబినెట్‌లో బెర్త్ దక్కలేదు. దీంతో ఆయన స్పీడ్ తగ్గించారని కాంగ్రెస్ పార్టీలో ఇన్నర్ టాక్ మొదలైంది. కొంతకాలంగా ఆయన మౌనంగా ఉండడంతో ఇదే నిజమనే భావనను క్యాడర్ బలంగా నమ్ముతుంది. పార్టీ కార్యక్రమాలకు సైతం రాజగోపాల్ దూరంగా ఉంటున్నారనే టాక్ లోకల్‌గా బిగ్ సౌండ్ చేస్తోంది.ఉమ్మడి నల్లగొండ జిల్లా పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చినా.. రాజగోపాల్ రెడ్డి దూరంగానే ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలో సీఎం రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన యాత్ర చేపట్టారు. ఆ యాత్రలో కూడా రాజగోపాల్ రెడ్డి కనిపించలేదు. రేవంత్ వచ్చిన టైమ్‌లో రాజగోపాల్ రెడ్డి విదేశాల్లో ఉన్నారని.. అందుకే రాలేదని ఆయన అనుచరులు సమాధానమిచ్చారు.మొన్న జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలకు కూడా రాజగోపాల్ రెడ్డి రాం రాం చెప్పేశారు. ఆ బహిరంగసభకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చినా.. అటు వైపు రాజగోపాల్ రెడ్డి కన్నెత్తి కూడా చూడలేదట. తమ స్వగ్రామం నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంలలో ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంలో రాజగోపాల్ రెడ్డి కాసేపు కనిపించారు తప్ప.. మళ్లీ సీఎం పర్యటనలో ఎక్కడా దర్శనమివ్వలేదని లోకల్ టాక్.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటంపై రాజకీయవర్గాల్లో చర్చకు దారితీసింది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధిష్టానంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి కూడా మంత్రి పదవిపై రాజగోపాల్‌కి హామీ ఇచ్చారనే గాసిప్ లోకల్ పొలిటికల్ సర్కిళ్లలో వినిపిస్తోంది.భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ బాధ్యతను రాజగోపాల్ రెడ్డికి అప్పగించి.. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారని జోరుగా ప్రచారం జరిగింది. తీరా తీసుకున్న టాస్క్‌ని రాజగోపాల్ సక్సెస్ చేసినా కూడా సీఎం హామీ కార్యరూపం దాల్చకపోవడంతో ఆయన అలిగారని తెలుస్తోంది.నిజానికి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కే అర్హతలు ఉన్నా.. ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నా ఎందుకు కార్యరూపం దాల్చడం లేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ మంత్రి వల్లే రాజగోపాల్ రెడ్డి క్యాబినెట్ బెర్త్ లేటవుతోందని లోకల్ టాక్. ఆ మంత్రి వల్లే మంత్రివర్గ విస్తరణ కూడా లేట్ అవుతుందని పార్టీ ఇన్‌సైడ్ వాయిస్. అయితే మంత్రిపదవి వచ్చేవరకు పార్టీకి దూరంగా ఉండాలని రాజగోపాల్ రెడ్డి డిసైడ్ అయ్యారట. హామీ నిలబెట్టుకోకుంటే పార్టీపై పోరాటానికి కూడా వెనుకాడేది లేదని రాజగోపాల్ తన అనుచరులతో చెప్పినట్లు సమాచారం.ఇదిలా ఉంటే రాజగోపాల్‌రెడ్డి మంత్రి పీఠానికి కొన్ని సమీకరణాలు కూడా అడ్డొస్తున్నాయి. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే.. సామాజికవర్గం కోటా మించిపోతుందట. ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా అదే జిల్లా నుంచి మంత్రిగా ఉన్నారు. దీంతో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కష్టమేనని గాంధీభవన్ వర్గాల కథనం.అయితే, మంత్రి పదవి విషయంలో రాజగోపాల్ రెడ్డి బెట్టు దిగడం లేదు. ఇటు అధిష్టానం కూడా మంత్రివర్గ విస్తరణపై ఎటూ తేల్చడం లేదు. ఒకవేళ మంత్రివర్గ విస్తరణ జరిగి.. అందులో రాజగోపాల్ రెడ్డికి చోటు దక్కకపోతే ఎలాంటి ఉత్పాతాలు ఎదురౌతాయోనని ఉత్కంఠ రేగుతోంది.

# అంతర్రాష్ట్ర మద్యం అక్రమ రవాణా పట్టివేత

ఉదయగిరి నెల్లూరు జిల్లా ఉదయగిరి ఎక్సైజ్ అధికారులు భారీగా మద్యం అక్రమ రవాణాను పట్టుకున్నారు. మర్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లి టోల్ ప్లాజా వద్ద ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన తనిఖీలలో ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్ లో 37 ఫుల్ బాటిల్స్ డిఫెన్స్ క్యాంటీన్ మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో శ్రీనివాసులు రెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసి, ఉదయగిరి ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అతన్ని కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ ఘటనపై ఎక్సైజ్ సీఐ తన్నీరు లక్ష్మణస్వామి మీడియాతో మాట్లాడుతూ, మద్యం ఎవరైనా అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

శ్రీకాకుళం మందస మండలం పితాతొలి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయాల పాలయ్యారు. పలాస నుంచి మందస ద్విచక్ర వాహనంపై వస్తుండగా వర్షం కురుస్తూ ఉండడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సొండిపూడి లైన్ మేన్ జోగారావు తో పాటు మరో యువకుడు కిరణ్ గాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థానానికి చేరుకొని గాయపడి వ్యక్తులను చికిత్స నిమిత్తం హరిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# మహిళలకు కో-వర్కింగ్ స్పేస్ సెంటర్లు

విజయవాడ, డిసెంబర్ 26,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై దృష్టి సారించింది కూటమి ప్రభుత్వం. కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం వైపుగా అడుగులు వేస్తుంది. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పిస్తూ అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయనున్నారు.గృహిణులకు గుడ్ న్యూస్.. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో ఇకపై మహిళలకు ఉపాధి మార్గాలుఏపీలో చదువుకున్న మహిళలు గృహిణిలుగా మిగిలిపోకూడదనీ, వారికి అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది కూటమి ప్రభుత్వం. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు ఇవ్వనున్నారు. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని.. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని? వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని భావిస్తుంది. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉన్న, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అయిపోతారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే.. ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని భావిస్తుంది ఏపీ ప్రభుత్వం.కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 లక్షల సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని టార్గెట్ పెట్టుకుంది. ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చెయ్యనున్నారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు.. వారి అవసరాలు ఏంటనే సమాచారం సేకరించనున్నారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నో వేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చెయ్యనున్నారు.

# పందెం కోళ్లకు డిమాండ్ షురూ...

ఏలూరు, డిసెంబర్ 26, సంక్రాంతి అంటేనే కోడిపందేలు? కోడి పందేలు అంటే సంక్రాంతి.. అలా వుంటుంది క్రేజ్.. ఏపీలో.. మరీ ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో సంక్రాంతి హడావిడిగురించి ఎంత చెప్పినా తక్కువే.. పండగ మూడు రోజులు కోడిపందేల జోష్ ఇక్కడి ప్రజలను ఊపేస్తుంది..కోడిపందేల పేరుతో కోట్లాది రూపాయలు చేతులు మారతాయి. గోదావరి జిల్లాలకే ప్రత్యేకత తెచ్చిన కోడి పందేలకు కోళ్లు సిద్ధమయ్యాయి. దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చేవారు ఇప్పటికే రైలు, బస్సు, ఫ్లైట్ టికెట్లు బుక్ చేసేసుకున్నారు.

ఇక పందెం రాయుళ్ల హడావిడి కూడా పండుగ ముందు నుంచే మొదలైంది మరో రెండువారాలు దాటితే?.కోడిపుంజులను కొనేందుకు ఎగబడతారు పందెం రాయుళ్లు. కండబట్టి పందేనికి సిద్ధంగా ఉన్న ఒక్కో కోడి పుంజు ధర 50 వేల నుంచి 2 లక్షల రూపాయల వరకు పలుకుతోంది.నాటు కోడి పుంజు మాంసం కిలోవెయ్యి నుంచి పదిహేను వందల రూపాలయవరకు ఉంటుంది. అదే పందెం కోడి పోషణ కోసమే 25వేల రూపాయలు వరకు ఖర్చుచేస్తారు. గోదావరి జిల్లాలో పందెం కోళ్ల పెంపకం ఒక కుటీర పరిశ్రమలా సాగుతుంది. పామాయిల్ తోటల్లో షెడ్లు నిర్మించి పందెం కోళ్లను పెంచుతారు. ఒక్కో తోటలో నాలుగు వందల పుంజుల వరకు ఉంటాయి. పందేల్లో గెలిచిన పుంజులను ప్రత్యేకంగా చూస్తారు. వాటిని కోడి పెట్టలతో కలిసేలా చేస్తారు. కోడి గుడ్లు పెట్టడంనుంచి వాటిని పొదిగి పిల్లలయ్యేలా చేస్తారు. పిల్ల దశ నుంచే ఒక్కో పుంజుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఆరు నెలలు మొదలు ఏడాది వరకు వాటిని గుంపులోనే ఉంచుతారు. వాటిలో పోరాడే నైజం వచ్చే వరకు స్వేచ్ఛ గా వదిలేస్తారు. తర్వాత వాటిని గాబుల్లోకి మారుస్తారు. ఇలా వీటిని మరో 5 నెలల పాటు ఉంచి బలవర్ధకమైన ఆహారం, పోషణ అందించి వాటితో వ్యాయామం చేయించి కండను పెంచుతారు.తిండి కలిగితే కండ కలదు.

. కండ ఉన్నదే పందేనికి సిద్ధం?. ఈ పందెం కోళ్ల కండలను పెంచడానిక వాటికి పెట్టే మేతను చూస్తే నోళ్లు వెళ్లబెట్టాల్సిందే.. బాదంపప్పు, పిస్తా, అంజీర్, తేనె, మటన్ కైమా, విటమిన్ టాబ్లెట్స్, ఇంజెక్షన్లు ఇలా ఈ మెనూ చాంతాడంత ఉంటుంది. కోడి పుంజులు అనారోగ్యం బారిన పడకుండా ఎప్పటికప్పుడు పరీక్షించి నాణ్యమైన మెడిసిన్స్ అందిస్తారు. పందేల్లో పాల్గొనే కోడి పుంజుల ఈకల రంగును బట్టి దాని జాతిని నిర్ణయిస్తారు. కాకి, సేతు, పర్ల, కొక్కిరాయి. డేగ, నెమలి, కౌజు, పూల, నల్లబోర ఇలా కోడిపుంజుల్లో చాలా రకాలున్నాయికోడిపుంజుల పెంపకంలో మొదటి ప్రక్రియ నీటిలో ఈత కొట్టించడం ఒకటైతే.. తర్వాత సాక చాలా కీలకమైంది? సాక అంటే కొన్ని ఆయుర్వేద వనమూలకలతో తయారైన ఆయిల్, ఆకులను వేడి నీటిలో మరిగించి ఆ నీటితో కోడికి మసాజ్ చేస్తారు .. దీనివల్ల కోడిపుంజు చాలా రిలాక్స్‌డ్‌గా ఫీల్ కావడమేకాక బలిష్ఠంగా తయారవుతుందంటున్నారు నిర్వాహకులు. పండగకు నాలుగు నెలల ముందునుంచే పందెం కోళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెడతారు వీటి పెంపకం దారులు.. పండగ నాటికి కోడిని అన్నిరకాలుగా తీర్చిదిద్దుతారు.

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలో సంక్రాంతికి 200 నుంచి 500 వరకు పందెం బరులు సిద్ధమవుతాయి.. ఉమ్మడి గోదావరి జిల్లాలో రాజమండ్రి కాకినాడ రాజానగరం, కాత్రేనుకోన అమలాపురం రాజోలు, రావులపాలెం కొత్తపేట , అంబాజీపేట, మలికిపురం, పలు ప్రాంతాల్లో కోడిపందాల బెట్టింగ్ లక్షల్లో కొనసాగుతుంది.. ఈ పందేలను తిలకించేందుకు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం హాజరవుతుంటారు?వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా పందెం రాయుళ్లు చేస్తారు.. బరిని బట్టి రూ.1 లక్ష నుంచి 25 లక్షల వరకు ఒక్కో కోడి పందెం జరుగుతుంది.ఏ పుంజుపై పందెం కాయాలన్న విషయం నిర్ణయించుకోవడానికి కోడి కండను చూడటమేకాక, కోడి జ్యోతిష్యంపై కూడా ఆధారపడుతున్నారు

పందెం రాయుళ్లు. మనుషులకు ఒక శాస్త్రం ఉన్నట్లే కోళ్లకు కూడా కుక్కుట శాస్త్రం అందుబాటులో ఉంది. చాలామంది పందెం రాయుళ్లు కుక్కుట శాస్త్రాన్ని అనుసరించే పందేలు కాస్తారు. ఏ జాములో ఏ రంగు పుంజుపై పందెం వేస్తే గెలుస్తుందో కుక్కుట శాస్త్రంలో ఉందనీ చెప్తున్నారు పెంపకం దారులు. తమ జాతక బలానికి, కోడి జాతక బలం తోడైతే ఇక విజయం తమదేనని నమ్ముతున్నారు పందెం రాయుళు ..పందేల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తుందో లేదో చూడాలి మరి.

# అన్నదాతపై వరుణుడి ప్రతాపం

కాకినాడ, డిసెంబర్ 26,బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రజల్లో భాయాందోళనలు కలిగిస్తోంది. ముఖ్యంగా రైతులను మరింత టెన్షన్ పెడుతోంది. ఇప్పటికే రెండు రోజుల నుంచి తేలికపాటి జల్లులు పడుతున్నాయి. రేపు ఎల్లుండి బారీ వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ అంచనాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఏడాది పంట బాగా పండిందని మురిసిపోతున్న ఆంధ్రప్రదేశ్ అన్నదాత ఆనందంపై నీళ్లు చల్లుతున్నాయి వరుస అల్పపీడనాలు. ప్రకృతి పగబట్టిందా అన్నట్టు రైతును నట్టేటముంచుతున్నాయి. నెల రోజుల్లోనే మూడు వాయుగుండాలు బతుకుల్లో సునామీ సృష్టిస్తున్నాయి. అటు శ్రీకాకుళం జిల్లా నుంచి ఇటు చిత్తూరు జిల్లా వరకు అదే పరిస్థితి కనిపిస్తోంది. సంక్రాంతి నాటికి సిరుల పంటను ఇంటికి తీసుకెళ్దామని ఆనందపడుతున్న రైతులకు నిరాశ మిగిలింది. మూడు రోజుల నుంచి అల్ప పీడనం కారణంగా కురుస్తున్న చిరు జల్లులు నిండా ముంచేశాయి. కోతకు సిద్ధంగా ఉన్న పంటను పడుకోబెట్టేశాయి. కొన్ని ప్రాంతాల్లో కోసిన పంట ఎందుకూ పనికి రాకుండా పోతోంది. వరి పనులు నీటిలోనే నానుతున్నాయి. వాటిని ఏం చేయాలో అర్థంకాక ఆకాశం వంక చూస్తున్నారు రైతులు, వారం పది రోజులు గ్యాప్ ఇస్తే కాస్త కూస్తైనా పంట చేతికి వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. లేకుంటే మొత్తానికే పంటను వదులుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. రోజులు కాదు నెల రోజుల నుంచి ఎండ మొహం చూసింది లేదని రైతులు అంటున్నారు. ఆకాశం మేఘావృతమై ఉంటోందని దీని వల్ల పొలం పనులు ముందుకు సాగడం లేదని వాపోతున్నారు. కొందరు రైతులు ధైర్యం చేసి కోత కోసినప్పటికీనూర్పిడి చేసే టైం వర్షాలు ఇవ్వలేదు. పంటలు కుప్ప వేసే లోపు వర్షాలు దంచి కొడుతున్నాయి. మరికొందరు ఏదైతే అది కానీ అని పొలాల్లోనే పంటను వదివలేస్తున్నారు. వరి పంట పరిస్థితి ఇలా ఉంటే పత్తి, మొక్కజొన్న, మిగతా పంటలు మరింత దారుణంగా ఉన్నాయి. కంది, శనగ పూత దశలో ఉందని ఇప్పుడు వర్షాలు పడుతున్నందున ఆ పంట చేతికి అందే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఇప్పటికే పత్తి యాభై శాతానికిపైగా ఇటీవల కురిసిన వర్షాలకు పాడైపోయిందని అంటున్నారు. తీత దశలో ఉన్న టైంలో మళ్లీ వర్షాలు అంటే పూర్తిగా ఆ పంట వదులుకోవాల్సిందేనంటున్నారు. ఇప్పటికే దెబ్బతిన్న పొగాకు ఇంకా వర్షాలు పడితే ఆకు రంగు మారిపోతుందని అంటున్నారు. కళ్లముందే పంటలు నీళ్లపాలువుతుంటే ఏం చేయలేక అల్లాడిపోతున్నారు రైతులు. గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో హడావిడిగా పంట నూర్పిడిలు చేసి కోత కోసి సురక్షిత ప్రాంతాలకు తరలించేస్తున్నారు. ఉత్తరాంధ్రలో ఆ పరిస్థితి లేకుండా పోయింది. రైతులకు సరైన వసతులు లేకపోవడం కూడా ఆందోళన కలిగిస్తోంది. రైతులకు అండగా ఉంటామని టీడీపీ నేతలు ధైర్యం చెబుతున్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు పంట నీట మునిగి ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు, ఇతర టీడీపీ నేతలు పర్యటిస్తున్నారు. పొలాల్లో తిరుగుతూ రైతులకు భరోసా ఇస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అధైర్య పడొద్దని చెబుతున్నారు. పంట నష్టపోయిన వారికి పరిహారం ఇప్పించే ప్రయత్నాలు కూడా చేస్తామని అంటున్నారు. నీటిలో తడిసిన ధాన్యం మొలకలు రాకుండా ఉండేందుకు ఉప్పు నీటిని పిచికారి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

# హుండి దొంగతనానికి పాల్గడిన మైనర్లు

వేములవాడ రాజన్న ఆలయంలో హుండీ నగదు, కానుకల అపహరణ కలకలం రేపింది. కొందరు మైనర్లు వారం రోజులుగా కానుకలను దొంగలిస్తున్నారు. రాజన్న ఆలయంలోని గర్భాలయంలో సంఘటన జరిగింది. భక్తుల కానుకలతో ఆలయంలో 8 చిన్నహుండీలు, 4 పెద్ద హుండీలు నిండిపోయాయి. ఇదే అదునుగా భావించి మైనర్లు పెద్ద హుండీలో నుండి నగదును అపహరించారు. భక్తుల రద్దీని ఆసరాగా చేసుకొని నగదు తీస్తున్న వారిని ఆలయ సిబ్బంది పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి మైనర్లను తనిఖీలు చేయడంతో 2820 రూపాయలు దొరికాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. పదివేల వరకు నగదును హుండీలోంచి దొంగిలించినట్లు సమాచారం. రాజన్న ఆలయంలో భద్రత వైఫల్యంపై ఎస్పీఎఫ్ పోలీసులపై భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## హుస్నాబాద్ లో మంత్రి

## పొన్నం మార్నింగ్ వాక్

హుస్నాబాద్ పట్టణంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్నింగ్ వాక్ చేసారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి పట్టణంలో పలు విధులుగా గుండా మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజలతో ముచ్చటించారు. పట్టణంలో ప్రధాన రోడ్డు పనులు, నాలా పనులు, బస్టాండ్ పనుల పరిశీలించారు. ప్రయాణికులు, కూరగాయలు విక్రయిస్తున్న మహిళలతో, పత్తి ఏరడానికి వెళ్తున్న మహిళలతో మాట్లాడారు.

# గోగునారతో మహిళలకు తీరిన కష్టాలు

శ్రీకాకుళం, డిసెంబర్ 26, గోగునార వారి జీవితాల్లో కొత్త మార్పు తీసుకొచ్చింది. అప్పటి వరకు సాదాసీదాగా సాగిపోతున్న బతుకులకు భరోసా ఇచ్చింది. రోజు రోజుకు చిక్కిపోతున్న కుటుంబాలకు ఆర్థికంగా చేదోడుగా నిలిచారు. శ్రీకాకుళం జిల్లాలోని లావేరు మండలం బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గోగునారతో తయారు చేసే ఉత్పత్తుల కేంద్రం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది. అంతేకాకుండా మరెన్నో అద్భుతాలు సృష్టిస్తోందీ సంస్థ. ఏడాదికి రూ.80 లక్షల వ్యాపారం చేస్తున్నారు. వందలమంది మహిళలకు శిక్షణ ఇచ్చిన ఈ సంస్థ ఎందరినో వ్యాపారవేత్తలుగా మలుస్తున్నారు. బెజ్జిపురం యూత్‌క్లబ్‌లోని మహిళలకు ఒకప్పుడు వంటిల్లే ప్రపంచం. కానీ ఇప్పుడు గోగునారతో అద్భుతాలు చేస్తున్నారు. జాతీయస్థాయిలో మేముసైతం అంటూ నిలబడుతున్నారు. వలసలకు కేరాఫ్ అడ్రస్ అయిన సిక్కోలు జిల్లాలో అతివృష్టి, అనావృష్టి వెంటాడుతుంది. వ్యవసాయ చేస్తే పంట చేతికి వస్తుందో, రాదో తెలియని పరిస్థితి. భవిష్యత్ తరాలకూ ఇలాంటి జీవితాలనే ఇవ్వాలా? అని మదనపడ్డారు అక్కడి మహిళలు. అలాంటి వాళ్లకు గోగునార ఓ వరంలా కనిపించింది. వాటితో రకరకాల ఉత్పత్తులు చేసి విక్రయించాలని భావించారు. ఆలోచన వచ్చి వారికి యూత్ క్లబ్ అండా నిలిచింది.15 మంది మహిళలతో ఏర్పడ్డ ఈ బృందం ముందుగా గోగునార ఉత్పత్తులు తయారు చేయడం నేర్చుకున్నారు. వాళ్లు నేర్చుకున్న తర్వాతత మరో వందమందికి ట్రైనింగ్ ఇచ్చారు. ఇలా అందరూ నైపుణ్యత సాధించిన తర్వాత 'గాయత్రి జ్యూట్ క్రాఫ్ట్' పేరుతో సంఘంగా ఏర్పడ్డారు. అలా 1993లో మొదలైన వీరి ప్రయాణం ఒకరిని ఒకరు ప్రోత్సహించుకుంటూ సాగుతోంది. ఉపాధి రంగంలోనే అవార్డులు రివార్డులు సాధిస్తున్నారు. గోగునార ఉత్పత్తుల తయారీలో మాస్టర్ ట్రైనీలుగా మారి ఉపాధి పొందడమే కాకుండా ఆసక్తి ఉన్నవారికీ నేర్పించి ఉపాధి బాటపట్టిస్తున్నారు. మొదట్లో సంప్రదాయ శైలి ఊయలలు, చేతిసంచులే చేసిన వీళ్లు ప్రస్తుతం ఆధునిక అవసరాలకు తగ్గట్టు ల్యాప్‌టాప్ బ్యాగులు, గృహోపకరణాలు, మ్యాట్ వంటి 80 రకాల వినూత్న ఉత్పత్తులు రూపొందిస్తున్నారు. కేవలం బెజ్జిపురం మహిళలే కాదు ఎవరైనా ఇక్కడ శిక్షణ తీసుకునేలా ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6500 మంది మహిళలకు శిక్షణ ఇచ్చినట్టు సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు.. వారిలో 150 మంది వ్యాపారవేత్తలుగా స్థిరపడ్డారంటున్నారు. శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల్లో 769 మందికి హస్తకళలు, జ్యూట్ క్రాఫ్ట్, తోలు బొమ్మల తయారీని నేర్పించారు. 2 వేల మందికి గోగునార ఉత్పత్తుల్లో మాస్టర్ ట్రైనింగ్ అందించారు. బెజ్జిపురం యూత్ క్లబ్ మహిళలంతా జాతీయ స్థాయి ఎగ్జిబిషన్లలో కూడా పాల్గొంటున్నారు. ప్రముఖుల మన్ననలు పొందుతున్నారు. విజయవాడ, విశాఖపట్నంలోనే కాకుండా దిల్లీ, ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్, తమిళనాడులో కూడా గోగునార ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. వీళ్లలో చాలామంది సొంతంగా దుకాణాలు కూడా పెట్టుకున్నారు. ఊరిలో ఎవరికైనా కాస్త తీరిక దొరికితే యూత్‌క్లబ్‌కు వెళ్లి జ్యూట్‌బ్యాగుల తయారీ నేర్చుకుంటున్నారు. దీని ద్వారా నెలకు రూ.8 నుంచి 10 వేల వరకు సంపాదిస్తున్నారు. ఇక్కడ మహిళలు నాబార్డు, డీఆర్‌డీఏ, కేంద్ర అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆర్థిక సాయంతో ఏడాదికి రూ.80లక్షల టర్నోవర్‌ని సాధిస్తున్నారు. వీరు పొందే లాభాల్లో కొంత క్లబ్ వసతులు మెరుగుపరచడానికి ఉపయోగిస్తున్నారు. ఇక్కడే పని నేర్చుకున్న ఆర్.శర్వాణి ప్రస్తుత ఛైర్‌పర్సన్. గోగునారతో ఆర్థిక కష్టాలను ఊడ్చేసిన శ్రీకాకుళం జిల్లా బెజ్జిపురం మహిళలు- ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులతో జాతీయ స్థాయి గుర్తింపు'పిన్నింటి లక్ష్మి భర్త పదేళ్ల క్రితం చనిపోయాడు. ఇద్దరు ఆడపిల్లలని ఈ నార పని చేసే పోషించింది. అందులో ఒక అమ్మాయి సచివాలయ ఉద్యోగి. అప్పల నరసమ్మకి ఇద్దరబ్బాయిలు. ఇద్దరూ ఇంజినీరింగ్ చదివారు. ఒకబ్బాయి స్టీల్ ప్లాంట్ ఉద్యోగి. పార్వతి భర్త చనిపోయాక ఈ వృత్తినే నమ్ముకుని ముగ్గురు పిల్లల్ని పోషించిందంటే వారికి ఈ వృత్తిపై ఉండే నమ్మకం నిదర్శనం. ఇలా ఎంతో మంది తమ జీవితాలు మార్చుకున్నారు. ప్లాస్టిక్‌పై నిషేధం అమలవుతున్నప్పట్నుంచీ ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతోందని జనపనార సంచులతో పర్యావరణానికి మేలంటున్నారు.ప్లాస్టిక్‌తో కాలుష్యం పెరిగిపోతున్న వేళ ఈ గోగునార ఉత్పత్తులు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయి. పెళ్లిళ్లకు గృహప్రవేశాలకు ఇతర ఫంక్షన్లకు బ్యాగులు, ఇతర వస్తువులు తయారు చేస్తున్నారు. 24 గంటలు ఇక్కడే పని చేయకుండా ఇంట్లో పనులు చేసుకుంటూ ఖాళీ సమయంలో ఇక్కడ పని చేస్తూ ఉపాధి, డబ్బులు పొందుతున్నారు. దీంతో కష్టాల్లో కొంతవరకు గట్టు ఎక్కుతున్నాయి

# ప్రైవేటీకరణ దిశగా విశాఖ స్టీల్ ప్లాంట్

విశాఖపట్టణం, డిసెంబర్ 26,కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్-ఆర్ఐఎన్ఎల్)ను ప్రైవేటీకరణ చేసేందుకు మొగ్గ చూపుతోంది. ఇప్పటికే కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడంతో చర్యలకు పూనుకుంటుంది.

అందులో భాగంగానే స్టీల్‌ప్లాంట్‌లోని ఒక్కో భాగం ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధపడింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోని వంద శాతం పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి కేంద్ర ప్రకటన వెలువడిన తరువాత ఒక్కొక్క చర్యలు చేపట్టింది.ఇప్పటికే దాదాపు 2,000 మంది ఉద్యోగులను ఛత్తీస్‌గడ్‌లోని నాగర్‌నర్ స్టీల్‌ప్లాంట్‌కు పంపడానికి సిద్ధపడింది. అలాగే 4,200 మంది స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్‌ను తొలగించేందుకు వారికి ఎంట్రీ, ఎగ్జిట్ పాస్‌లను ఇవ్వకుండా కుట్రలు చేసింది. కార్మికులు పోరాటంతో యాజమాన్యం వెనక్కి తగ్గింది. అలాగే బ్లాస్ ఫర్నేస్‌ను నిలిపివేసింది.

ఆక్సిజన్ ప్లాంట్‌ను నిలిపివేసింది. మళ్లీ కార్మికుల ఆందోళనతో వెనక్కి తగ్గింది. ఇలాంటి కుట్రలతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిపై ప్రభావం చూపే విధంగా యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వం చర్యలకు పూనుకున్నాయి.తాజాగా స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఒక యూనిట్‌ను ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేసింది. స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఫైర్ స్టేషన్ నడిపే బాధ్యతను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి వైజాగ్ స్టీల్ యాజమాన్యం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ (ఈవోఐ)కు దరఖాస్తులు ఆహ్వానించింది. స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఆర్ఎంహెచ్‌పీ, సింటర్ ప్లాంట్, కోక్ ఓవెన్స్, స్టీల్‌మెల్ట్ షాప్, బ్లాస్ట్‌ఫర్నేస్, రోలింగ్ మిల్స్, ఎయిర్ సెపరేషన్ ప్లాంట్, సీఆర్ఎంపీ, థర్మల్ పవర్ ప్లాంట్, ఎల్‌పీజీ స్టోరేజ్ ట్యాంక్‌లు, వాటర్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, గ్యాస్ హోల్డర్లు, ఎనర్జీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, స్టీల్‌ప్లాంట్‌లోని ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ తదితర కీలకమైన విభాగాల్లో ఫైర్ స్టేషన్ సేవలు అందిస్తుంది.అదే విధంగా అడ్మినిస్ట్రేషన్ భవనం, హాస్పిటాలిటీ సర్వీసెస్, హిల్‌టాప్ గెస్ట్‌హౌస్, ఎల్ అండ్ డీసీ, టౌన్‌షిప్, పాఠశాలలు, బ్యాంకులు, పోస్టాఫీస్, పబ్లిక్ బిల్డింగ్‌లలో జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటుంది. ఇప్పుడు ఆయా కీలక విభాగాల్లో అగ్నిమాపక సేవలు అందించడానికి, ఆయా ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించాలని నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ ఫైర్ స్టేషన్‌ను వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోని సీఐఎస్ఎఫ్ నిర్వహిస్తోంది. 40 ఏళ్లగా సేవలందిస్తున్న సీఐఎస్ఎఫ్‌ను తొలగించి, ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థను ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య అని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ విమర్శించారు. యాజమన్యం విడుదల చేసిన నోటిఫికేషన్ దారుణమైనదని పేర్కొన్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కానివ్వమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేశారు.

కానీ ఇప్పుడు ఒక్కొక్కటి ప్రైవేట్ పరం అవుతుంటే కనీసం స్పందించటం లేదు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కానీ ఆయన కూడా మౌనం దాల్చడంపై స్టీల్‌ప్లాంట్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక ఎంపీ భరత్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై స్పందించటం లేదు. అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు కోరిన కె.రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి అయిన తరువాత, స్టీల్‌ప్లాంట్ గురించి కనీసం పట్టించుకోవడం లేదని కార్మికులు విమర్శిస్తున్నారు.

# వారసుడి కోసం బొత్స ప్రయత్నాలు...

విజయనగరం, డిసెంబర్ 26,బొత్స సత్యనారాయణ .. ప్రస్తుత రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు. 1999 నుండి 2024.. అంటే రెండున్నర దశాబ్దాల నుండి ఉమ్మడి విజయనగరం జిల్లా రాజకీయాలను ప్రభావితం చేస్తున్న నేత . రాజకీయంగా కాంగ్రెస్‌లో పుట్టి ప్రస్తుతం వైసీపీలో కూడా చక్రం తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో జగన్‌కు దక్కని హోదాను దక్కించుకున్నారంటే బొత్స రాజకీయ చాతుర్యం అర్థం అవుతుంది. 1999లో బొబ్బిలి ఎంపీగా కాంగ్రెస్‌లో తన ప్రస్థానం మొదలుపట్టిన బొత్స విజయనగరం జిల్లాలో కాంగ్రెస్ పెద్ద దిక్కుగా మారడమే కాదు.. రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పే స్థాయికి ఎదిగారు.అంతే కాదు భార్య బొత్స ఝాన్సీ నుండి తమ్ముళ్ళు , మేనల్లుడు అందరినీ రాజకీయాల్లోకి తీసుకువచ్చి నచ్చిన పదవులను కట్టబెట్టేలా అటు రాజశేఖర్ రెడ్డి దగ్గర నుంచి జగన్ వరకు తనదైన స్టైల్లో ఒప్పించారు . లిక్కర్ కింగ్ , వోక్స్ వేగన్ , భూ మాఫియా , ఉద్యోగాల అమ్మకం అంటూ ఎన్ని అవినీతి ఆరోపణలొచ్చినా వాటితో తనకేం సంబంధం లేదన్నట్లు తనదైన స్టైల్లో రాజకీయం చేస్తుంటారాయన . ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఒకానొక దశలో టీడీపీ నేత అశోక్ గజపతిరాజును మించి రాజకీయం చేశారనడంలో ఎలాంటి సందేహం లేధు . కాపు నాయకుడిగా కాంగ్రెస్ హయాంలో తనదైన మార్క్ వేసుకున్నారు.వైసీపీలో జాయిన్ అయిన తరువాత మాత్రం సత్తిబాబు ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వచ్చింది . వైఎస్ దగ్గర ఉన్న పవర్ జగన్ వద్ద సంపాదించలేక పోయారంటారు రాజకీయ విశ్లేషకులు . సత్తిబాబు లాంటి సీనియర్‌ను పక్కనబెట్టి విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి లాంటి వాళ్ళకి ఉత్తరాంధ్ర పార్టీ బాధ్యతలను అప్పజెప్పడం 2024 లో వైసీపీకి పెద్ద మైనస్‌గా మారిందంటారు . ఆఖరికి సత్తిబాబు సతీమణి ఝాన్సీని విశాఖ ఎంపీ స్థానంలో బలవంతంగా బరిలోకి దింపిన వైసీపీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.ఆ తరువాత విశాఖ నుండి బొత్సను ఎమ్మెల్సీ చేయడం, శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఎన్నుకోవడం లాంటివి చకచకా జరిగిపోయాయి. అయితే ఇపుడు ఇదే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూస్తున్నారట సత్తిబాబు . అసలే రాజకీయాల్లో అవకాశాల్ని అందిపుచ్చుకోవడంలో ఘనపాటిగా పేరున్న సత్తిబాబు ఫుల్ ఫ్యామిలీ ప్యాక్ తో రెండు జిల్లాలో బరిలోకి దిగాలని చూస్తున్నారట . దానికి తగ్గ గ్రౌండ్ వర్క్ అపుడే స్టార్ట్ చేశారనే వార్తలు కూడా గుప్పుమంటున్నాయి.నిజానికి గత ఎన్నికల్లో ఆయన పక్కకి తప్పుకొని తనయుడు సందీప్‌ని చీపురుపల్లి నుండి బరిలోకి దించాలని యత్నించారు . వాని జగన్ ససేమిరా అనడంతో మరోసారి బొత్స బరిలో దిగారు . విశాఖ ఎంపీగా ఆయన భార్య ఝాన్సీ , విజయనగరం జిల్లాలో సోదరులు బద్దుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్యలతో పాటు తాను కూడా ఘోర పరాజయం చవిచూశారు . అయితే ఈసారి ఎలా అయినా కొడుకు సందీప్‌తో రంగ ప్రవేశం చేయించి తాను విశాఖ నుండి రాజకీయాలు చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారట. ఆ రెండు జిల్లాలు తన కనుసన్నల్లో ఉండేట్లుగా ప్లాన్ చేస్తున్నారట . అందుకే సొంత జిల్లా విజయనగరానికి చుట్టం చూపుకి వచ్చిపోతూ ఫోకస్ అంతా వైజాగ్‌పై పెడుతున్నారంట.కిమిడి ఫ్యామిలీకి పోటీగా ఇప్పటినుండే చీపురుపల్లి నియోజకవర్గ బాధ్యతలు పూర్తిగా కొడుకు సందీప్‌కి అప్పగించే యోచనలో ఉన్నారట . గతంలో మేనల్లుడు చిన్న శ్రీను ఈ నియోజకవర్గానికి బొత్సకి బదులుగా గార్డియన్‌గా ఉండేవారు . విజయనగరం జడ్పీ చైర్మన్ అయిన చిన్నశ్రీను ఇప్పుడు సొంత లెక్కలతో బొత్సకు దూరం జరిగారు. ఆ క్రమంలో చీపురుపల్లి బాధ్యతలు సందీప్ కి అప్పగించేసి ఇప్పటి నుండే 2029 ఎన్నికలకు సిద్ధమయ్యేలా ప్రిపేర్ చేస్తున్నారట . సందీప్‌కి చెందిన ధీరా ఫౌండేషన్ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమలు చేస్తున్నప్పటికీ , ఆయన మాత్రం ప్రస్తుతానికి సమయం కేటాయించడం లేదు.ఇక నుండి అలా కాకుండా నియోజకవర్గంపై ఫోకస్ చేయాలని తనయుడుకి సూచిస్తున్నారట బొత్స. ముఖ్యంగా విశాఖ ఆర్థిక రాజధానిగా దినదినాభివృద్ధి చెందడం, తన వ్యాపారాలన్నీ ఎక్కువగా ఇక్కడే ఉండడం , అక్కడ వైసీపీకి సరైన నాయకుడు కూడా లేకపోవడాన్ని అదనుగా చేసుకుంటున్న బొత్స విశాఖలో జెండా పాతడానికి గ్రౌండ్‌వర్క్ చేసుకుంటున్నారంట .

# ఏజెన్సీ ప్రాంతాలపై పవన్ ఫోకస్

విశాఖపట్టణం, డిసెంబర్ 26, పవన్ కళ్యాణ్ 2014 ఎన్నికలకు ముందు జనసేనను స్థాపించినప్పుడు ఈ పార్టీ ఉంటుందా.. ప్రజారాజ్యం పార్టీలో లాగా కాలగర్భంలో కలిసిపోతుందా? అనే అనుమానాలు చాలామందిలో తలెత్తాయి. కానీ జనసేనానిని రాజకీయాల్లో తన బలమేంటో చూపించుకోవడానికి ఎన్నో ఒడిదుడుకులు చవి చూశారు. జనసేన పార్టీ స్థాపించినప్పుడు టీడీపీ, బీజేపీ కూటమికి 2014 ఎన్నికల్లో మద్దతు ఇచ్చి పోటీ చేయకుండా ప్రభుత్వ ఏర్పాట్లులో కీలకంగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి దారుణంగా దెబ్బతిని, ఒంటరిపోరుకు తన బలం సరిపోదని అర్థం చేసుకున్నారు. 2024 ఎన్నికలకు ముందు కూటమి ఏర్పాటుకు తానే ముందుండి చొరవ తీసుకున్నారు. టీడీపీ, బీజేపీలతో పొత్తు సెట్ చేయడమే కాదు 151 యొక్క సీట్లతో గెలిచామన్నా వైసీపీ గర్వాన్ని అణచివేశారు .. 2024 ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రైట్ రేట్ సాధించిన జనసేన అధినేత ఇప్పుడు డిప్యూటీ సీఎం గా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఎన్నికల సమయంలో తానిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే పనిలో పడ్డారు .. పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని అత్యంత మారుమూల ప్రాంతాల్లో పవన్ కళ్యాణ్ పర్యటించి .. ఆదివాసీలను ప్రయాణ కష్టాల నుంచి బయట పడేయడానికి రోడ్లకు శంకుస్థాపన చేశారు. గిరిజనులకు డోలీల్లో ప్రయాణించే కష్టాలను తీరుస్తానని ప్రకటించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏజెన్సీ ప్రాంతాల్లో జోరు వానలో సైతం పర్యటించడం, స్వయంగా నడుస్తూ బురదలో కొండలు ఎక్కడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. ఇంతవరకు ఎన్నికల సమయంలో తప్ప గెలిచిన తరువాత ఏ ఒక్క నాయకుడు ఆ గిరి శిఖర గ్రామల వైపు కన్నెత్తి చూడలేదంటే అతిశయోక్తి కాదు. కానీ పవన్ కళ్యాణ్ దానికి బ్రేక్ చేశారు. తన మార్క్ చూపించే ప్రయత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలలో పవన్ మరోసారి చర్చనీయాంశమయ్యారు. నిజానికి పవన్ పర్యటించిన ఆయా గ్రామాలు రాజకీయంగా అప్పుడు కాంగ్రెస్‌కు, ఇపుడు వైసీపీకి కంచుకోటలు. 2024 ముందు ఎన్నికల ఫలితాలు కూడా అదే స్పష్టం చేశాయి. అరకు, పాడేరు, పాలకొండ, కురుపాం, పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాలలో 2014, 2019 ఫలితాలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది . ఆయా సెగ్మెంట్లలో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. అంతెందుకు కూటమి ప్రభంజనంలో కూడా అరకు ఎంపి , అరకు, పాడేరు ఎమ్మెల్యే సీట్లు కూడా వైసీపీనే గెలుచుకుంది. మిగిలిన నియోజకవర్గాలలో కూటమి గెలిచినప్పటికీ గిరిజనం మాత్రం వైసీపీనే విశ్వసిస్తారు అనడంలో ఎలాంటి సందేహం లేదన్నది చరిత్ర చెప్తున్న వాస్తవం. గబ్బర్ సింగ్ అభివృద్ధి మంత్రంతో గిరిజన తండాల్లో అడుగుపెట్టాడు.. పవన్ కళ్యాణ్ సాదా సీదాగా పర్యటిస్తే ఏముంది. ముందు మన లెక్క ఎంటో చూపిస్తే తరువాత ఓట్ల లెక్క తేల్చవచ్చు అనే ధోరణిలో ఉన్నారట జనసేనాని .. అందుకే ఏళ్ల కొద్ది పాతుకుపోయిన డోలీ మోతలకు చెక్ పెట్టాలని ప్లాన్ చేశారట . అభివృద్ధి మంత్రంతో గిరిజన మనసులను గెలవాలనే పట్టుదలతో ఉన్నారంట ఆయన.. రెండు నెలలకు ఒకసారి మూడు రోజులు గిరిజన గ్రామాల్లో మకాం అంటూ చేసిన ప్రకటన కూడా వారితో మమేకమవ్వడానికేనంట. మన మనిషి అని వారి చేతే అనిపించుకునేలా భవిష్యత్ ప్రణాళికలు రచిస్తున్నారట జనసేనాని. అల్లూరి సీతారామరాజుజిల్లాలో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. డిప్యూటీ సీఎం ప్రసంగిస్తుండగా అభిమానులు ఉత్సాహంతో ఉరకలేశారు. సీఎం సీఎం అంటూ పలుమార్లు నినాదాలు చేశారు. పవన్ కళ్యాణ్ పట్ల తమ అభిమానం చాటుకున్నారు. వెంటనే పవన్ కళ్యాణ్ అభిమానులను వారించారు. అలా చేయవద్దని తానే ఇలా చేయిస్తున్నానని అనుకుని అవకాశం ఉందని, ఏపీకి ఎంతో అనుభవం కలిగిన సీఎం చంద్రబాబు నాయుడు ఉన్నారని ఆయనను మనమందరం గౌరవించాలంటూ తన రాజకీయ పరిణతి ప్రదర్శించారు. ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి అడగ్గానే 40 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు.. సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలపడం విశేషం. ఏజన్సీ ప్రాంతాల్లో పవన్ పర్యటన, రెండు, మూడు నెలలకు ఒక సారి అక్కడకి వస్తానని ప్రకటించడం, పొత్తు ధర్మన్ని గౌరవిస్తూ మాట్లాడం వెనుక ఆయనకు స్పష్టమైన రాజకీయ వ్యూహం ఉన్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి మన్యం, అల్లూరి జిల్లాలలో జనసేనను వైసీపీ ప్లేస్‌లో రీప్లేస్ చేయాలన్నదే జనసేనాని స్కెచ్ అంటున్నారు. ఎలాగో పదేళ్ళు కూటమే అధికారంలో ఉంటుందని పవన్ నమ్మకంతో ఉన్నారు. ఆ క్రమంలో గిరిజన ప్రాంతాలలో జనసేన ఎక్కువ సీట్లు అడగడానికి ఆస్కారం ఉంటుందనే ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారంట. పవన్ వ్యూహాలు పవన్‌కి ఉండవచ్చు.. మరి ఆయా ప్రాంతాల్లో ఆకట్టుకొనే నాయకులెక్కడ? అంటే ప్రస్తుతానికి సమాధానం కనిపించడం లేదు. ఇప్పటికీ ఆ నియోజకవర్గాలలో చెప్పుకోదగిన నాయకుడు కనిపించడం లేదు.

తాజాగా మన్యం జిల్లాల్లో పవన్ పర్యటనలో అందరూ విజయనగరం నాయకులే దర్శనమిచ్చారు. తప్ప మన్యం జిల్లాకి చెందిన నాయకులు పెద్దగా కనిపించలేదు ? చూడాలి మరి గిరిజనం మైండ్ సెట్ మార్చే పనిలో పడిన జనసేనాని.. దాంతో పాటు నాయకులను ఎలా తయారు చేస్తారో?

# నిర్వీర్యమౌతున్న గ్రామీణ ఉపాధి పథకం

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమై 18 సంవత్సరాలు పూర్తి అయినా, గ్రామీణ పేదలకు పథకంలో పేర్కొన్న విధంగా పనులు కల్పించడంలో విఫలమైంది. గ్రామీణ పేదలకు సంవత్సరానికి 100 రోజులు పని కల్పించాల్సిన ఈ పథకం దినదిన గండం మారింది. 2005 ఆగస్టు 23న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంట్ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండమీదపల్లి గ్రామంలో 2006 ఫిబ్రవరి 2 ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రారంభించారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 742 జిల్లాలు, 7,204 మండలాలు, 2,69,121 గ్రామ పంచాయతీల్లో ఈ పథకం అమల్లో ఉంది. ఆర్భాటంగా ప్రారంభించిన ఈ పథకం నిర్వీర్యమవుతున్నది. దేశ వ్యాప్తంగా ఒక్క పని దినం కూడా నమోదు కాని పంచాయితీలు 13,467 ఉన్నాయంటే ఉపాధి హామీ పథకం అమలు ఎంత దారుణంగా ఉందో తెలుస్తుంది. ఉపాధి హామీ పథకం పనులకు ఇచ్చే వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంది. వేతనాల పెంపుదల నామమాత్రమే. గత సంవత్సరంతో పోలిస్తే గోవాలో 10.56,% కర్ణాటకలో 10.40% వేతనం పెరగగా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 3% మాత్రమే పెరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో 10.29% పెరుగుదల ఉంది. 2923-24లో సగటు దినసరి వేతనం 261 రూపాయలు. నేడు పెంచిన కూలితో 289 రూపాయలుగా ఉంది. వ్యవసాయ పనులకు 4నుండి 5 వందల రూపాయల దాకా రోజు కూలీ ఉంది. దీన్ని గమనిస్తే ఉపాధి కూలీలు ఎలా దోపిడీకి గురవుతున్నది అర్థమవుతున్నది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పోలిస్తే, ఉపాధి కూలీలకు పెరిగిన వేతనం నామమాత్రమే. ఉపాధి పనులకు లభించే కూలీ, కూలీల కుటుంబ పోషణకు సరిపోక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. 2020-21లో రూ. లక్షా 9 వేల కోట్లు కేటాయిస్తే, 2022- 2023లో రూ. 73 వేల కోట్లకు నిధుల కేటాయింపు తగ్గింది. 2024 -25 బడ్జెట్‌లో 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. 2021లో వేతన కూలీ 255 రూపాయలు ఉంటే, నేడు 305 రూపాయలుగా ఉంది. పెరిగిన వేతనం ప్రకారం తాజా బడ్జెట్‌లో రూ. లక్షా 30 వేల కోట్లు కేటాయించాలి. ఉపాధి కోల్పోయిన కుటుంబాలు. బడ్జెట్ కేటాయింపులు తగ్గటంతో ఉపాధి పని దినాలు కూడా తగ్గాయి. 2020- 21లో ఉపాధి పథకం కింద పని చేసే కుటుంబాలు 7 కోట్ల 55 లక్షల ఉంటే, 2023లో 4 కోట్ల 68 లక్షలకు తగ్గింది. అంటే 2 కోట్ల 87 లక్షల కుటుంబాలు ఉపాధి పనులకు దూరమయ్యారు. 2020- 21లో సగటు కుటుంబానికి 52 రోజులు పని కల్పిస్తే, నేడు 47 రోజులకు పడిపోయింది. వంద రోజులు పని చేసిన కుటుంబాలు 71,97,090 ఉంటే నేడు 44,97,113 గా ఉన్నాయి. ఉపాధి హామీ పథకం గురించి నియమించిన పార్లమెంటరీ స్థాయి కమిటీ, వ్యవసాయ కూలీల వేతనాలకు దీటుగా ఉపాధి కూలీల వేతనాలు ఉండాలని ప్రభుత్వానికి సూచించింది. అలాగే పురుషులతో సమానంగా స్త్రీలకు వేతనం ఇవ్వాలని చెప్పింది. వ్యవసాయ కూలీల కనీస వేతనం 375 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఉపాధి పథకం వేతనాల్లో రాష్ట్రాల మధ్య భారీ వ్యత్యాసాన్ని పార్లమెంటరీ ప్యానల్ ఆక్షేపించింది. దేశ వ్యాప్తంగా ఉపాధి వేతనాలు ఒకే విధంగా చెల్లించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వివిధ రాష్ట్రాల్లో ఉపాధి వేతనాలు 204 నుండి 318 రూపాయల మధ్య ఉన్నాయని తెలిపింది. తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురికావటమే కాకుండా, ఆ వేతనాన్ని కూడా కూలీలు పొందలేకపోతున్నారు. కూలీలకు ఇవ్వాల్సిన వేల కోట్ల రూపాయలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బకాయిలు పెడుతున్నాయి. 2023 జనవరి నాటికి కేంద్ర ప్రభుత్వం కూలీలకు 13 వేల కోట్ల రూపాయలు బకాయిపడిందని పార్లమెంటరీ ప్యానల్ తెలియచేసింది. 2024 ఏప్రిల్ నాటికి రూ. 20,751 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని బకాయిలపై ప్యానల్ ప్రశ్నలు వేసింది. కూలీల వేతనాలు పెంచటానికి ఒక యంత్రాంగాన్ని రూపొందించాలని గ్రామీణాభివృద్ధి శాఖ (డిఒఆర్‌డి)ని కోరింది. ఎపిలో మూడు నెలలుగా వేతనాలు ఇవ్వని ఫలితంగా కూలీలకు 2,300 కోట్ల రూపాయల బకాయిలు ఉండగా, తెలంగాణలో రూ. 200 కోట్లు కూలీలకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి. స్వరాజ్ అభియాన్ అనే స్వచ్ఛంద సంస్థ దాఖలుచేసిన ప్రజాప్రయోజనాల వాజ్యంపై న్యాయస్థానం స్పందిస్తూ 'తీరుబడిగా వేతనాలు ఇస్తామంటే ఎలా కుదురుతుంది? కరువుసాయం చేయడమంటే ఏదో ముష్టి వేస్తున్నామన్న భావన, ఉండటం మంచి పద్ధతి కాదు' అని వ్యాఖ్యానించింది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అవినీతికి నిలయంగా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల జేబులు నిండుతున్నాయి. కూలీల హాజరులో మోసాలు, కూలీలకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా తమ వద్దే ఉంచుకుని వడ్డీలకు ఇస్తున్న అధికారులు, కూలీల వేతనం తగ్గించి ఇవ్వటం, పనులు చేయకుండా, చేసినట్లు రికార్డులు సృష్టించటం వల్ల ఉపాధి పనుల్లో కోట్లాది రూపాయల అవినీతి జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి పథకం నిధులను వేరే వాటికి మళ్లించటం వల్ల కూడా అనేక అవకతవకలకు కారణంగా ఉంది. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి, అవకతవకల గురించిన అనేక మోసాలకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. ఎవరైనా ఉపాధి పనుల అవినీతి మోసాన్ని బహిర్గతం చేస్తే వారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. జార్ఖండ్‌లో ఉపాధి పథకం లో మోసాన్ని చూపించిన ఒక కార్యకర్త హత్య చేయబడ్డాడు. ఎన్‌జిఒలు నిర్వహిస్తున్న సామాజిక తనిఖీలపై అధికారుల బృందం రాజస్థాన్‌లో కేసులు వేశారు. తనిఖీలకు వ్యతిరేకంగా శక్తివంతమైన లాబీ ముఠాలు ఉన్నాయి. జనాభాలో 70 శాతం ప్రజలు, శ్రామిక శక్తి గ్రామీణ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. వ్యవసాయమే నేటికీ దేశానికి కీలకంగా ఉంది. పాలకుల విధానాల వల్ల ఉపాధి కోసం పట్టణాలకు వెళ్లిన శ్రామికులు కోవిడ్ కాలంలో ఉపాధిని కోల్పోయి తిరిగి గ్రామాలకు వచ్చారు. వారిని గ్రామాలు ఆదరించాయి. వారికి పని కావాలి. అందుకు వ్యవసాయ పనులతో పాటు అదనంగా గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించినప్పుడే వారికి ఉపాధి లభిస్తుంది. సేద్యపు భూమి కొద్ది మంది భూ కామందుల చేతుల్లో బందీగా ఉంది. వారి బంధనాల నుండి భూమిని విముక్తి చేసి పేదలకు భూ పంపిణీ జరిగినప్పుడే ఉపాధి సమస్య పరిష్కారంతో పాటు వలసల నివారణ జరుగుతుంది. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం భూములు పంచదు. ప్రజలే పోరాడి సాధించుకోవాలి. అందుకోసం పోరాడుతూనే, గ్రామీణ ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని, రోజు కూలీ 500 రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలి.

# జీతం రూ. 13 వేలు,,,, 21.59 కోట్లు మోసం

ముంబై, డిసెంబర్ 26, (న్యూస్ పల్స్) సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ.. భారీ అవినీతి చేసి దొరికిపోతూ ఉంటారు. అయితే కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కాకపోయినా.. ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు ఉద్యోగాలు చేస్తూనే భారీగా సంపాదించేవారు ఉంటారు. అందుకే చాలా కాంట్రాక్ట్ ఉద్యోగాలను లక్షలు పోసి కొనుగోలు చేసి దక్కించుకునేవారిని మనం చూస్తూనే ఉన్నాం. అయితే అలాంటి ఒక చిన్న కాంట్రాక్ట్ ఉద్యోగి.. ఏకంగా రూ.21 కోట్ల అవినీతి చేసి దొరికిపోయాడు. అయితే అతడి జీతం కేవలం రూ.13 వేలు కాగా.. అక్రమంగా కోట్లు కూడబెట్టాడు. పైగా సంపాదించిన అవినీతి సొమ్ముతో జల్సాలు చేయడమే కాకుండా.. తన లవర్‌కు కూడా కోట్లు ఖర్చు పెట్టి భారీగా బహుమతులు ఇచ్చాడు. సంపాదించేది వేలల్లో ఖర్చు పెట్టేది కోట్లల్లో అయ్యేసరికి.. అందరికీ అనుమానం వచ్చింది. అసలు అతడి సంగతేంటా అని ఆరా తీస్తే.. బాగోతం బయటపడింది. మహారాష్ట్రలో జరిగిన ఈ వ్యవహారం ఇప్పుడు తీవ్ర సంచలనం రేపుతోంది. మహారాష్ట్రలో ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి అవినీతి బాగోతం బయటికి రావడంతో అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. హర్ష్ కుమార్ క్షీరసాగర్ అనే వ్యక్తి.. డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా.. రూ.13 వేలకు చేరాడు. అయితే అక్కడ ఉన్న లొసుగులను పక్కాగా అర్థం చేసుకున్న హర్ష్ కుమార్ క్షీరసాగర్ తనకు తెలిసిన మరో వ్యక్తితో కలిసి అక్రమ దందా మొదలుపెట్టాడు. ఎవరికీ దొరక్కపోవడంతో.. ప్రభుత్వం నుంచి ఏకంగా రూ. 21.59 కోట్లు మోసం చేశారు. వీరిద్దరూ కిలిసి ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా ఛత్రపతి శంభాజీనగర్‌లోని డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఈ డబ్బును స్వాహా చేశారు. అయితే ఈ దొంగిలించిన సొమ్ముతో నిందితుల్లో ఒకరు తన ప్రియురాలి కోసం ఛత్రపతి శంభాజీ నగర్ ఎయిర్‌పోర్టుకు ఎదురుగా ఉండే అత్యంత లగ్జరీ అపార్ట్‌మెంట్లో 4 ఃఊఖ ఫ్లాట్‌ను కొనుగోలు చేశారు. అంతేకాకుండా బీఎండబ్ల్యూ కారు, బీఎండబ్ల్యూ బైక్ కొన్నారు. ఇక తన లవర్ కోసం నగరంలోని ఒక నగల వ్యాపారి నుంచి వజ్రాలు పొదిగిన గాజులను కూడా కొని గిఫ్ట్ కింద ఇచ్చేశాడు. ఇక ఈ అవినీతితో ప్రమేయం ఉన్న మరో మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగి యశోదా శెట్టి భర్త బీకే జీవన్ రూ. 35 లక్షల విలువ చేసే ఒక ఎస్‌యూవీ కారును కూడా కొనుగోలు చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. ప్రస్తుతం ప్రధాన నిందితుడు హర్ష్ కుమార్ క్షీరసాగర్ తన కారు తీసుకుని పరారీలో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ప్రభుత్వ నిధుల కోసం ఇండియన్ బ్యాంక్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ పేరుతో ఓపెన్ చేసిన అకౌంట్ నుంచి నిందితులు ఈ కుంభకోణానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. అయితే ఆ అకౌంట్ నుంచి డబ్బులు తీయాలంటే డిప్యూటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సంతకం అవసరం కాగా.. అయితే కాంప్లెక్స్‌లోని కాంట్రాక్టు ఉద్యోగులైన హర్ష్‌కుమార్ క్షీరసాగర్, యశోదా శెట్టి, ఆమె భర్త బీకే జీవన్‌లు ఇండియన్ బ్యాంకుకు ఇచ్చే పత్రాలను ఫోర్జరీ చేశారు. ఇక ఆ ఫేక్ డాక్యుమెంట్స్‌ను ఉపయోగించి ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను యాక్టివేట్ చేసి.. ఆ అకౌంట్ నుంచి తమ అకౌంట్లలోకి కోట్లాది రూపాయల నిధులను ట్రాన్స్‌ఫర్ చేసినట్లు వెల్లడైంది. డిపార్ట్‌మెంటల్ డిప్యూటీ డైరెక్టర్ 6 నెలల తర్వాత ఈ కుంభకోణాన్ని గుర్తించడం గమనార్హం. దీనికితోడు వీరిద్దరూ కాంట్రాక్ట్ ఉద్యోగులు అయినా.. వారి జీవన విధానం, కార్లు, బైక్‌లు, ఫ్లాట్‌ల విషయం తెలిసి.. వారిపైనా మొదట అనుమానం రాగా.. విచారణలో వాళ్లే నిందితులు అని తేలింది.

# సీసీ కెమెరాల మధ్యే ఇంటర్ ప్రాక్టికల్స్

హైదరాబాద్, డిసెంబర్ 26, తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 15 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. అయితే ఈసారి ఇంటర్ ప్రాక్టికల్స్ సీసీ కెమెరాల నిఘా నీడలో నిర్వహించాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఇప్పటివరకు విద్యార్థులకు వచ్చిన మార్కులను ఇంటర్ బోర్డు పోర్టల్‌లో నమోదుచేసేటప్పుడు మాత్రమే సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగేది. కానీ ఈసారి ప్రాక్టికల్స్ నిర్వహించే సుమారు 900 ల్యాబ్‌లలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో చాలా ప్రైవేటు, కార్పొరేటు కాలేజీలు ప్రాక్టికల్స్ చేయించకుండానే అధిక శాతం మంది విద్యార్థులకు పూర్తి మార్కులు ఇస్తున్నాయి. ఈ విషయాలు బయటకు రాకుండా ఆయా కాలేజీల యాజమాన్యాలు అధికారులను ప్రలోభపెట్టి మచ్చిక చేసుకుంటున్నారనే ఆరోపణలు సైతం వస్తున్నాయి. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు ఇంటర్ బోర్డు సీసీ కెమెరాల నీడలో ప్రాక్టికల్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. అలాగే ఇంటర్ పరీక్షల నిర్వహణలో కూడా పలుమార్పులు చేయనున్నారు. ఈసారి కొత్తగా ప్రశ్నపత్రాలపై క్యూఆర్ కోడ్‌తోపాటు సీరియల్ నంబరును సైతం ముద్రించనున్నారు. ఒకవేళ ఏదైనా పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైతే ఆ సీరియల్ నంబరు ఆధారంగా వెంటనే ఏ పరీక్ష కేంద్రం నుంచి పేపర్ లీకైందో గుర్తించేందుకు వీలుగా క్యూఆర్ కోడ్‌లో వివరాలు పొందుపరచనున్నారు. అలాగే ప్రశ్నపత్రాలు తడవకుండా ఈసారి బండిళ్లను లోడెన్సిటీ పాలీఇథలిన్ (ఎల్‌డీపీఈ) బ్యాగుల్లో పంపించనున్నారు. ఒకవేళ వాటిని మధ్యలో విప్పితే మళ్లీ అతకవు. దీంతో లీకైనట్లు గుర్తించవచ్చు. గతంలో ఇంటర్ హాల్‌టికెట్లను వారం, పది రోజులు ముందుగా విడుదల చేసేవారు. ఈసారి 4 వారాల ముందుగా జారీ చేయనున్నారు. అంటే ఫిబ్రవరి తొలి వారంలోనే హాల్‌టికెట్లు జారీ చేసే అవకాశం ఉంది. ఈ మేరకు విద్యార్థుల మొబైల్ నంబర్లుకు మెజేస్ కూడా అందుతుంది. అందుకు విద్యార్థుల నుంచి రెండేసి ఫోన్ నంబర్లు తీసుకొని, రెండింటికీ మెసేజ్‌లు పంపనున్నారు. ఏదైనా సమస్య వస్తే విద్యార్థులు ఫోన్లు చేసేందుకు వీలుగా హాల్‌టికెట్లపై హైదరాబాద్ ఇంటర్‌బోర్డు కార్యాలయంలో ఉండే పరీక్షల కంట్రోలర్‌తోపాటు ఆయా జిల్లాల ఇంటర్ విద్యాధికారు (డీఐఈఓ)ల మొబైల్ నంబర్లు పంపించనున్నారు

# రేవంత్ దూకుడు ఎందుకో...

హైదరాబాద్, డిసెంబర్ 26, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కూల్ నుంచి వచ్చిన వారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలుగుదేశం పార్టీలోనే ఆయన శాసనసభ్యుడిగా ఎన్నికయ్యే ఛాన్స్ లభించింది. ఇప్పటికీ తన గురువు చంద్రబాబు అని రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి ఏ మాత్రం వెనుకాడరు. అలాగని రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టరనుకోండి. అది వేరే విషయం. అయితే చంద్రబాబు నుంచి రాజకీయాలను రేవంత్ రెడ్డి నేర్చుకోనట్లుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. టీడీపీ, కాంగ్రెస్ కార్యకర్తలే ఈ రకమైన కామెంట్స్ చేస్తున్నారు. చంద్రబాబు వద్ద రాజకీయ శిష్యరికం చేసిన వారైతే ఇలా వ్యవహరించరన్న వ్యాఖ్యలు నెట్టింట కనిపిస్తున్నాయి.... ఎందుకంటే చంద్రబాబు నాయుడు ప్రత్యర్థిని అరెస్ట్ చేయాలంటే ఎంతో ఆలోచిస్తారు. అన్ని రకాలుగా రాజకీయంగా అంచనాలు వేసుకుంటారు. ఓటు బ్యాంకు ఉన్న వారు, సామాజికవర్గం కోణంలోనూ చూసి ఆయన ఆచి తూచి ప్రతి అడుగు వేస్తారు. ఏపీలో వైసీపీ నేతలపై కేసులు నమోదు కావడం లేదని, జగన్ ను ఇంకాఅరెస్ట్ చేయలేదెందుకని అక్కడ టీడీపీ క్యాడర్ సోషల్ మీడియాలో చంద్రబాబును ప్రశ్నిస్తుంది. అయినా చంద్రబాబు తొణకరు. బెణకరు. చట్ట ప్రకారమే చర్యలు ఉంటాయని, తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరికలు మాత్రం జారీ చేస్తుంటారు. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు దాటుతున్నా అక్కడచిన్న స్థాయి నేతలు తప్ప పెద్దగా వైసీపీ నేతలు ఎవరూ అరెస్ట్ కాలేదు. కొడాలి నాని, వల్లభనేని వంశీ, జగన్ వంటి వారి విషయాల్లో మెతక వైఖరిని అవలంబిస్తున్నారని విమర్శలు సొంత పార్టీ నుంచి వినపడుతున్నా పెద్దగా పట్టించుకోరు చంద్రబాబు. కూల్ గా పనికానిచ్చేస్తారు. కానీ రేవంత్ రెడ్డి తెలంగాణాలో మాత్రం దూకుడుగా వెళుతున్నారన్న టాక్ వినపడుతుంది. ఎందుకంటే గతంలో ఎన్నడూ లేని విధంగా టాలీవుడ్ హీరోలను అరెస్ట్ చేయడంతో పాటు ప్రత్యర్థి పార్టీలపై కేసులను నమోదు చేయడంలో కూడా రేవంత్ రెడ్డి ముందుంటున్నారు. ఇప్పటికే అల్లు అర్జున్ ఎపిసోడ్ నడుస్తుంది. ఇంకా కొనసాగుతూనే ఉంది. దీంతో ఒక సామాజికవర్గంతో పాటు టాలీవుడ్ లో ప్రధానమైన వారంతా రేవంత్ రెడ్డికి వ్యతిరేకమయ్యే అవకాశముంది. ఇదే సమయంలో ఫార్ములా ఈ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేశారు. దీంతో కేటీఆర్ పై సానుభూతి వచ్చే అవకాశముందని చెబుతున్నారు. ఈ రెండు అంశాలు కీలకమైనవి.. సున్నితమైనవని.. జాగ్రత్తగా డీల్ చేసి తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేయాల్సిన రేవంత్ రెడ్డి స్పీడ్ గా వెళ్లి ప్రత్యర్థులకు అవకాశాన్ని అప్పగిస్తున్నారన్న వ్యాఖ్యలు కూడా గాంధీ భవన్ లో వినిపిస్తున్నాయి. మొత్తం మీద తన గురువు చంద్రబాబు పొలిటికల్ స్కూల్ నుంచి మాత్రం రేవంత్ రెడ్డి వచ్చినట్లు కనిపించడం లేదు. స్కూల్ ఒక్కటే అయినా సిలబస్ మాత్రం వేరుగానే ఉంది.

# నాగపూర్ టూ అమెరికా... వయా కెనడా

ముంబై, డిసెంబర్ 26, (న్యూస్ పల్స్) కెనడా నుంచి అమెరికాకు భారతీయుల అక్రమ రవాణాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ దృష్టి సారించింది. యువత డాలర్ డ్రీమ్స్‌ను క్యాష్ చేసుకునేందుకు ఏజెంట్ మాఫియా అక్రమ చొరబాట్లకు తెరలేపింది. కెనడా, అమెరికాలో విద్య, ఉద్యోగాల కోసం ప్రయత్నించేవారిని ట్రాప్ చేస్తున్న వైనాన్ని ఈడీ గుర్తించింది. ప్లేస్‌మెంట్స్ పేరిట మనీలాండిరింగ్‌తో భారీగా డబ్బులు దండుకున్నట్టు దర్యాప్తులో తేల్చింది. ఈ దందాకు తెరలేపిన కెనడాలోని కొన్ని కాలేజీలు, ఇండియన్ ఏజెన్సీలపై దర్యాప్తు చేపట్టారు ఈడీ అధికారులు. 2002లో కెనడా నుంచి అక్రమంగా అమెరికాకు తరలిస్తుండగా గుజరాత్‌కు చెందిన ఓ కుటుంబం చలిని తట్టుకోలేక చనిపోయారు. మానిటోబా ప్రావిన్స్‌లో జూ-కెనడా సరిహద్దులోని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ పరిధిలో 19 జనవరి 2022న, జగదీష్ పటేల్ (39), వైశాలి జగదీష్ పటేల్ (37), విహంగి జగదీష్ పటేల్ (11), మూడేళ్ల ధార్మిక్ జగదీష్ పటేల్ సరిహద్దుకు 12 కిలోమీటర్ల దూరంలో చనిపోయారు. ఈ ఘటన ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. ప్రధాన నిందితుడు భవేష్ పటేల్‌తోపాటు మరికొందరిపైనా మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసింది. కూపీలాగిన కొద్దీ ఇండియా టూ అమెరికా వయా కెనడా దళారుల అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. అమెరికాలో ప్లేస్‌మెంట్స్ పేరు చెప్పి బారత యువతను దగా చేస్తున్నాయి కొన్ని సంస్థలు. ముందుగా విద్యార్థులకు కెనడాలోని కాలేజీల్లో అడ్మిషన్లు ఇప్పిస్తుంటారు. కానీ కెనడాకు వెళ్లాక అక్కడి కాలేజీల్లో చదవకుండా.. ఫీజు రిటర్న్ తీసుకుంటున్నారు. కెనడా సరిహద్దు నుంచి వారిని అక్రమంగా అమెరికాకి పంపిస్తున్నారు. ఇందుకోసం ఒక్కో విద్యార్థి నుంచి దళారులు 60 లక్షలు వసూలు చేస్తున్నట్టు ఈడీ దర్యాప్తులో గుర్తించారు. ముంబయి, నాగ్‌పూర్ కేంద్రంగా ఇలాంటి దందా చేస్తున్న రెండు ఏజెన్సీలను ఈడీ అధికారులు గుట్టురట్టు చేశారు. ఏటా 35 వేల మందిని కెనాడా ద్వారా అమెరికాకు అక్రమంగా తరలిస్తున్నట్టు విచారణలో తేలింది. ఈ వ్యవహారం సహా మనీలాండరింగ్ డొంక కదిలిస్తున్నారు ఈడీ అధికారులు.

# ఆసరా పెంపు ఎప్పుడూ...

హైదరాబాద్, డిసెంబర్ 26,ఆ అవ్వ అడుగుతంది.. పింఛన్ పెంపు ఇంకెప్పుడని. మూడు చక్రాల అన్న ధీనంగా చూస్తున్నడు.. నెలానెలా వచ్చే 'ఆసరా' పెంపు కోసం. బీడీలు చుట్టే సోదరి నిరీక్షిస్తోంది.. హస్తం పార్టీ హామీ నెరవేరేదెప్పుడో అని.. ఇక నిరుపేద బతుకులు గూడు కోసం ఏడాదిగా నిరీక్షిస్తున్నారు. వీళ్లే కాదు.. రూ.2,500 నగదు తమకెప్పుడిస్తరని ఆడపడుచులు ఊరూరా ఎదురుచూస్తున్నారు. వీరంతా రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీ అమలు కోసం పడిగాపులు కాస్తున్న వారే..కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. ఎన్నికల ముందు ఆ పార్టీ ఊరూరా ప్రచారం చేపట్టింది. అధిష్టానంను రప్పించి హామీలను గుప్పించింది. స్వయంగా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ఆరు గ్యారెంటీలకు తమ హామీ అంటూ అభయం అందించారు. పవర్‌లోకి రాగానే మహాలక్ష్మి, రైతు భరోసా, యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత అందిస్తామన్నారు. రాష్ట్ర నేతలు సైతం ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు అందిస్తూ ఓట్లను అభ్యర్థించారు. గత ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తో, హస్తం పార్టీ ఇస్తున్న హామీలను నమ్మో జనం మూడు రంగులకు జై కొట్టారు. రేవంత్ సర్కారు కొలువు తీరింది. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చింది. మిగతా హామీలు కూడా త్వరగానే నెరవేరుతాయని అంతా భావించారు. అయితే ఏడాది కాలంలో రైతు రుణమాఫీ, రూ.500లకు సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ వంటివి మాత్రమే అమల్లోకి వచ్చాయి. మెజార్టీ లబ్ధిదారులు ఉండే ఆసరా పింఛన్ పెంపు, నిరుద్యోగ భృతి, ఆడపడుచులకు ఆర్థిక సాయం వంటివి ఇంకా షురూ కాలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ప్రస్తుతం నడుస్తోంది. అయితే సొంత జాగా ఉన్న వారికే తొలిప్రాధాన్యం అంటూ సర్కారు పేర్కొంటున్న నేపథ్యంలో స్థలం లేని నిరుపేదలకు నిరీక్షణే మిగలనుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అన్నదాతలు చాలా మంది రుణమాఫీ కాక సర్కారుపై విమర్శలు గుప్పిస్తుండగా.. రైతు భరోసా ఇంకెప్పుడో అంటూ మిగతా వారు నిట్టూరుస్తున్నారు.ఇక సర్కారు నుంచి వినిపించే మాట మరో రకంగా ఉంది. ఆరు..నూరైనా అన్ని హామీలు నెరవేనుస్తామంటోంది. తమది 'గరీబీ హఠావో నినాదం' ఇచ్చిన పార్టీ అని చెబుతోంది. సంక్షేమం, అభివృద్ధి తమకు రెండు కళ్లు అంటూ పేర్కొంటోంది. గత సర్కారు చేసిన ఆరు లక్షల కోట్ల అప్పుల వల్లే ఆలస్యమవుతోంది అంటోంది. నిండుకున్న ఖజానా నిత్యం కనిపిస్తున్నా అప్పులకు వడ్డీలు కడుతూనే ఒక్కో హామీని ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తున్నామని స్పష్టం చేస్తోంది. ఈ 'ఇందిరమ్మ రాజ్యం'లో ప్రతీ నిరుపేద మోములో చిరునవ్వు చూడడమే తమ లక్ష్యమంటోంది. అయితే ఓ వైపు అప్పులు.. మరో వైపు హామీలు.. ఇది రేవంత్ సర్కారు ముందున్న ప్రధాన సవాళ్లు. రానున్న రోజుల్లో వీటిని ఏవిధంగా సమతూకం పాటిస్తూ ముందుకు తీసుకెళతారన్నది సర్వత్రా ఆసక్తికర అంశం

# రెడీ అవుతున్న హైడ్రా యాప్

హైదరాబాద్, డిసెంబర 26, చెరువులు, కుంటలను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై గత కొన్ని నెలలుగా హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. హైదరాబాద్ నగరంలో చెరువుల ఆక్రమణ, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు తొలగించేందుకు ఏర్పాటైన హైడ్రా.. భవిష్యత్తు తరాలకు ఓ మంచి నగరాన్ని అందించాలన్న సంకల్పంతో ఏర్పాటైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. సరైన ప్రణాళికతో నిర్మాన అనుమతితో సంబంధం లేకుండా ముందుకు సాగుతున్నారు. ఇప్పటివరకు 27 ప్రాంతాల్లో కూల్చివేతలు చేపట్టి సంచలనం సృష్టించిన రంగనాథ్.. పలు జిల్లాల్లోనూ హైడ్రా ఏర్పాటు చేయాలనే అభ్యర్థనపై ఆయన స్పష్టమైన వివరణిచ్చారు.హైడ్రా ఏర్పాటుకు ముందు ఇచ్చిన అనుమతులు చెల్లుతాయని, ఆ నిర్మాణాలను కూల్చబోమని రంగనాథ్ స్పష్టం చేశారు. కాలనీ సంఘాలు చేస్తున్న ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎఫ్‌టీఎల్‌లో ప్రజలు నివాసం ఉంటున్న భవనాలు కూల్చమని తెలిపారు. ప్రజలు నివాసం ఉంటున్న ఎలాంటి భవనాలు కూల్చబోమన్న ఆయన అక్రమ నిర్మాణాలపైనే హైడ్రా చర్యలు ఉంటాయని అన్నారు. గుండ్లపోచంపల్లి చెరువులోకి ఓ ప్రైవేటు సంస్థ కలుషిత జలాలను విడుదల చేస్తుందంటూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్.. నెల రోజుల్లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటవుతుందని చెప్పారు. ఇప్పటికైతే కాలుష్య నియంత్రణ మండలికి కంప్లైంట్ చేయండని సూచించారు.ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లపై క్లారిటీ రాగానే హైడ్రా మొబైల్ యాప్ అందుబాటులోకి తెస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. మీరెక్కడున్నా సరే మీ ప్రాంతం చెరువులో ఉందా, లేదా అన్న విషయాన్ని సులువుగా తెలుసుకోవచ్చారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా బఫర్‌జోన్‌లు తెలుసుకునే అవకాశం ఇస్తామని చెప్పారు.సఫిల్ గూడ, ఈస్ట్ ఆనంద్ బాగ్, మల్కాజ్ గిరి ప్రాంతాల్లోని చెరువుల ఆక్రమణలపై వచ్చిన ప్రశ్నకు కమిషనర్.. బఫర్ జోన్ లో అయినా, ఎఫ్టీఎల్ లో అయినా జూలై 2024 కు ముందు కట్టిన ఇళ్లను కూల్చేస్తామన్నారు. కొత్తగా ఆక్రమణలు జరగకుండా హైడ్రా కాపాడుతుందన్నారు. చెరువులు, నాలాలను ఆక్రమిస్తే అది ఎవరైనా సరై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. చెరువులు ధ్వంసం కాకుండా చూసుకోవడమనే తమ లక్ష్యమని, కర్తవ్యమని చెప్పారు. అలా అని కూల్చవేతలనూ ఆపమని స్పష్టం చేశారు. కూలగొట్టడం ఒక్కటే హైడ్రా పని కాదని 12 చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నట్లు వివరించారు.పలు జిల్లాల్లో హైడ్రాను ఏర్పాటు చేయాలనే దానిపై కొందరు ప్రశ్నించగా.. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి పరిశీస్తున్నారని కమిషనర్ చెప్పారు. ప్రస్తుతం రాజధానిలోని ఓఆర్ఆర్ పరిధిలోనే హైడ్రా పని చేస్తుందని స్పష్టం చేశారు.ఆక్రమణలపై హైడ్రాకు ఇప్పటికే 6 వేలకు పైగా ఫిర్యాదులందాయని రంగనాథ్ చెప్పారు. 2025 నుంచి ప్రతి సోమవారం ట్యాంక్‌బండ్ బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 1.30గంట నుంచి 3.30గంటల మధ్య తాను ఫిర్యాదులను స్వీకరిస్తున్నామన్నారు. తాను అందుబాటులో లేకపోతే 7207923085 నెంబర్‌కు వివరాలు పంపొచ్చునని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేసారు.

# 30 కోట్లతో స్కై వాక్...

హైదరాబాద్, డిసెంబర్ 26, సికింద్రాబాద్ లో స్కైవాక్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. తాజాగా హెచ్ఎండీఏ అనుబంధ హైదరాబాద్ యూనిఫైడ్ మొబిలిటీ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (హుమ్టా) ప్రణాళికలను రూపొందించింది. ప్రయాణికులకు, బాటసారులకు సౌకర్యంగా ఉండేందుకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్తో పాటు బస్టాప్లు, టర్మినళ్లు, మెట్రో స్టేషన్లను కలుపుతూ స్కైవాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీని వల్ల వివిధ ప్రాంతాల నుంచి నగరానికి చేరుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు చేయవచ్చు. సిటీబస్సులు, మెట్రోలు, ప్రధాన రైళ్లలో.. ఇలా ఏ సౌకర్యం ద్వారా ప్రయాణించే వారికైనా ఈ స్కై వాక్ ఉపయోగపడనుంది. హుమ్టా ప్రతిపాదించిన ఈ స్కై వాక్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదిస్తే ఎంతో మందికి ఊరట లభిస్తుంది.సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్ నుంచి సికింద్రాబాద్ వెస్ట్ మెట్రోస్టేషన్ వరకు మొత్తం 800 మీటర్ల స్కైవాక్ నిర్మాణం చేయనున్నారు. ఇందుకు రూ.30 కోట్ల వరకు ఖర్చు కానున్నట్లు అంచనా చేస్తున్నారు. ఇది సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్, రేతిఫైల్ బస్ స్టేషన్, సికింద్రా బాద్ రైల్వేస్టేషన్, గురుద్వార, సికింద్రాబాద్ వెస్ట్ మెట్రో లాంటి ఎన్నో ప్రాంతాలను కలుపుతుంది. ఈ స్కై వాక్ సాయంతో సికింద్రాబాద్ స్టేషన్లో ట్రైన్ దిగిన వాళ్లు నేరుగా రేతిఫైల్బస్టేషన్ లేదా మెట్రోస్టేషన్కు వెళ్లిపో వచ్చు. ప్రస్తుతం మెట్రో ఈస్ట్ స్టేషన్ నుంచి రేతిఫైల్ కు చేరుకొనేందుకు హైదరాబాద్ మెట్రోరైల్ ఒక స్కైవేను ఏర్పాటు చేసింది. ఈ మార్గంలోనే రేతిఫైల్ నుంచి మెట్రోకు రాకపోకలు సాగిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరభివృద్ధిలో భాగంగా స్టేషన్ నుంచి రేతి ఫైల్ వరకు ఒక ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఇక సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని దక్షి ణమధ్య రైల్వే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఉప్పల్ రింగ్ రోడ్డు మార్గంలో అందుబాటులో ఉన్న స్కైవాక్ వల్ల ప్రతి రోజు వేలాది మంది ఎలాంటి ఇబ్బంది డా రాకపోకలు సాగిస్తున్నారు. అదే తరహాలో సికింద్రాబాద్లో ఏర్పాటు చేయడం వల్ల లక్షలాది మందికి ప్రయోజనం కలుగుతుందని హెచ్ఎండీఏ ఉన్నతాధికారి అభిప్రాయపడ్డారు.నగరంలో కొత్తగా స్కైవాక్‌లు అందుబాటులోకి రానున్నట్టు అధికారులు కొన్ని రోజుల క్రితమే వెల్లడించారు. ముఖ్యంగా పాదాచారుల కోసం పలు కూడళ్లలో స్కైవాక్‌లు నిర్మించాలని జీహెచ్ఎంసీ నిర్ణయం తీసుకుంది. అల్విన్‌కాలనీ చౌరస్తా, మియాపూర్, ఆరాంఘర్ కూడళ్లలో కొత్తగా స్కైవాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం కాగా.. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నట్టు తెలిపింది.

## అదిలాబాద్ జిల్లాల్లో పులి భయం...

అదిలాబాద్, డిసెంబర్ 26, తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది పెద్ద పులి. గత నెల రోజులుగా పులి సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిన్న మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కవీట్ పేట్ దగ్గర మహిళపై దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పులి దాడితో మరోసారి సరిహద్దు గ్రామాల్లో అలజడి మొదలైంది. కవీట్ పేట్ లో సంచరిస్తున్న పెద్ద పులి కొమురంభీమ్ జిల్లాలో పశువులపై దాడి చేసిన పెద్ద పులిగా భావిస్తున్నారు ఫారెస్ట్ అధికారులు. సరిహద్దు గ్రామాల్లో పెద్ద పులి కోసం ఇరు రాష్ట్రాల అటవీశాఖ సిబ్బంది గాలిస్తున్నారు.తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలకు మరోసారి పెద్ద పులి భయం పట్టుకుంది. నిన్న మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కవీట్ పేట్ గ్రామంలో పెద్ద పులి ఒక మహిళపై దాడి చేసి హతమార్చింది. పులి దాడిలో తీవ్ర గాయాలపాలైన కవీట్ పేట్ కు చెందిన మహిళ మృత్యువాత పడింది. కొమురంభీమ్ జిల్లాలో వరుసగా మనుషులు, పశువులపై దాడి చేస్తున్న పెద్ద పులిగా అధికారులు భావిస్తున్నారు.రీసెంట్ గా ఇదే పులి మాకోడి రైల్వే స్టేషన్ సమీపం నుంచి మహారాష్ట్ర వైపు నుండి తెలంగాణలోకి పులి ప్రవేశించింది. ఉడికిలి మీదుగా వెంపల్లి చీలపల్లి అటవీ ప్రాంతంలో రెండు రోజుల పాటు ఈ పెద్ద పులి సంచరించింది. పులి సంచారానికి సంబంధించి పాదముద్రలను అధికారులు గుర్తించారు. పెద్ద పులి మళ్లీ చీలపల్లి వెంపల్లి అటవీ ప్రాంతం నుంచి మహారాష్ట్ర సరిహద్దు దాటి నిన్న మహిళను హతమార్చింది. అదే ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు మహారాష్ట్రకు చెందిన అధికారులు చెబుతున్నారు.పులి మళ్లీ ఎప్పుడన్నా ఇదే ప్రాంతం నుంచి తిరిగి ఉడికిలి మీదుగా కాగజ్ నగర్ ఫారెస్ట్ డివిజన్ వైపు వచ్చే అవకాశాలు ఉన్నాయని అటవీ శాఖకు సంబంధించిన అధికారులు ఒక అంచనాకు వస్తున్న పరిస్థితి. మొత్తంగా ఇదే పెద్ద పులి గత రెండున్నర నెలలుగా చాలా గ్రామాల ప్రజలను భయాందోళనకు గురి చేసిన పరిస్థితి ఉంది.వెంటనే అటవీ శాఖ అధికారులు ఈ పులిని పట్టుకోవాలని చాలా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్న పరిస్థితి ఉంది. కొన్నాళ్లు పశువులపై దాడి చేసిన పులి.. ఇప్పుడు మనుషులపై దాడి చేసి హతమారుస్తోంది. ఇప్పటికే కాగజ్ నగర్ డివిజన్ లో ఓ మహిళ పులి దాడిలో మృత్యువాత పడింది. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. తాజాగా మహారాష్ట్ర బోర్డర్ లో మహిళను పులి హతమార్చడం తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది.పులి భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు భయపడుతున్నారు. వ్యవసాయ పనులన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పొలాల్లో పత్తి, కంది ఏరడానికి మనుషులు, కూలీలు లేక రైతులు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న వ్యవసాయ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

# షాడో ఎమ్మెల్యే....

వరంగల్, డిసెంబర్ 26, ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి ఎమ్మెల్యేగా వరుస విజయాలు సాధించి, మంత్రిగా పనిచేసిన ఎర్రబెల్లి దయాకర్‌రావుకు, గత అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. ఎర్రబెల్లిపై పోటీ చేసేందుకు కాంగ్రెస్ తరపున అమెరికాలో స్థిరపడ్డ ఝాన్సీరెడ్డి సిద్ధంకాగా, పౌరసత్వ సమస్యతో పోటీనుంచి తప్పుకోవాల్సి వచ్చింది.

దాంతో ఆమె కోడలు యశస్వినిరెడ్డి బరిలో నిలిచి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై భారీ మెజారిటీతో గెలుపొందారు.యశస్విని రాజకీయాలకు పూర్తిగా కొత్తముఖం అవ్వడంతో ఆమె తరపు ఎన్నికల ప్రచారంలో ఝాన్సీరెడ్డి అన్నీ తానై వ్యవహరించారు. పాలకుర్తి ప్రజలకు వందల హామీలు ఇచ్చారు.

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ సమస్య వచ్చినా క్షణాల్లో వాలిపోతానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటుగా తన సొంత నిధులతో సమస్యలు తీర్చి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని వాగ్దానాలు గుప్పించారు. ఝాన్సీ రెడ్డి మాటలు విశ్వసించిన ఓటర్లు ఆమె కోడలు యశస్వినిరెడ్డికి పట్టం కట్టారు. కోడలి విజయం తర్వాత కూడా ఝాన్సీరెడ్డే షాడో ఎమ్మెల్యేగా చక్రం తిప్పుతున్నారు.అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఫీడ్ బ్యాక్ తెలుసుకునేందుకు ఝాన్సిరెడ్డి వ్యక్తిగత సర్వే చేయించుకున్నారంట. ఆ సర్వేలో ఝాన్సీ రెడ్డికి దిమ్మతిరిగే ఫీడ్ బ్యాక్ ఇచ్చారంట పాలకుర్తి ప్రజలు. ఓట్ల కోసం గ్రామగ్రామానికి తిరిగి దండాలు పెట్టిన ఆమె, కలుద్దామని వెళ్తే కనీసం సమయం ఇవ్వట్లేదని మండిపడ్డారంట. ఆమె చుట్టూ చేరిన కోటరీ కలవడానికి వెళ్తే.. ఎందుకు వస్తున్నారంటూ వెళ్లగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారంట. నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న పాలకుర్తి సీనియర్ నేతలు సైతం సర్వేలో పూర్తి నెగిటివ్‌గా రియాక్ట్ అయ్యారంట ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న వారిని కాదని పదవులకు రేట్లు ఫిక్స్ చేసి అమ్ముకున్నారని, సంవత్సరం మొత్తం సెగ్మెంట్లో పార్టీ కార్యక్రమాల ఖర్చులు భరించేలా ఒప్పందాలు చేసుకొని పోస్టులు అమ్ముకున్నారని ఫైర్ అయ్యారంట.

ఇళ్లు లేని పేదలకు సొంతంగా ఇల్లు కట్టిస్తానని, నిరుద్యోగులకు అధికారంలోకి రాగానే కంపెనీలతో మాట్లాడి ఉద్యోగాలు ఇప్పిస్తానని ఇలా ఝాన్సీరెడ్డి చాలా హామీలే ఇచ్చారు. ఆమె తాజాగా చేయించుకున్న సర్వేలో పాలకుర్తి వాసులు వాటన్నిటిపై నిలదీశారంటున్నారు. ఎన్నికలకు ముందు ఓట్ల కోసం ప్రతీ తండాకు పదుల సంఖ్యలో హామీల వర్షం కురిపించిన ఝాన్సీ రెడ్డి ఇప్పుడు వాటి ఊసే ఎత్తట్లేదని తండా వాసులు సర్వే చేయడానికి వచ్చిన వారి ముందు ఆగ్రహం వ్యక్తం చేశారంట.సర్వేలో వ్యతిరేకత ఆ రేంజ్లో ఉంటే గ్రౌండ్‌లెవల్లో ఝాన్సీరెడ్డిపై వ్యతిరేకత అదే రేంజ్లో కనిపిస్తోందంటున్నారు. తమ గ్రామాల్లోని సమస్యలు చెప్పుకునేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వద్దకు వెళ్తే ఝాన్సీరెడ్డికి కోపం వస్తుందంట. ఝాన్సీ రెడ్డి షాడో ఎమ్మెల్యే అని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి కానీ, అసలు తానే ఎమ్మెల్యేనని ఆమె ఫీలవుతున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు చిర్రుబుర్రులాడుతున్నారు. ఆ క్రమంలో యశస్విని రెడ్డి గెలుపు కోసం కష్టపడి పని చేసిన గ్రామస్థాయి కార్యకర్తల నుండి సీనియర్ నాయకుల వరకు.. ఝాన్సీ రెడ్డి తీరుపై మండిపడుతున్నారు. ప్రజాసేవ పక్కనపెట్టి ఓ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు.

ఎవరైనా పద్ధతి మార్చుకోమని నచ్చచెప్పాలని చూస్తే.. నా మాటే శాసనం.. అని సినీ డైలాగ్‌లు చెప్తున్నారంట.ఝాన్సీ రెడ్డి నియంతృత్వ వైఖరిపై పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు కూడా మండిపడుతున్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే మహామహా?లకే చెప్పులు దండలు వేసామని, తమ గ్రామ సమస్యలు తీర్చకుంటే ఊరుకునేది లేదని సర్వేకు వెళ్ళిన వారికి పలుచోట్ల ఘాటుగా స్పష్టం చేశారంట. అదలా ఉంటే ప్రస్తుతం పాలకుర్తిలో ఝాన్సీరెడ్డి స్వయంగా సర్వే చేయించుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ తన కోడల్ని రాజీనామా చేయించి ఉపఎన్నిక ద్వారానే ఎమ్మెల్యేగా గెలవాలని చూస్తున్నారా..? అందుకే సర్వేలు చెయించుకుంటున్నారా? అన్న డౌట్లు వ్యక్తమవుతున్నాయి.

# తెలంగాణలో తగ్గిపోతున్న అడవుల విస్తీర్ణం...

హైదరాబాద్, డిసెంబర్ 26, తెలంగాణ అడవులు గత కొన్నేళ్లుగా బాగా పెరగడం లేదు. థిక్ ఫారెస్ట్ అన్నది లేదు. అంతా పలుచబడి పోయాయి. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2023 ప్రకారం, రాష్ట్రంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కేవలం 454 చదరపు కిలోమీటర్లలోనే పాతవిగా పరిగణించే చెట్లున్నాయి. వన్యప్రాణి అభయారణ్యాలు, నేషనల్ పార్క్ వంటి రక్షిత ప్రాంతాలకు వెలుపల ఉన్న మిగిలిన అడవులు చాలా చిన్న చెట్లతోనే కనిపిస్తున్నట్లు రిపోర్ట్ తెలిపింది. పాత అడవులు క్రమంగా కనుమరుగవుతున్న విషయాన్ని రిపోర్ట్ స్పష్టంగా ప్రస్తావించింది. అంతే కాదు తెలంగాణలోని 13,480 చదరపు కిలోమీటర్ల రేంజ్ లోని రిజర్వ్ ఫారెస్ట్‌లలో చెట్ల బెరడును తీసేసి, చెట్టు మొదలులో లోపలికి కోత పెట్టి.. దాన్ని డెడ్ వుడ్ గా మార్చే ప్రక్రియ పెరుగుతోందని రిపోర్ట్ గుర్తించింది. దీంతో అలా డెడ్ వుడ్ ను అక్రమంగా అడవి నుంచి తరలించే పని కూడా జోరుగా జరుగుతోంది.తెలంగాణలో 2021-23 మధ్యకాలంలో 100.42 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం తగ్గింది. ఇదే నిజం అంటోంది కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ. సో ఈ లెక్కలు చూస్తే తెలంగాణ కింది నుంచి మూడో స్థానంలో నిలిచింది. అంటే అటవీ విస్తీర్ణం తగ్గడంలో టాప్ త్రీలో ఉందన్న మాట.2021లో 21,279 చదరపు కిలోమీటర్లు ఉన్న తెలంగాణ అటవీ విస్తీర్ణం 2023 నాటికి 21,179కు తగ్గింది. ఈ తరుగుదలలో మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తర్వాతి స్థానంలో తెలంగాణ నిలిచింది. ఓవరాల్ గా 13 జిల్లాల్లో అటవీవిస్తీర్ణం తగ్గింది. ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 115.50 చదరపు కిలోమీటర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 95.55, నిర్మల్ జిల్లాలో 45.37 చదరపు కిలోమీటర్ల మేర అటవీ విస్తీర్ణం తగ్గింది. అయితే జగిత్యాల జిల్లాలో 54.70 చదరపు కిలోమీటర్లు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 50.33, మంచిర్యాల జిల్లాలో 34.96 చదరపు కిలోమీటర్లు మేర పరిధి పెరిగింది. అయితే అక్కడన్నీ యంగ్ ట్రీస్ మాత్రమే ఉన్నాయి.ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ, అలాగే ఫీల్డ్ సర్వేల ద్వారా ఈ అటవీ విస్తీర్ణాలను లెక్కిస్తుంటుంది. రాష్ట్ర మొత్తం భూభాగంలో అటవీ విస్తీర్ణం 22.03% గా నమోదైంది. జాతీయ సగటు 25.17 శాతంతో పోలిస్తే ఇది తక్కువే. అటు అటవీ అగ్నిప్రమాదాల్లో తెలంగాణ దేశంలో ఏడో స్థానంలో నిలిచింది. 2023 నవంబర్ నుంచి 2024 జూన్ మధ్యలో రాష్ట్రంలో 13,479 కార్చిచ్చులు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎనిమిది, ములుగు తొమ్మిదో స్థానంలో నిలిచాయి. భద్రాద్రి జిల్లాలో 2,600, ములుగు జిల్లాలో 2,597 అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి.ఫారెస్ట్‌లలో 3,308 చదరపు కిలోమీటర్లలో 10 సెంటీమీటర్ల కంటే తక్కువ మందం ఉన్న చెట్లు ఉన్నాయని, 8,608 చదరపు కిలోమీటర్లలో 20 సెంటీమీటర్ల వ్యాసం కలిగిన కొంచెం పెద్ద చెట్లు ఉన్నాయని, 3,048 చదరపు కిలోమీటర్లలో 30 సెంటీమీటర్ల వరకు వ్యాసం కలిగిన చెట్లు ఉన్నాయని ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ పేర్కొంది. ఈ అడవుల్లో 454 చదరపు కిలోమీటర్లు మాత్రమే 30 సెంటీమీటర్ల కంటే ఎక్కువ మందం కలిగిన చెట్లున్నాయి. సో ఈ లెక్కలు చూస్తే చాలు తెలంగాణలో అడవులు ఏ రేంజ్ లో తగ్గిపోతున్నాయో చెప్పడానికి.తెలంగాణలో అడవుల నష్టానికి ప్రకృతి విపత్తులు, కార్చిచ్చుల కారణం చాలా తక్కువే. అక్రమంగా నరికేయడంతోనే ఎక్కువ నష్టం జరుగుతోందన్నది క్లారిటీ వస్తోంది. చాలా వరకు ప్రాంతాల్లో చెట్లు నేలమట్టమైనట్లు రిపోర్ట్ చెబుతోంది. కొమ్మలు కొట్టేయడం, చెట్ల మొదళ్లలో గాట్లు పెట్టడం, ఇవన్నీ ఉన్నాయి. యూకలిప్టస్ తోటలను నరికివేయడం, అటవీ నివాసితులకు భూ కేటాయింపులను సులభతరం చేసిన ఫీఆర్ఏఫీ చట్టం అమలుతో అటవీ విస్తీర్ణం తగ్గిందన్న వాదనను అటవీ అధికారులు వినిపిస్తున్నారు. సరే ఇవన్నీ ఒక లెక్క. ఓవరాల్ గా చూస్తే మరో సమస్య ప్రధానంగా కనిపిస్తోంది. పునరుత్పత్తి సరిగా లేకపోవడం సమస్యలను పెంచింది. అంటే అటవీ విస్తీర్ణాన్ని పెంచడం కోసం గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న చర్యలు పెద్దగా వర్కవుట్ కాలేదన్నది తాజా రిపోర్ట్ చూస్తే అర్థమవుతోంది.. 2015-16లో బడ్జెట్ లో హరితహారానికి 193 కోట్లు కేటాయిస్తే, 132 కోట్లు రిలీజ్ చేశారు. అందులో 130 కోట్లు ఖర్చు చేశారు.2016-17లో 155 కోట్లు బ డ్జెట్ లో పెడితే, 155 కోట్లు రిలీజ్ చేయగా, 149 కోట్లు ఖర్చు చేశారు. మొదట్లో కొంత వరకు కరెక్ట్ గా డీల్ చేసినా రాను రాను కథ మార్చేశారు. 2021-22లో 150 కోట్లు బడ్జెట్ లో పెట్టగా, 77 కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేశారు. అందులోనూ 52 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇక 2022-23 చూస్తే 150 కోట్లు బడ్జెట్ లో పెట్టగా, 73 కోట్లు రిలీజ్ చేశారు. 49 కోట్లు ఖర్చు చేసినట్లు చూపించారు. సో లెక్కలు సరిగా లేవు. హరితహారం పనులూ అలాగే ఉన్నాయి. అందుకే తెలంగాణ అడవులకు ఈ గతి పట్టిందన్న విమర్శలు పెరుగుతున్నాయి.హరితహారం మొక్కలు నాటే కార్యక్రమం అభాసుపాలైంది. ప్రతి ఏటా లక్షల మొక్కలు నాటుతున్నట్లు కాగితాలపై చూపించి.. వాటిల్లో ఎన్ని మొక్కలు బతికున్నాయనే వివరాలు మాత్రం పక్కాగా చెప్పలేకపోయారు. ఏటా ఇదే జరిగింది. 9 సీజన్లుగా చేపట్టిన ఈ ప్రోగ్రామ్ ను సీరియస్ గా తీసుకోలేకపోయారు. గతేడాది కేసీఆర్ ప్రభుత్వం 6.37 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. నర్సరీల్లో మొక్కల పెంపకంతో పాటు, అవసరమైన స్థలాలు గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. కానీ ఏం లాభం? తెలంగాణ గ్రీన్ కవర్ చాలా దారుణంగా దెబ్బతిన్నది.2015 నుంచి 2022 వరకు నిర్వహించిన 8 విడతల హరితహారం కార్యక్రమాల్లో సుమారు 236.54 కోట్ల మొక్కలు నాటినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం సుమారు 6 వేల కోట్ల దాకా ఖర్చు చేసింది. ఏటికేడు హరితహారం యాక్షన్ ప్లాన్ లో నాటి ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చినా సీరియస్ నెస్ లేక వర్కవుట్ కాలేదంటున్నారు. ఆరో విడతలో మియావాకీ పద్ధతిని ఫాలో అయ్యారు. అప్పటికే రాష్ట్రంలో మొక్కలు నాటేందుకు ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల కొరత తీవ్రంగా ఉండడంతో తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు నాటాలనే ఉద్దేశంతో జపాన్ పద్ధతిని తీసుకొచ్చారు. స్వదేశీ చెట్ల ద్వారా దేశీయ అడవులను పునర్నిర్మించాలనుకున్నారు.కానీ మియావాకీ పద్ధతి అన్ని జిల్లాలో సక్సెస్ కాలేకపోయింది. ఆ తర్వాత ఉపాధి హామీ స్కీం కింద ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాలనే టార్గెట్ పెట్టింది. కానీ, గ్రామాల్లో, పట్టణాల్లో స్థలాలు లేకపోవడంతో ఎక్కడో ఊరికి దూరంగా రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. ఇప్పుడవి కూడా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. బృహత్ ప్రకృతి వనాల లక్ష్యాన్ని కూడా పూర్తి స్థాయిలో సాధించలేకపోయారు. హరితహారం కొనసాగించాలనే పట్టుదలతో జాతీయ, రాష్ట్ర హైవేల పక్కన, రూరల్ ఏరియా రోడ్ల పక్కన స్థలాలు, ఇరిగేషన్ ల్యాండ్స్ లోనూ నాటారు. మొక్కలు నాటినప్పుడు ఉన్న శ్రద్ధ అవి పెరిగి పెద్దవి అవడంలో తీసుకోకపోవడం, పర్యవేక్షణ లేకపోవడంతో చాలా వరకు మొక్కలు చనిపోయాయి. కోతుల ఆహార వనాల పేరుతో ఒకే చోట పెద్ద ఎత్తున నాటిన పండ్ల మొక్కల జాడ కూడా ఇప్పుడు లేదు. అన్ని ల్యాండ్స్ లో మొక్కలు నాటేశామని కొత్త జాగాలు లేవని అధికారులు చెబుతూ వచ్చారు. మొక్కలు నాటేందుకూ జాగా లేకపోతే తెలంగాణలో అటవీ విస్తీర్ణం ఎందుకు తగ్గినట్లు.. అన్నది హాట్ టాపిక్ గా మారింది.తెలంగాణలో అడవులకు ఈ పరిస్థితి రావడానికి కారణం గత కేసీఆర్ హయాంలో చిత్తశుద్ధి చూపకపోవడమే. గత ప్రభుత్వం మొక్కల పర్యవేక్షణకు అవసరమైన నిధులు సకాలంలో ఇవ్వలేకపోవడం వల్లే చాలా వరకు చనిపోయాయని, దాంతో నాటినే చోటే మళ్లీ మొక్కలు నాటాల్సి వచ్చిందన్న వాదనలు గతంలోనే వినిపించాయి. ఎందుకంటే 9 విడతల్లో కలిపి ఖర్చు చేసింది 727 కోట్లుగానే ఉన్నట్లు ఆర్టీఐ ద్వారా రిప్లై వచ్చింది. బడ్జెట్ కేటాయింపులు, రిలీజ్ చేసిన నిధులు పక్కన పెడితే హరితహారానికి ఖర్చు చేసిందే అసలైన లెక్క. ఆ ఖర్చులోనే మొక్కలు కొనడం, నర్సరీల్లో పెంచడం, నాటడం వరకే. ఆ తర్వాత వాటి ఆలనా పాలనా చూసేదెవరు? మరి ఈ లెక్కన హరితహారం ఫెయిల్ అవడంతోనే ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2023లో అటవీ విస్తీర్ణం తగ్గిన రాష్ట్రాల్లో టాప్ త్రీలో తెలంగాణ ఉన్న పరిస్థితి.

# సినిమా





## ప్రభాస్ విషెష్ సంతోషాన్నిచ్చింది



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "డ్రింకర్ సాయి" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవోపీ ప్రశాంత్ అంకిరెడ్డి మాట్లాడుతూ – టెక్నిషియన్స్ గా మేము ఎప్పుడూ తెర వెనకే ఉంటాం. కానీ "డ్రింకర్ సాయి" ఈవెంట్స్ మమ్మల్ని కూడా హైలైట్ చేస్తున్నారు. ఈ సినిమాను మేము మల్టిపుల్ టైమ్స్ చూశాం. కుటుంబంతో కలిసి సినిమాను మీరంతా చూడొచ్చు. "డ్రింకర్ సాయి" సినిమా విజయం మీద నమ్మకంతో ఉన్నాం. అన్నారు. కొరియోగ్రాఫర్ మోయిన్ మాట్లాడుతూ – "డ్రింకర్ సాయి" సినిమాలో కొరియోగ్రఫీ బాగా కుదిరింది. సాంగ్స్ కొరియోగ్రఫీలో డైరెక్టర్ కిరణ్ గారు ఎంతో సపోర్ట్ చేశారు. స్టెప్స్ చెప్పగానే ఐశ్వర్య వెంటనే చేసేది. హీరో ధర్మ మంచి హార్డ్ వర్క్ చేస్తాడు. ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుంది. అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీవసంత్ మాట్లాడుతూ – ఈ సినిమా గురించి నా ఎక్సిపీరియన్స్ చెప్పాలంటే ముందు డైరెక్టర్ కిరణ్ గురించి చెప్పాలి. తను ఎంతో ప్యాషనేట్ గా కష్టపడి మూవీ చేశాడు. సినిమా అంటే కిరణ్ కు ప్రాణం. కుటుంబం వల్ల డిస్ట్రబ్ కావొద్దని ఆయన భార్యను కూడా ఊరికి పంపించేశాడు. అంత డెడికేటెడ్ గా వర్క్ చేశాడు.

## చిత్ర పరిశ్రమకు ప్రభుత్వాల మద్దతు అవసరం



'మన కళాకారులు ఎల్లప్పుడూ అన్ని ప్రభుత్వాల ప్రజాప్రతినిధులతో అనుబంధం, సాన్నిహిత్య సంబంధాలను కల్గివుంటారు. సహకారం, సృజనాత్మకతపై మన చిత్ర పరిశ్రమ నడుస్తుంది. గతంలో వివిధ ప్రభుత్వాల మద్దతు వల్ల ఇండిస్ట్రీ ఎంతో ఉన్నతస్థాయికి చేరుకుంది. ప్రత్యేకంగా తెలుగు చలన చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లో స్థిరపడటానికి, అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం అత్యంత ముఖ్యమైంది. ఈ విధంగా ప్రతి ప్రభుత్వంలోనూ మన పరిశ్రమ ద్వారా ఎల్లప్పుడూ సత్సంబంధాలు కొనసాగిస్తూనే వస్తున్నాం. ఇటీవల జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, సభ్యులందరూ సున్నితమైన విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలను బహిరంగంగా ప్రకటించటంగానీ, వివాదాస్పద అంశాలపై నిర్ణయాలు తీసుకోవటం గానీ నివారించండి. కొన్ని సమస్యలు వ్యక్తిగతమైనవి. మరికొన్ని విషాదకరమైనవి. వాటిపై చట్టం తన దారిలో తను న్యాయం చేస్తుంది. అలాంటి అంశాలపై మాట్లాడటం వల్ల అది సమస్యలను పరిష్కరించడానికి బదులుగా, సంబంధిత పక్షాలకు మరింత నష్టం చేస్తుంది. ఈ సమయంలో మనకు సహనం, సానుభూతి, సంఘ ఐక్యత అవసరం. తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఓ పెద్ద కుటుంబం అనే సంగతి గుర్తించుకుందాం. ఏ సమస్య వచ్చినా, మనమంతా కలిసి వాటిని సమైక్యంగా ఎదుర్కొందాం' అని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) అధ్యక్షులు మంచు విష్ణు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించి ఇటీవల జరిగిన పలు సంఘటనలను పురస్కరించుకుని ఆయన ఈ ప్రకటన చేశారు. సంధ్య థియేటర్ ఘటనతో అల్లు అర్జున్ చిక్కుల్లోపడ్డారు.

## బాబీని ఇబ్బంది పెట్టిన సినిమా



'పవర్' లాంటి సూపర్ హిట్ మూవీతో దర్శకుడిగా పరిచయమైన బాబీ.. ఆ తర్వాత 'సర్దార్ గబ్బర్ సింగ్'తో ఎదురు దెబ్బ తిన్నప్పటికీ.. 'జై లవకుశ'తో పుంజుకున్నాడు. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవితో తీసిన 'వాల్తేరు వీరయ్య'తో బ్లాక్ బస్టర్ కొట్టాడు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణతో చేసిన 'డాకు మహారాజ్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బాబీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అవుతున్నాయి. గతంలో తాను తీసిన ఒక సినిమా విషయంలో ప్రొడక్షన్ హౌస్ వల్ల ఇబ్బందులు పడ్డానని అతను వ్యాఖ్యానించాడు. ఆ సినిమా పేరు చెప్పడానికి ఇష్టపడని బాబీ.. అది హిట్ అయినప్పటికీ, ఇంకా పెద్ద రేంజికి వెళ్లాల్సిన సినిమా అని చెప్పాడు. తాను కోరుకున్న బడ్జెట్ ఇచ్చి, ఇంకా గ్రాండ్‌గా సినిమా తీసి ఉంటే దాని రేంజే వేరుగా ఉండేదని అతను అభిప్రాయపడ్డాడు. ఇంతకీ బాబీ ఏ సినిమా గురించి అలా మాట్లాడాడు అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. ఐతే ఇందుకోసం ఎక్కువ కష్టపడాల్సిన అవసరం కనిపించడం లేదు. స్వయంగా జూనియర్ ఎన్టీఆర్ అభిమానులే.. ఆ సినిమా 'జై లవకుశ' అని తేల్చేస్తున్నారు. తారక్ అన్నయ్య కళ్యాణ్ రామ్ సంస్థ 'ఎన్టీఆర్ ఆర్ట్స్' గురించే బాబీ మాట్లాడాడని అంటున్నారు. ప్రొడక్షన్ వాల్యూస్ విషయంలో ఎన్టీఆర్ ఆర్ట్స్ ఈ మధ్య నందమూరి అభిమానుల నుంచే విమర్శలు ఎదుర్కొంటోంది. ఆ సంస్థ నుంచి వచ్చిన 'దేవర' నిర్మాణ విలువల విషయంలో విమర్శలు వచ్చాయి. కళ్యాణ్ రామ్ ఏమో 'గేమ్ ఆఫ్ థ్రోన్స్'తో పోల్చాడీ సినిమాను. కానీ సినిమాలో ఆ స్థాయి క్వాలిటీ కనిపించలేదు. విజువల్ ఎఫెక్ట్స్ అంచనాలకు తగ్గట్లు లేవంటూ తారక్ ఫ్యాన్సే తిట్టిపోశారు. ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ టైంలో, ఆ తర్వాత ఓటీటీలో వచ్చినపుడు ఈ విషయమై ట్రోల్స్ కూడా బాగానే వచ్చాయి.

## మార్కెటింగ్ గిమ్మిక్కులు పని చేయలేదా?



జవాన్ దర్శకుడు అట్లీ బ్రాండ్ ని నిర్మాతగా వాడుకున్నారు. వరుణ్ ధావన్ అక్కడా ఇక్కడా అని లేకుండా అన్ని చోట్లా ప్రమోషన్ల కోసం తిరిగాడు. కొత్త పెళ్లి కూతురు కీర్తి సురేష్ మూడు ముళ్ళు వేయించుకున్న మూడో రోజే ప్రమోషన్ల కోసం ముంబై వచ్చేసింది. నిర్మాణ సంస్థ విపరీతంగా ఖర్చు పెట్టి మరీ ప్రచారం చేసింది. ఎక్కడ చూసినా బేబీ జాన్ గురించే కనిపించేలా, వినిపించేలా హడావిడి జరిగింది. కట్ చేస్తే ఓపెనింగ్స్ నిరాశ పరిచేలా ఉండటం ట్రేడ్ ని షాక్ గురి చేస్తోంది. ప్రాథమిక ట్రేడ్ సమాచారం మేరకు మొదటి రోజు పది కోట్లకు కొంచెం అటుఇటుగా నెట్ వచ్చిందని అంటున్నారు. ఇది ఊహించనిది.చాలా చోట్ల బేబీ జాన్ కంటే 21వ రోజులో ఉన్న పుష్ప 2 ది రూల్ కే వసూళ్లు ఎక్కువగా ఉండటాన్ని మర్చిపోకూడదు. సల్మాన్ ఖాన్ క్యామియో, తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లాంటి ఆకర్షణలు ఉన్నప్పటికీ అసలైన కంటెంట్ మరీ మూసగా ఉండటంతో బాలీవుడ్ ప్రేక్షకులను మెప్పించలేకపోతోందని పబ్లిక్ టాక్స్ స్పష్టం చేస్తున్నాయి. వీకెండ్ ఏదోలా నెట్టుకొచ్చినా కూడా స్త్రీ 2, ముంజ్యా, భూల్ భూలయ్యా 3 లాగా లాంగ్ రన్ ఉండదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. విలన్ జాకీ శ్రోఫ్ పాత్రను ఓవర్ ఎక్స్ ప్లోర్ చేయడం ఫ్యామిలీ ఆడియన్స్ కోణంలో మైనస్ అయ్యింది. తేరికి చేసిన కొన్ని మార్పులూ తేడా కొట్టాయి. విజయ్ స్టైల్ ని వరుణ్ ధావన్ మ్యాచ్ చేయలేకపోయాడనేది వాస్తవం. పైగా కీర్తి సురేష్ పాత్రకు రెండు పాటలు, చావు ట్విస్టు పెట్టడం ఉత్తరాది జనాలకు నచ్చినట్టు లేదు.

## జానీ మాస్టర్ కేసులో మరో సంచలనం

జానీ మాస్టర్ కేసులో మరో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు కీలక అధారాలు సేకరించారు. సేకరించిన ఆధారాలతో జానీ మాస్టర్ కేసులో నార్సింగి పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. తన దగ్గర పనిచేసిన అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డట్టు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఈవెంట్స్ పేరు తోటి ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లి లేడీ కొరియోగ్రాఫర్ పై లైంగిక దాడులు చేసినట్టు కనుగొన్నారు. ఎన్నో ఏళ్లుగా జానీ మాస్టర్ వద్ద నార్త్‌కు చెందిన ఓ యువతి అసిస్టెంట్‌గా పని చేస్తోంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఎన్నో సాంగ్స్‌కు ఆమె అసిస్టెంట్ గా పని చేసింది. సినిమాల షూటింగ్ నిమిత్తం ముంబై, బెంగుళూరు, చెన్నై వెళ్ళినపుడు పదే పదే అత్యాచారానికి పాల్పడ్డాడని జానీ మాస్టర్‌పై నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టింది. ఇప్పుడు ఇదే కేసులో బెయిల్‌పై జానీ మాస్టర్ బయటకు వచ్చాడు. ఇక ఈ కేసులో కీలక అధరాలు లభించడంతో జానీ మాస్టర్ బెయిల్ క్యాన్సిల్ చేయమని కోరేందుకు కోర్టుకు వెళ్లే ఆలోచనలలో పోలీసులు ఉన్నట్లు సమాచారం.

## 'ప్రేమ చరిత్ర- కృష్ణ విజయం' విడుదల



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జనవరి 3న 'ప్రేమ చరిత్ర-కృష్ణ విజయం' సినిమా విడుదల కానుంది. సూపర్‌స్టార్ కృష్ణ నటించిన చివరి చిత్రం ఇదే. అంబుజా మూవీస్, రామ్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై హెచ్.మధుసూదన్ దర్శక నిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. యశ్వంత్, సుహాసిని జంటగా నటించారు. నాగబాబు, ఆలీ ముఖ్యపాత్రలు పోషించారు. ఎంఎం శ్రీలేఖ సంగీతాన్ని అందించారు. సహనిర్మాతలు బి.వెంకటేష్ శెట్టి, శ్రీపాద హను చాటే. సినిమా విడుదల సందర్భంగా చిత్ర విశేషాలను సూపర్‌స్టార్ కృష్ణ పర్సనల్ మేనేజర్ మాధవరావు, ప్రముఖ నిర్మాతలు తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, రత్నమయ్య, గీత రచయిత బిక్కి కృష్ణ, సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాదర్ గోరి, ప్రముఖ చిత్రకారిణి వాసిరెడ్డి స్పందన, ధీరజ్ అప్పాజీ, సహ నిర్మాత ఎం.శంకర్ తదితరులు వెల్లడించారు. 'ప్రేమ చరిత్ర- కృష్ణ విజయం' చిత్రం కృష్ణ నటించిన చివరి చిత్రంగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కృష్ణను అభిమానించే వారంతా ఈ సినిమాను చూడాలని కోరారు. సంక్రాంతితో కృష్ణ సినిమాలకు ఉన్న అనుబంధాన్ని వారు గుర్తుచేశారు.



# క్రీడలు



## మెల్‌బోర్న్ టెస్ట్ మ్యాచ్‌లో మారిన టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ ?



భారత్–ఆస్ట్రేలియా మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో నాలుగో టెస్ట్ మ్యాచ్‌కు ముందు, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన బ్యాటింగ్ ఆర్డర్ గురించి కీలక అప్‌డేట్ ఇచ్చాడు. దీంతో మరోసారి టీమిండియా టాప్ ఆర్డర్‌పై చర్చలు మొదలయ్యాయి. మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. దీనితో పాటు, టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. 19 ఏళ్ల సామ్ కాన్స్టాస్ ఆస్ట్రేలియా జట్టు నుంచి అరంగేట్రం చేయడం కనిపించింది. టీమిండియాలో కీలక మార్పు వచ్చింది. శుభమాన్ గిల్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం కల్పించారు. ఆ తర్వాత టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా తన సొంత బ్యాటింగ్ ఆర్డర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. నిజానికి ఆస్ట్రేలియా పర్యటనకు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రెండోసారి తండ్రి కావడం వల్ల పెర్త్ టెస్టు మ్యాచ్ ఆడలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ కలిసి ఓపెనింగ్‌లో 200 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఆ తర్వాత, రోహిత్ శర్మ అడిలైడ్ టెస్ట్ మ్యాచ్‌కు తిరిగి వచ్చాడు. అతను ఓపెనింగ్‌కు దూరంగా ఉన్నాడు. సుమారు ఐదు సంవత్సరాల తర్వాత, అతను మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయడం కనిపించింది. అయితే, అతని స్థానంలో కేఎల్ రాహుల్ ఓపెనింగ్ కొనసాగించాడు. ఇప్పుడు అడిలైడ్‌లో ఓటమి, గబ్బా టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసిన తర్వాత, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మళ్లీ ఓపెనింగ్ గురించి చెప్పుకొచ్చాడు. నేను ఈ మ్యాచ్‌లో మళ్లీ ఓపెనింగ్ చేయబోతున్నాను. టీమిండియాకు దూరమైన శుభ్‌మన్ గిల్ అతని స్థానంలో వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం కల్పించారు. మెల్‌బోర్న్ మైదానంలో యశస్వి జైస్వాల్‌తో కలిసి మళ్లీ ఓపెనింగ్‌లో కనిపిస్తాడని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. కాగా, శుభమాన్ గిల్ స్థానంలో కేఎల్ రాహుల్ మూడో స్థానంలో ఆడబోతున్నాడు. విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో నిలకడగా ఉన్నాడు. రోహిత్ శర్మ ఓపెనింగ్‌లో మళ్లీ వచ్చి ఫామ్‌ను పొందుతాడా లేదా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే, ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్‌ను ఆస్ట్రేలియా ఓడించాలంటే రోహిత్, కోహ్లీల బ్యాట్ నుంచి పరుగులు రావడం చాలా ముఖ్యం.

## టెస్ట్ క్రికెట్‌లో బుమ్రానే భయపెట్టిన ముగ్గురు



టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ప్రతీ మ్యాచ్‌లోనూ వికెట్లు పడగొడుతూ, బ్యాటర్లకు అర్థం కాని పజిల్‌లా మారాడు. తన వైవిధ్యంతో బ్యాటర్లను భయపెట్టే బుమ్రాను కూడా కొంతమంది ప్లేయర్లు ఆటాడుకున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లో ఓ 19 ఏళ్ల ప్లేయర్ చేరడం గమనార్హం. ఆ వివరాలేంటో ఓసారి చూద్దాం.. ప్రపంచ క్రికెట్‌లో భారత క్రికెట్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. ఈ ప్రమాదకరమైన బౌలర్‌ను ఎదుర్కోవడం ఏ బ్యాట్స్‌మెన్‌కైనా చాలా కష్టం. ఏ ఫార్మాట్‌లోనైనా బుమ్రా ఆడటం అంత సులభం కానప్పటికీ, టెస్టు క్రికెట్‌లో ఈ బౌలర్‌పై పరుగులు చేయడం కష్టంగా మారింది. ప్రపంచ క్రికెట్‌లో భారత క్రికెట్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. ఈ ప్రమాదకరమైన బౌలర్‌ను ఎదుర్కోవడం ఏ బ్యాట్స్‌మెన్‌కైనా చాలా కష్టం. ఏ ఫార్మాట్‌లోనైనా బుమ్రా ఆడటం అంత సులభం కానప్పటికీ, టెస్టు క్రికెట్‌లో ఈ బౌలర్‌పై పరుగులు చేయడం కష్టంగా మారింది. జస్ప్రీత్ బుమ్రాను అర్థం చేసుకోవడం ఏ బ్యాట్స్‌మెన్‌కైనా అంత సులభం కాదు. అయితే, ఈ బౌలర్ టెస్ట్ క్రికెట్‌లో చేతులెత్తేసిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. టీమిండియా స్టార్ పేసర్ టెస్ట్ కెరీర్‌లో అతనిపై చాలా పరుగులు చేసినప్పుడు అలాంటి స్పెల్‌లు కొన్ని ఉన్నాయి. టెస్ట్ క్రికెట్‌లో బుమ్రా ఒక స్పెల్‌లో అత్యధిక పరుగులు చేసిన ముగ్గురు బ్యాట్స్‌మెన్స్ ఉన్నారు. వారు ఎవరో ఓసారి చూద్దాం. 1. సామ్ కాన్స్టాస్ (2024)– 33 బంతులు, 34 పరుగులు: బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ 2024–25లో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు జస్ప్రీత్ బుమ్రా అతిపెద్ద సవాలుగా మిగిలిపోయాడు. కంగారూ బ్యాట్స్‌మెన్‌పై ఏకపక్షంగా ఆధిపత్యం చెలాయించాడు. కానీ మెల్‌బోర్న్ టెస్టు మ్యాచ్‌లో 19 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ సామ్ కాన్స్టాస్ బుమ్రా ఆధిపత్యాన్ని పూర్తిగా గండికొట్టాడు. ఈ యువ బ్యాట్స్‌మన్ ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన బౌలర్‌ను తీవ్రంగా ఎదుర్కొన్నాడు. అతని మొదటి స్పెల్‌లో 34 బంతుల్లో 33 పరుగులు చేశాడు. ఈ సమయంలో, కాన్స్టాస్ బుమ్రా వేసిన ఒక ఓవర్లో 14 పరుగులు, మరో ఓవర్లో 18 పరుగులు చేశాడు. అలిస్టర్ కుక్ (2018) – 40 బంతుల్లో 25 పరుగులు: ఇంగ్లండ్ మాజీ దిగ్గజం, కెప్టెన్ అలిస్టర్ కుక్ తన టెస్టు కెరీర్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. అతను ఇంగ్లీష్ క్రికెట్ గొప్ప బ్యాట్స్‌మెన్‌లలో ఒకడని నిరూపించుకున్నాడు. 2018లో ఓవల్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టులోని ఈ స్టార్ బౌలర్‌పై కుక్ చాలా పరుగులు చేశాడు. బుమ్రా వేసిన ఒక్క స్పెల్‌లో అతను 40 బంతుల్లో 25 పరుగులు చేశాడు. ఫాఫ్ డు ప్లెసిస్ (2018): 18 బంతుల్లో 23 పరుగులు..: మాజీ దిగ్గజ బ్యాట్స్‌మెన్, దక్షిణాఫ్రికా జట్టు కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిస్ అంతర్జాతీయ క్రికెట్‌లో విపరీతమైన ప్రభావం చూపుతున్నాడు. ఈ ప్రొటీస్ బ్యాట్స్‌మెన్ తన అరంగేట్రం టెస్టులో జస్ప్రీత్ బుమ్రాను ఘోరంగా ఓడించాడు. 2018లో కేప్‌టౌన్‌లో జరిగిన తన కెరీర్‌లో తొలి టెస్టులో బుమ్రా ప్లెసీ క్యాచ్‌తో ఔటయ్యాడు. ఇక్కడ అతను 18 బంతులు ఎదుర్కొని ఒకే స్పెల్‌లో 23 పరుగులు రాబట్టాడు.

## బాబర్‌కు చోటు



దక్షి ణాఫ్రికా పర్యటనలో ఉన్న పాకిస్తాన్ జట్టుకు అద్భుత ప్రదర్శనతో అదరగొడు తోంది. టి20, వన్డే సిరీస్ లను గెలిచిన ఉత్సాహంతో సఫారీలతో టెస్ట్ సిరీస్‌కు సిద్ధమైంది. ఈ క్రమంలో ఆ జట్టు స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ దక్షిణాఫ్రికాతో జరిగే తొలి టెస్ట్‌కు అందుబాటులోకి వచ్చాడు. దక్షిణాఫ్రికాతో గురువారం నుంచి జరిగే తొలిటెస్ట్‌లో అతడికి చోటు దక్కింది. సెంచూరియన్ వేదికగా జరిగే ఈ టెస్ట్‌లో ఆడే పాకిస్తాన్ జట్టును ఆ దేశ క్రికెట్‌బోర్డు ప్రకటించింది. తొలిటెస్ట్‌కు పాక్ కెప్టెన్‌గా షాన్ మసూద్ ఎంపికయ్యాడు. అతడు స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ సిరీస్ అనంతరం విశ్రాంతి తీసుకున్నాడు. పాకిస్తాన్ జట్టు స్వదేశంలో ఇంగ్లండ్‌పై 2–1తో టెస్ట్ సిరీస్‌ను నెగ్గి బంగ్లాదేశ్ చేతిలో 0–2తో ఓటమిపాలైంది. ఇక పాకిస్తాన్–దక్షిణాఫ్రికా జట్ల మధ్య కేప్‌టౌన్ వేదికగా జనవరి 3 నుంచి రెండో, చివరి టెస్ట్ ప్రారంభం కానుంది. జట్టు: షాన్ మసూద్(కెప్టెన్), ఆయుబ్, బాబర్, గులామ్, రిజ్వాన్(వికెట్ కీపర్), షౌద్ షకీల్(వైస్ కెప్టెన్), అఘా లీ, అమీర్ జమాల్, నసీమ్ షా, షహజాద్, అబ్బాస్.

## సస్పెన్షన్ సమయంలో టోర్నీలు ఎలా ఆడింది?



డోప్ టెస్ట్‌కు తన వివరాలు తెలియజేయని స్టార్ అథ్లెట్ హిమా దాస్‌పై జాతీయ డోపింగ్ నియంత్రణ (నాడా) సంస్థ క్రమశిక్షణ కమిటీ 16 నెలల సస్పెన్షన్ విధించింది. అయితే సస్పెన్షన్ సమయంలో ఆమె పోటీలలో పాల్గొనడం దుమారం రేపుతోంది. హిమపై విధించిన సస్పెన్షన్ జూలై 23, 2023 నుంచి అమలులోకి వచ్చింది. 16 నెలల శిక్ష గత నెల 21 తేదీతో పూర్తయింది. అంటే ఆ మరుసటి రోజునుంచే టోర్నీలలో పాల్గొనేందుకు దాస్ అర్హురాలు. కానీ ఆమె గత ఏప్రిల్‌లో బెంగళూరులో జరిగిన ఇండియన్ గ్రాండ్‌ప్రీతోపాటు జూన్‌లో పంచకులలో జరిగిన జాతీయ అంతర్రాష్ట్ర టోర్నీలలో పాల్గొనడం గమనార్హం. ఈనేపథ్యంలో నాడా సస్పెన్షన్‌కు విలువేమిటనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై ప్రస్తుతం తిరువనంతపురంలో శిక్షణలో పాల్గొంటున్న హిమాదాసను వివరణ కోరితే స్పందించేందుకు ఆమె నిరాకరించింది.

## భారీ స్కోర్ దిశగా ఆసీస్.. ఆ ఇద్దరే హాట్ టాపిక్..

బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్‌బోర్న్‌లోని ఎంసీజీ మైదానంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగో టెస్టు తొలిరోజు ముగిసింది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని ఆట ముగిసే సరికి 6 వికెట్లు కోల్పోయి 308 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్ 68, పాట్ కమిన్స్ 8 పరుగులతో అజేయంగా నిలిచారు.వికెట్ కీపర్ అలెక్స్ కారీ (31 పరుగులు), మిచెల్ మార్ష్ (4 పరుగులు), ట్రావిస్ హెడ్ (0), ఉస్మాన్ ఖవాజా (57 పరుగులు)లు చేసి జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పెవిలియన్ చేరారు. మార్నస్ లాబుస్‌చాగ్నే (72 పరుగులు)ను వాషింగ్టన్ సుందర్ పెవిలియన్ చేర్చగా.. అరంగేట్రం ఆటగాడు సామ్ కాన్స్టాస్ (60 పరుగులు) రవీంద్ర జడేజాకు చిక్కాడు. భారత జట్టు ఒక్క మార్పుతో వచ్చింది. శుభమాన్ గిల్ ప్లేయింగ్ 11 నుంచి తప్పుకున్నాడు. వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం లభించింది. అదే సమయంలో, ఆస్ట్రేలియా బ్రిస్బేన్ టెస్ట్ ప్లే–11లో 2 మార్పులు చేసింది. జోష్ హేజిల్‌వుడ్, నాథన్ మెక్‌స్వీనీ ఔట్ అయ్యారు. వారి స్థానంలో స్కాట్ బోలాండ్, సామ్ కాన్స్టాస్ ఎంట్రీ ఇచ్చారు. తొలి టెస్టులో భారత్ విజయం సాధించగా, రెండో టెస్టులో ఆస్ట్రేలియా విజయం సాధించడంతో సిరీస్ 1–1తో సమమైంది. మూడో టెస్టు డ్రా అయింది. ఇరు జట్లు: ఆస్ట్రేలియా (ప్లేయింగ్): ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్స్టాస్, మార్నస్ లాబుస్చాగ్నే, స్టీవెన్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ, పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, స్కాట్ బోలాండ్. భారత్ (ప్లేయింగ్): యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, రోహిత్ శర్మ(సి), విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్.

## అశ్విన్ రికార్డును సమం చేసిన బుమ్రా..!



టీమిండియా స్పీడ్‌స్టర్ జస్‌ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత అందుకున్నారు. ఐసీసీ టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అత్యధిక రేటింగ్ పాయింట్లకు చేరుకున్న ఇండియా బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్ రికార్డును సమం చేశారు. బుధవారం విడుదలైన తాజా ర్యాంకింగ్స్‌లో బుమ్రా తన టాప్ ప్లేస్‌ను నిలబెట్టుకున్నారు. ఆస్ట్రేలియాతో మూడో టెస్టులో 9 వికెట్లు పడగొట్టిన అతను తన రేటింగ్ పాయింట్లను 904కి పెంచుకున్నారు. 2016 డిసెంబర్‌లో అశ్విన్ ఇండియా నుంచి అత్యుత్తమంగా ఇన్నే పాయింట్లతో రికార్డు సృష్టించారు. బుమ్రా తర్వాత కగిసో రబాడ (856 పాయింట్లు) రెండో స్థానంలో ఉండగా.. జోష్ హేజిల్‌వుడ్ (852) మూడో ప్లేస్‌లో నిలిచారు. ఇండియాపై వరుసగా రెండు సెంచరీలు కొట్టిన ఆసీస్ స్టార్ ట్రావిస్ హెడ్ బ్యాటర్లలో నాలుగో స్థానానికి చేరుకున్నారు. రూట్, హ్యారీ బ్రూక్, కేన్ విలియమ్సన్ టాప్–3లో ఉన్నారు. ఆల్‌రౌండర్లలో రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.

# స్థానిక సంస్థలలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## -వి.హెచ్.పి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 26** స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని పట్టణంలోని గ్రేస్ లిటిల్ ఆర్ట్స్ స్కూల్ సమీపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ హాజరైనారు. ఈ సమావేశంలో ప్రభుత్వాన్ని బ్యాక్ లాక్ ఉద్యోగాలు భర్తీ, స్థానిక సంస్థల నుంచి చట్టసభల వరకు దీవ్యాంగులకు 5% రిజర్వేషన్ కల్పించి, నామినేటెడ్ పోస్టులలోలి వికలాంగులకు అవకాశం కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, 2016 చట్టాన్ని అన్ని శాఖలు అమలు చేసి ఉచిత బస్సు, ఉచిత రైలు ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. పూర్తిగా నడవలేనటువంటి (కండరాల క్షీణత) వికలాంగులకు15 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి ప్రభుత్వం ప్రకటించిన దివ్యాంగులకు 4000 పెన్షన్ నుంచి 6000 వెంటనే అమలు చేయాలన్నారు. విద్య వైద్యం పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని నడవలేని పూర్తిగా వైకల్యం గల వికలాంగులకు మూడు చక్రాల వాహనాలు ఇవ్వాలన్నారు. కుటీర పరిశ్రమ ఏర్పాటుకు బ్యాంకులు సహకరించాలి అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ర్యాంపులు నిర్మించాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో వికలాంగులకు ఫీజులో పూర్తి రాయితీని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బివి అప్పారావు, ఇందూరి రమేష్, దురిశెట్టి లక్ష్మణ్, రామ్ శ్రీనివాస్, షేక్ రావు లక్ష్మణ్, రామటెంకి సుధాకర్, తోట తిరుపతి, నరేష్, దేవి ప్రకాష్, రాజశేఖర్, జిల్లా మహిళ నాయకురాలు బానోతు సుశీల, ధనలక్ష్మి, అఖిల, భీమేశ్వరి, ప్రశాంతి, లక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దనపల్లిలో పోలీసుల కార్డెన్ సెర్చ్





**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 26**మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో గల పెద్దనపల్లి పదో వార్డులో పోలీసులు గురువారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా 40 మోటార్ సైకిల్ లు ఒక ఆటో డాక్యుమెంట్స్ లేని పేపర్లను చెక్ చేసి మిగతా వాటిని ఫైన్ విధించారు. అనంతరం ఆయా వార్డుల ప్రజలని ఉద్దేశించి మందమర్రి సీ.ఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క వెహికల్ కి డాక్యుమెంట్స్ మరియు ఇన్సూరెన్స్ పేపర్లు ఉండాలన్నారు. హెల్మెట్ పెట్టుకోవాలని అలాగే బెక్స్ పై అవగాహన కల్పించి సైబర్ నేరాలు జరగకుండా అవగాహన కల్పిస్తూ ప్రతి ఏరియాలో ఒక సీసీ కెమెరా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మీరేకు వస్తే పోలీస్ స్టేషన్కు తెలియపరచాలని ఏదైనా సమస్య ఉంటే తక్షణమే 100 కాల్ చేయాలని ప్రజలకు తెలియపరిచారన్నారు. ఈకార్యక్రమంలో కాసిపేట ఎస్సై ప్రవీణ్, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, మందమర్రి అడిషనల్ ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ సామాజిక సేవలో ముందుంటుంది

## -మందమర్రి ఏరియా జిఎం జి దేవేందర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 26**సింగరేణి సంస్థ ఉత్పత్తితోపాటు సామాజిక సేవలో కూడ ముందుంటుందని మందమరి ఏరియా జిఎం జి దేవేందర్ అన్నారు. గురువారం మందమర్రి వృత్తి శిక్షణ కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన నూతన కార్మికులు, గనులు మరియు డిపార్ట్మెంట్ల కార్మికులతో రక్తదానం చేయడం చాలా అభినందనీయమని అన్నారు. గతంలో మందమర్రి వృత్తి శిక్షణ కేంద్రంలో అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించారని గుర్తు చేశారు. జిల్లాలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులు అధికంగా ఉన్నారని వీరికి ప్రతినెల రక్తం అవసరం ఉంటుందని. సింగరేణి సంస్థ ఉత్పత్తితో పాటు సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు. ప్రతినెల వీరికి రక్తదాన శిబిరాలు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రము మరియు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జి.ఎం విజయప్రసాద్, వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ శంకర్, ట్రైనింగ్ అధికారి అశోక్ కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ శైలేంద్ర సత్యనారాయణ,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ బెల్లంపల్లి సబ్ డివిజన్ సభ్యులు సూరం లక్ష్మీనారాయణ, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వచ్చిన జూనియర్ ఇన్స్పెక్టర్ కి ఘన సన్మానం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 26:**గోలేటి నుంచి జూనియర్ ఇన్స్పెక్టర్ గా మందమర్రి ఏరియాకు బదిలీపై వచ్చిన సిహెచ్ మల్లారెడ్డిని మందమర్రి ఎస్ అండ్ పిసి ఆఫీసులో యూనియన్ తరపున ఘనంగా సన్మానించి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్. ఓ రవి, సీనియర్ ఇన్స్పెక్టర్ సుంకరి రమేష్, జూనియర్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, సెంట్రల్ కమిటీ సభ్యులు కేజే చారి, ఫిట్ సెక్రటరీ కె ఆర్ సంపత్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ చంద్రగిరి మురళి, జమేదారులు ఐ.ఎన్.టి.యూ.సీ ఫిట్ కమిటీ సభ్యులు సెక్యూరిటీ సిబ్బంది మరియు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్తికేయ ఎలక్ట్రికల్ షోరూం ఇటిక్యాలలో ప్రారంభించిన గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని నూతనంగా కార్తికేయ ఎలక్ట్రికల్ షోరూం ఓపెనింగ్ గురువారం రోజున ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిజన సంక్షేమ శాఖ చైర్మన్ కోట్నాక్ తిరుపతి,రాజీవ్ పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,లక్షెట్టిపేట మున్సిపాలిటీ చైర్మన్ నల్మాస్ కాంతయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ ఆరిఫ్, లక్షెట్టిపేట మండల అధ్యక్షుడు పింగళి రమేష్,సీనియర్ నాయకుడు.రాందేని వెంకటేష్,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొప్పు సుమన్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాందేని చిన్న వెంకటేష్ రాందేని వెంకటేష్,కార్తికేయ ఎలక్ట్రికల్ ఎండి మహిపాల్ గౌడ్,పాండు, మణికంఠ,మేనేజింగ్ కూకట్ల రాజ్ కుమార్,గడిగొప్పుల మహేష్,కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి మాట్లాడుతూ... ఇప్పుడున్న పరిస్థితుల్లో పెట్రోల్ ధర విపరీతంగా ఉండటంవల్ల ఎక్కువమంది ఎలక్ట్రికల్ స్కూటీలను, వాడుతున్నారు.ఖర్చు తక్కువ ధరకు లోకల్ లో ప్రజలకు అందుబాటులో ఉన్న ఎలక్ట్రికల్ స్కూటీలను వాడడం వల్ల,వాతావరణంలో పొల్యూషన్,సమస్యలపై తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది,యువత,ప్రజలు ఎక్కువ స్పీడ్ తో వెళ్ళటం వల్ల,ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది, అంతేకాకుండా ఈ మధ్యకాలంలో యాక్సిడెంట్లు తగ్గే అవకాశం ఉంటుంది, యువకులకు,ప్రజలకు, మహిళలకు,చిరు వ్యాపారాలకు ఎక్కువగా ఉపయోగపడుతుంది అని తెలిపారు.ఇంతకన్నా ముందు కంపెనీ ఎండి మహిపాల్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో అందరికీ అందించాలని ఉద్దేశంతో ఈ ఎలక్ట్రికల్ బైక్ తెలంగాణ ఆంధ్ర లో మా యొక్క షోరూం చాలా ఓపెన్ చేయడం జరిగింది.మంచిర్యాల ఎలక్ట్రికల్ కస్టమర్ల సహకారంతో ఓపెన్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సయ్య,శ్రీనివాస్,వేణుగోపాల్, అధిక సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాలలో ప్రజలు యువకులు పాల్గొన జరిగింది.



# సీఎం ఆర్ ఎఫ్ చెక్కు జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పంపిణీ



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 26 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన అక్కల సురేష్ కు చెక్కు పంపిణీగ్రామానికి చెందిన అక్కల సురేష్ కి డిసిసి అధ్యక్షురాలు కక్కిరాల సురేఖ గారు సీఎం ఆర్ ఎఫ్ చెక్ ను మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కోక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి కన్నేపల్లి గ్రామ నాయకులు చుంచు నగేష్ సీనియర్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# పరకామణినీ వదల్లేదు

తిరుమల, శ్రీవారి పరకామణి నుంచి భక్తులు హుండీలో వేసిన విదేశీ కరెన్సీని దోచుకున్న వైనం ఇప్పుడు సంచలనంగా మారుతోంది. రవికుమార్ అనే వ్యక్తి పొట్టలో ప్రత్యేక ఏర్పాటు చేసుకుని వాటిని తరలించినట్లుగా గుర్తించారు. గతంలోనే పట్టుకుని కేసులు పెట్టినా అదేదో సివిల్స్ కేసు అయినట్లుగా రాజీ చేసుకున్నారు. కానీ అసలు విషయం వేరే ఉందని మెల్లగా బయటకు వస్తోంది. రవికుమార్ కు చెందిన తిరుపతిలోని ఆస్తులను టీటీడీకి రాయించినా చెన్నైలోని ఆయనకు ఉన్న ఆస్తులను ఇతరులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఈ అంశాన్ని టీటీడీ చైర్మన్ కు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. ఓ పోలీసు అధికారి దగ్గరుండి ఈ సెటిల్మెంట్ చేశారని అంటున్నారు. అప్పటి సీవీఎస్వో ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారు. ఇప్పుడు రవికుమార్, దోచిన శ్రీవారి సంపదఎంత.. అయన దగ్గర నుంచి ఆస్తులు రాయించుకున్న వారు ఎవరు అన్నది బయటకు రావాల్సి ఉంది. పరకామణి లో ఈ దొంగతనం బయటపడింది. బయటపడకుండా ఇంకెన్ని జరిగాయో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం ఈ ఘటన పై విచారణ జరిపించడం ఖాయంగా కనిపిస్తోంది. టీటీడీ చైర్మన్ కూడా సీరియస్ గా తీసుకుంటారు. రవికుమార్ ఎలా విదేశీ కరెన్సీని తరలించగలిగారు. ఎంత కాలం నుంచి అలా తరలిస్తున్నారు. వాటితో కొన్న ఆస్తులేవి అన్నదానిపై పూర్తి విచారణ చేయనున్నారు. ఆస్తులు రాయించుకున్న వారు అధికార పార్టీకి చెందిన వారు అయితే సంచలనంగా మారేఅవకాశం ఉంది.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 26 : రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్దనుండి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల, జెండా వెంకటాపూర్, చందారం, బలరావుపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను లక్షెట్టిపేట మండల తహసీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలను మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అదనంగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని జిల్లాలో టాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించే సమయంలో తేమశాతం, తాలు, మట్టి గడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు తప్పనిసరిగా రసీదు జారీ చేయాలని, ధాన్యం, రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేసి త్వరితగతిన సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బూర్జువా వర్గ రాజకీయాలను కులాదోసి కార్మిక రాజ్యాన్ని ఏర్పాటుచేసేది సిపిఐ పార్టీ.




ఎమ్మిగనూరు డిసెంబర్ 26 ×సిపిఐ ఆవిర్భావదినోత్సవ వేడుకలో సిపిఐ నాయకులుభారత కమ్యూనిస్టు పార్టీ 100, వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మిగనూరు సిపిఐ కార్యాలయం ముందు ×సిపిఐ సీనియర్ నాయకులు నీలకంఠప్ప చేత సిపిఐ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం సిపిఐ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ×పాల్గొన్న సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి బసవరాజ్, అంగన్వాడి పట్టణ కార్యదర్శి నాగ శిరోమణి, మాట్లాడుతూ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదటి సరిగా సంపూర్ణ స్వరాజ్యం కావాలని నినాదాలిచ్చి 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీని ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఆపట్టి నుండి నేటివరకు కార్మికవర్గ దృక్పథం తో సమసమాజ లక్ష్యంతో ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం,పున్నావురాయిలర్ పోరాటం,తెబాగా పోరాటం లాంటివెన్నో పోరాటాలు చేసి వేలాదిమంది కార్యకర్తలను పోగొట్టుకొని కోట్లాదిమంది ప్రజలకు లక్షలాది ఎకరాలను పంచిన చరిత్ర ఈ దేశంలో కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందన్నారు. తాము నమ్ముకున్న సిద్ధాంతం కొరకు ప్రజలను మతం,కులం, ప్రాంతం పేరిట రాజకీయలు చెయ్యకుండా,డబ్బులతో రాజకీయాలు చెయ్యకుండా ఇచ్చిన సోషలిస్టు సమసమాజ స్థాపన నినాదంతోనే పనిచేస్తున్న ఏకైక సిద్ధాంతం కల పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు.నేడు బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ వారికి పనుల్లో రాయతీలు ఇస్తూ,లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాపిచేస్తున్నాయని కానీ పేద మధ్యతరగతి ప్రజల పై ఎన్నాడు లేని ఊహించని విదంగా అనేక రకాల పన్నులను వేసి భారం మోపుతుందని,ప్రజల సమస్యలైన విద్య,వైద్యం,ఉపాధి లాంటి అంశాలు మాట్లాడకుండా మతం,దేవుడు పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని కావున ప్రజలకు వాస్తవాలను చెప్పి బీజేపీ చేస్తున్న అబద్దలను తిప్పికొట్టాల్సిన అవసరం ముఖ్యంగా కమ్యూనిస్టు కార్యకర్తల పైనే ఉందని అన్నారు. ప్రజలకు ఉచిత విద్య,వైద్యం, నివాస గృహాలు,చదువుకు తగ్గ ఉపాధి,కార్మిక భద్రత,వయస్సు పై బడిన వారికి జీవించే హక్కు లాంటి వి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వాలతోనే సాధ్యమని,నేడు ప్రజలు కనీస నిత్య జీవిత అవసరాలు తీర్చుకోవడం కోసం అనేక కష్టాలు పడుతున్నారని ఈ దేశంలో 99 శతంగా ఉన్న ప్రజలు కార్మికులేనని ఆ కార్మికుల సమస్యలు తీరాలంటే కేవలం కమ్యూనిస్టు పార్టీ చెప్పే కార్మిక రాజ్యం ఏర్పాటుతోనే సాధ్యమని కావున సిపిఐ శతబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ నాయకులు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మౌనయ్య,బక్కర్, బజారి,దాదావలి,కెసి జబ్బర్, శ్రీనివాసులు నాయుడు, ప్రజా సంఘాల నాయకులు

# అంబేద్కర్ విగ్రహాన్నీ పాలాభిషేకం చేసిన గోషామహల్ కాంగ్రెస్ నాయకులు





సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:గురువారం నాడు ట్యాంక్ బండ్ వద్ద వున్న బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి పాలాభిషేఖం చేసి విగ్రహాని శుద్ధి చేసిన గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు. కేంద్ర మంత్రి అమితాషా పార్లమెంట్ లో అంబెద్కర్ ని అవమాన కరమైన వాక్యాలు చేసి ప్రజల మనోభావాలను గాయపరచడం జరిగింది. ఒక్క ప్రక్క నిన్న చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకుండా ట్యాంక్ బండ్ వద్ద అంబెద్కర్ విగ్రహం వద్ద సమావేశం నిర్వహించడం జరిగింది ఏ అర్హతతో నిర్వహించారాని అడుగుతున్నాము అంతే కాకుండా ఆ ప్రాంతాన్ని అపవిత్రం చేసినందులకు భాద్యత గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గా నేడు అంబెద్కర్ విగ్రహానికి పాలతో శుద్ధి చేయడం జరిగింది అన్ని తెలిపిన బద్దం సతీష్ గౌడ్ సీనియర్ నాయకులు ఇందులో పాల్గొనవారు నిర్మల్ కుమార్ యాదవ్. బద్రీనాథ్. నర్సింగ్.పూరషోత్తం. జీత్తు శ్రీనివాస్. రాధా క్రిష్ణ. మనోజ్.వెంకటేష్. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజులు బకాయిలు చెల్లించాలి

## జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు ముట్టడి

## బిజెపి రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలిపు

హైదరాబాద్ డిసెంబర్ 26 తెలంగాణా రాష్ట్రము లో 16లక్షల75వేలమంది విద్యార్థుల ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు ముట్టడికి బిసి సంక్షేమసంఘం జాతీయ అద్యక్షులు , బిజెపి రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపు నిచ్చారు.గురువారం ప్రెస్ క్లబ్ లో బి.సి విద్యార్థుల కోర్ కమిటీ సమావేశం బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ అద్యక్షతన జరిగింది. ఈ సమావీశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు."కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తున్నారు – విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు వందల కోట్లు కూడా చెల్లించడం లేదని అందుకు ప్రభుత్వంపై వత్తిడి పెంచడానికి జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు, ఫీఆూ, ఓఖీూ కార్యాలయాలు ముట్టడికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా అద్యక్షులు వల్డాస్ చంద్రశేఖర్ గౌడ్, యదాద్రి భువనగిరి జిల్లా అద్యక్షులు రాందేవ్ బాబా రాజేందర్,రామ్కోటి ,నీల వెంకటేష్ ,అంజి తదితరు పాల్గొన్నారు

# అల్లీపూర్ మండలం త్వరగా ఏర్పాటు చేయాలి

## మండల ఏర్పాటు లో మీడియా పాత్ర కీలకం

## ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ ల చొరవ లకు కృతజ్ఞతలు

## అల్లీపూర్ మండల సాధన సమితి నాయకులు, న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్

రాయికల్ అల్లీపూర్ గ్రామాన్ని నూతన మండలంగా వెంటనే ఏర్పాటు చేయాలని అల్లీపూర్ మండల సాధన సమితి నాయకులు,హైకోర్టు న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ 11 గ్రామ పంచాయతీలు అల్లిపూర్ నూతన మండల ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేయటం చారిత్రక నిర్ణయం అన్నారు.ఉద్యమం మొదటి రోజు నుండి ప్రజల అభిష్టాన్ని ప్రభుత్వానికి చెరవేయటంలో మీడియా సోదరుల కృషి ,సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. అంతేగాక అల్లీపూర్ నూతన మండల ఏర్పాటులో చొరవ చూపిస్తున్న ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే, ఎం.సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వసతులు కలిగిన అల్లిపూర్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకుఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుండి అల్లీపూర్ మండల ఏర్పాటు పై సానుకూల వార్తలు రావడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. వెంటనే అల్లీపూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా సీపిఐ ఆవిర్భావ వేడుకలు

ఎల్బీ నగర్ సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ సామిడీ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చింతలకుంట చెక్ పోస్ట్ వద్ద ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి హాజరై సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించి... అనంతరం సిపిఐ జెండాను ఎగరవేశారు. రష్యా లో విప్లవం విజయవంతమై కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడ్డాక... భారతదేశంలో కూడా ఆంగ్లేయుల పాలన విముక్తి జరిగి కమ్యూనిస్టు రాజ్యం ఏర్పడాలని దేశవ్యాప్తంగా ఉన్న మేధావులు 1925లో సిపిఐ పార్టీని ఏర్పాటు చేశారని అన్నారు. నాటినుండి నేటి వరకు సిపిఐ పార్టీ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో, కార్మికుల హక్కుల పరిరక్షణలో, తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ పాత్ర కీలకమైనదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఖునీ చేసి, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తుందని... ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండపడ్డారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ప్రజా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



# లక్ష డప్పులు, వెయ్యి గొంతులతో భారీ ప్రదర్శన

**నేడే కోరుట్ల లో మాదిగ కళా నాయకుల సన్నాహక సమావేశం**

**మాదిగలంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**వేయ్యి గొంతు-లక్ష డప్పులుమహా ప్రదర్శన కమిటీ జిల్లా అధ్యక్షులు మారంపల్లి శ్రీధర్**




కోరుట్ల, డి :ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడు తున్నారని, వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన కళా నాయకుల కవాతుకు పిలుపు నిచ్చారు,బహుజన ఏపూరి సోమన్న నేతృత్వంలో చేపట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు మాదిగ నాయకుల కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని జిల్లా అధ్యక్షులు మారంపల్లి శ్రీధర్ పిలుపు నిచ్చారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల అంబేద్కర్ భవన్లో డిసెంబర్ 27 రోజున ఉదయం 11 గంటలకు కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్య కళా నాయకుల సన్నాహక సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి 1000 గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన నిర్వహణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ,మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి రామంచ భరత్, ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, మాదిగ కళా నాయకుల కవాతు రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్పాల్గొన్ననున్నట్లు ఆయన తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి అన్ని మండలాల, అన్ని గ్రామాల కవులు, రచయితలు గాయకులు డప్పు కళాబృందాల నాయకులు ఎమ్మార్పీఎస్, ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో కోరుట్ల మండల మాదిగ సంఘాల అధ్యక్షుడు ఎర్ర శంకర్,కోరుట్ల పట్టణ ఇన్చార్జ్ ఎంఆర్పీఎస్ పట్టణ ఇన్చార్జ్ మోర్తాడ్ రాజశేఖర్,కోరుట్ల డివిజన్ ఇంచార్జ్ శని వినోద్ ,కోరుట్ల మండల ఎంఆర్పీఎస్ మండల ఇంచార్జ్ కుంటాల శ్రీనివాస్ ,మాదిగ సంఘాల కుల సభ్యులు చిట్యాల మహేష్, చిట్యాల కిరణ్ ,నితిన్,ధనియాలు, కిరణ్ కుమార్,వంశీ,అభిషేక్, కరీంనగర్ డిస్ట్రిక్ట్ మాస్టిక్ దర్శనం శంకర్,ఎమ్మెస్ ఎఫ్ మండల ఇన్చార్జీ లింగంపల్లి నరేష్,మాజీ సర్పంచ్ కల్లూరు వనతడుపుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నేను డి.ప్రభావతి భర్త late డి.ఆశోక్ H.NO:11-1-883/4 సీతారాంబబాగ్ న్యూ మల్లెపల్లి హైదరాబాద్ 500 001.
మాఅమ్మగారుకె.జగదాంబ(75)w/oకె.సత్తయ్యH.NO.11-1-858, డాక్యుమెంట్ నెంబర్: 3949/2003 సీతారాంబాగ్,న్యూ మల్లెపల్లి హైదరాబాద్ 500 001 లో ఓంటరిగా నివసించేవారు.
ఈ సంవత్సరం 30.6.2024 రోజున మా అమ్మగారు మరణించారు. మా అమ్మగారి దహన సంస్కారాల అనంతరం మేము మా ఇంటి ప్రాపర్టిపత్రాలు బీర్వాలో వేతికాము.అవి కనబడుట లేవు.ఎవరైన ఇంటి ప్రాపర్టి పత్రాలు కనుగొంటే దయచేసి ఈ నెంబరకు 8099236302 సంప్రదించగలరని మా యొక్క విజ్ఞప్తి.

## జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతులు ప్రధానం



సి.బెళగల్ ఉ సి.బెలగల్ మండలంలోని పోలకల్ గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా కీ.శే సుమన్ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి ఓపెన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ముగిశాయి. రెండు రోజులుగా నిర్వహించిన ఈ పోటీలలో గురువారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్లో విజేతలుగా నిలిచిన నంద్యాల టీంకు 6000 రూపాయలు నగదు బహుమతులు ప్రధాన చేశారు. రెండవ స్థానంలో నిలిచిన కోటకొండ టీంకు 5000 రూపాయలు, మూడో స్థానంలో నిలిచిన పోలకల్ టీంకు 2000 రూపాయలు, నాలుగో స్థానంలో నిలిచిన గోనెగండ్ల టీంకు 2000 రూపాయలు నగదును బహుమతులు ప్రధానం చేశారు.ఈ బహుమతులు సుమన్ గారి జ్ఞాపకార్థం వారి యొక్క స్నేహితులు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే పోలకల్ గ్రామంలో గతంలో ఉన్న యూత్ అసోసియేషన్ రద్దు చేయబడిందని, త్వరలో కొత్తగా యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేస్తామని మాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రసన్న, శ్యామరాజ్, సత్యరాజ్, మారెప్ప, పెద్దయ్య, క్రాంతి, నాగేష్, కిషోర్, రవికుమార్, వినయ్ ,జాను,చిన్నరాజు ,మార్కు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని ప్రారంభించిన రామకృష్ణ

సికింద్రాబాద్ కంటోన్మెంట్ వార్డ్ 6, జవహర్ రైల్వే కాలని ఉ జూపిటర్ కాలని లో గురువారం కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జన్యవుల రామకృష్ణ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా త్వరితగతిన సమస్యను పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతానికి రాష్ట్ర ప్రభుత్వం నయా పైసా సహకారం అందివ్వక పోయినా బోర్డు నిధులు మరియు కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. మా దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఒకటికి రెండు సార్లు ఆలోచించి ప్రజల అభీష్టానికి అనుగుణంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో నిధులు సమకూరే అవకాశం ఉందని వాటితో అవసరం ఉన్న ప్రతీ చోటా పనులు చేపడతామని మాటిచ్చారు. కార్యక్రమంలో వార్డ్ 6 బిజెపి అధ్యక్షులు అజయ్ గౌడ్, బిజెపి నాయకులు ప్రతీక్, రవీందర్ రెడ్డి, కాలని వాసులు మహేష్, మహేర్ ప్రసాద్, తిరుపతి, రమేష్, చంద్రశేఖర్, సుధాకర్, కార్తీక్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా జిల్లా పోలీసుల విధులు

## జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల, జిల్లాలో సమర్థవంతంగా పోలీసుల విధులు నిర్వహిస్తూ శాంతి భద్రతలకు కృషి చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

గురువారం జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వార్షిక క్రైమ్ నివేదికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో నిరంతరం సాగే సంస్కరణలకు అనుగుణంగా జిల్లా పోలీసు పని చేస్తుందని ఎస్పీ వెల్లడించారు.నేరాలు, శాంతిభద్రతల పరిస్థితులను పరిష్కరించడం మాత్రమే కాకుండా శాంతి, సామరస్యాన్ని కాపాడుతూ జగిత్యాల జిల్లా మతపరంగా సున్నితమైన ప్రాంతంగా ఉన్నప్పటికీ అందరితో పోలీస్ డిపార్ట్మెంట్ కలిసి పని చేస్తుందన్నారు. తీవ్రవాదుల ప్రాబల్య ప్రాంతంగా చరిత్ర ఉన్నప్పటికీ ప్రేరేపించే మూల కారణాలను తొలగించడానికి జిల్లా పోలీసు విస్తృతమైన మార్పులను తెలియచేసి ఒక బృందంగా విజయం సాధించామన్నారు. కేవలం పౌరులకు నేర రహిత వాతావరణంలో మెరుగైన జీవనానికి అనువదిస్తుందన్నారు.అంతేకాకుండా నా ఆటో ఈజ్ సేఫ్, మెగా జాబ్ మేళా, సేఫ్-రైడ్ వేర్ హెల్మెట్, షీ టీమ్స్, ఏ హెచ్ టి యూ, ఆపరేషన్ ముస్కాన్, ప్రతి సోమవారం బాధితుల కోసం గ్రీవెన్స్ సెల్, హెచ్ ఓ పి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాలో ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.

బందోబస్త్ విధులు, కమాండ్ వంటి అనేక కొత్త సవాళ్లు, కార్యక్రమాలు, ఆవిష్కరణలతో ఎన్నో విజయాలను జిల్లా పోలీసు సొంతం చేసుకోన్నదన్నారు. నియంత్రణ, సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, పరేడ్ గ్రౌండ్, ప్రభుత్వ సహకారంతో కొత్త ప్రధాన కార్యాలయం నిర్మాణం, నూతన డిపిఓ భవనం నిర్మాణం,ప్రారంభోత్సవం, రాష్ట్ర పండుగల వేడుకలు, పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలకు మెగా మెడికల్ క్యాంపు, జిల్లాలోని యువతకు అండగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. భరోసా సెంటర్ ఏర్పాటు తో పాటు భరోసా కేంద్రానికి నూతన భవన నిర్మాణానికి స్థల సేకరణ, మతపరమైన పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం జిల్లా పోలీసు డిపార్ట్మెంట్ ప్రత్యేకత అని తెలిపారు. గోదావరి నది ఒడ్డున వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద సహాయక చర్యల్లో జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ తనదైన పాత్ర పోషించిందన్నారు. సమర్థవంతంగా, చురుకైన, తెలివైన పోలీసింగ్ ని అమలు చేయదానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చెప్పుకున్నారు. అందరినీ కలుపుకొని ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుని తాము మీ ఇంటి వద్దే ఉన్నామని అనే ప్రధాన సందేశాన్ని ప్రతి పౌరునికి చేరవేయాలని జగిత్యాల పోలీస్ కోరుకుంటున్నట్లు తెలిపారు.

పట్టణంలో పెరిగిన నేరాలు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో కంటే పట్టణ పోలీస్ స్టేషన్లో నేరాల రికార్డులు అధికంగా నమోదు కావడంతో పెరిగిన క్రైమ్ నివేదికను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా నియంత్రించేందుకు కృషి చూస్తామన్నారు.

జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోనే ఆరు ఆరు నెలల కాలంలోనే దాదాపు 25 వరకు ద్విచక్ర వాహనాలు,పట్టణంలో 20 ఇళ్ళ లో దోపిడీలు జరిగినట్లు సమావేశంలో పాల్గొన్న పలువురు పాత్రికేయులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో కూడా ఒక చోరీ జరిగిందని, రికవరీ విషయంలో టౌన్ పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని తెలిపారు. ఇచ్చే ఫిర్యాదులకు కనీసం దర్యాప్తు కూడా చేపట్టడం లేదని, పట్టణంలో భద్రతా విషయంలో సామాన్య భాదితులకు భరోసా లేదని పట్టణ పోలీసుల తీరుపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వివరించారు.

## నరసరావుపేటలో ది ఏలూరి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం


### ముఖ్యఅతిథి గా ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు

నరసరావుపేట, పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని అరండల్ పేట బ్యాంక్ స్ట్రీట్ లో ది ఏలూరి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన శాఖ ప్రారంభోత్సవం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బ్యాంకు నూతన శాఖకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ ఏలూరి గురవయ్య మాట్లాడుతూ 25 ఏళ్ల నుండి బ్యాంకింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు రిజర్వ్ బ్యాంకు నియమ నిబంధనలకు లోబడి బ్యాంకింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నరసరావుపేట లో ఏడవ శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. బ్యాంకు అన్ని బ్రాంచీలు పూర్తిగా ఆధునాతన సాంకేతికతతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్టిజిఎస్, నెఫ్ట్ సౌకర్యం కలదన్నారు. డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు ఉన్నాయని తెలిపారు. గత పాతికేళ్లుగా దినదినాభివృద్ధి చెందుతూ లాభాలతో బ్యాంకింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారులకు ఎటువంటి డిపాజిట్ షరతులు లేకుండా లాకర్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బెళగావిలో కాంగ్రెస్ మీటింగ్.. భారతదేశ మ్యాప్‌పై వివాదం

బెంగుళూరు డిసెంబర్ 26 కర్నాటకలోని బెళగావిలో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు జరుగుతున్నాయి. 1924 నాటి స్మారక సమావేశాలను గుర్తుచేస్తూ.. ఇవాళ స్మారక మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నగరం అంతా పోస్టర్లను ప్రదర్శించారు. అయితే ఆ పోస్టర్లపై ఉన్న భారత దేశ మ్యాప్‌ను తప్పుగా చిత్రీకరించారు. ఆ పోస్టర్లలో ఉన్న మ్యాప్‌లో.. పాక్ ఆక్రమిత గిల్‌గిత్ ప్రాంతం కానీ, చైనా ఆధీనంలో ఉన్న అక్సాయ్ చిన్ ప్రాంతం లేవని బీజేపీ ఆరోపించింది. ఆ రెండు ప్రాంతాలు జమ్మూకశ్మీర్‌లోనివే.ఈ వివాదంపై కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. పోస్టర్లలో ఏదైనా పొరపాటు ఉంటే, వాటిని తొలగిస్తామన్నారు. బహుశా కొందరు తప్పు చేసి ఉంటారు, వాటిని తొలగిస్తున్నామన్నారు. కావాలని బీజేపీ తమను అటాక్ చేస్తోందని, ఈర్ష్యకు మందు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి పట్ల బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. రాహుల్ గాంధీ మొహబత్ కి దుకాన్.. ఎప్పుడూ చైనా కోసం తెరిచి ఉంటుందని, ఈ దేశాన్ని ముక్కలు చేస్తారని, గతంలో చేశారని, మళ్లీ చేస్తారని బీజేపీ ఆరోపించింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ పార్టీ భారతదేశ మ్యాప్‌ను సరిగా చిత్రీకరించలేదని బీజేపీ విమర్శించింది.సమావేశాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసు కేసు రిజిస్టర్ చేయాలని విజయపురా బీజేపీ ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాల్ డిమాండ్ చేశారు. ఇండియా మ్యాప్‌ను సరైన రీతిలో చిత్రీకరించని పక్షంలో అది ఉల్లంఘన అవుతుందన్నారు. తప్పుడు మ్యాప్‌ను ప్రచురించడం ఐపీసీలోని సెక్షన్ 74 ప్రకారం నేరం అన్నారు.నేషనల్ హానర్ యాక్టు ప్రకారం కూడా ఉల్లంఘనే అని పేర్కొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి నా ఇమేజ్ దెబ్బతీశారు:అల్లు అర్జున్



హైదరాబాద్ డిసెంబర్ 26 ; అల్లు అర్జున్ తన ఇంటి పరువును, ప్రతిష్టను భంగపరిచే విధంగా చెడుగా మాట్లాడుతున్నారని సిఎం రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేసారు సినీ నటుడు అల్లు అర్జున్. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో నేను బాధ్యత లేకుండా వ్యవహరించానని అసెంబ్లీలో సిఎం ప్రకటన చేశారు. మళ్లీ ఈ విషయం లేవనెత్తింది. ఈ సంఘటనలో నా తప్పు లేదని ఆయన అన్నారు. నాపై ఈ అపవాదు మోపడం ఏ మాత్రం సరైనది కాదని తెలిపారు. నగర పోలీసు కమిషనర్ సిపి ఆనంద్ ఖండిస్తూ, ఆదివారం ఈ వీడియో సంచలనంగా మారిందని, ఈ వీడియో మీడియాకు విడుదల చేశారు.చట్టం, న్యాయం ముందు అందరూ సమానమేనని కరీంనగర్ పర్యటనకు వెళ్లిన డిజిపి జితేందర్ కూడా ఈ విషయంపై స్పందించారు.సినిమా హీరో అయినంత మాత్రాన తను మామూలు మనిషే, ఒక పౌరుడే. అని మర్చిపోవద్దు అని ఆయన అన్నారు. అలా అయితే సిఎం రేవంత్ రెడ్డి కూడా చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. తను చెప్పిన దానినే వ్యతిరేకిస్తారా? కోమటిరెడ్డి అల్లు అర్జున్ క్షమాపన చెప్పాలని మండిపడ్డారు. సినిమాకి పర్మిషన్ ఇచ్చింది ప్రభుత్వమేనని వారే అసలు ముద్దాయని సిపిఐ జాతీయ నాయకులు నారాయణ విరుద్ధంగా స్పందించారు. వీరితో పాటు బండిసంజయ్ తెలుగు ఇండస్ట్రీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగబట్టారని ఆయన విమర్శించారు. అల్లు అర్జున్ పై జరిగిన సంఘటనకు సిఎం వ్యవహరించే తీరు కరెక్టు కాదని ఎంఐఎం నాయకులతో కలిసి టార్గెట్ చేశారని ఆరోపణ చేశారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసే ఆరోపణను తీవ్రంగా ఖండించారు.

## గ్రూప్-1 పరీక్షపై అభ్యర్థుల పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

హైదరాబాద్ డిసెంబర్ 26 టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 పరీక్షపై అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలు ప్రకటించొద్దని కోర్టుకు అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తూ పలు పిటిషన్లు దాఖలు చేశారు. ఫలితాలు నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టును కోరారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన కోర్టు.. ఫలితాలు నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఈ ఏడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్- 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది మార్చి నాటికి గ్రూప్-1 ఫలితాలు ప్రకటిస్తామని ఇటీవలే టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం ప్రకటించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com